Crime News

# ది క్రైమ్ న్యూస్

తెలుగు దినపత్రిక





సంపుటి : 19 సంచిక : 130 పేజీలు : 12, వెల రూ. 6 రూ/ బుధవారం 26 - 08 - 2026

: Circulated in Anantapuram, Satya Sai, Vijayavada, Ysr Kadapa, Annamayya, Prakasham, Bapatla,Ntr, Karimnagar,Gunturu,East Godavari, West Godavari, Kakinada, Eluru, Sri Potti Sriramulu Nellore, Kurnool


## ‘వెలిగొండ జలసిరులు

# అభివృద్ధికి రెక్కలు’

- 30 ఏళ్ల క్రితం తాను శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు వెల్లడి
- వెలిగొండ జలసిరులు - అభివృద్ధికి రెక్కలు అంటూ సీఎం ట్వీట్
- 30 ఏళ్ల క్రితం తీసుకున్న సంకల్పం నెరవేరిందంటూ ఎక్స్ వేదికగా తన భావాలను వ్యక్తం చేసిన సీఎం
- ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- నల్లమల సాగర్‌లోకి 10.7 టీఎంసీల నీటిని విడుదల చేయనున్న ప్రభుత్వం
- పశ్చిమ ప్రకాశం ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ
- వెలిగొండ జలాలతో ఈ ప్రాంత అభివృద్ధికి రెక్కలు వస్తాయని ధీమా



**అమరావతి :**

'వెలిగొండ జలసిరులు - అభివృద్ధికి రెక్కలు' అంటూ సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 30 ఏళ్ల క్రితం తీసుకున్న సంకల్పం నెరవేరిందంటూ తన భావాలను వ్యక్తం చేశారు. ఈనెల 31న వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించబోతున్నట్లు ఆయన వెల్లడించారు. రైతుల పొలాలకు నీరు, యువకులకు ఉపాధి, ప్రతి కుటుంబానికి భరోసా సంకల్పించామన్నారు. పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రజలకు ఇంటింటికి కుళాయి ద్వారా ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామంటూ సీఎం భరోసా ఇచ్చారు. 30 ఏళ్ల క్రితం వెలిగొండ ప్రాజెక్టుకు తాను శంకుస్థాపన చేసిన ఫోటోను సీఎం జతచేశారు. భగీరథ ప్రయత్నంతో, గొప్ప సంకల్పంతో ఎన్నో అవాంతరాలు, అడ్డంకులు, సవాళ్లు, సమస్యలను అధిగమించి వెలిగొండ ఫేజ్-1ను పూర్తి చేసి కరవు నేలకు కృష్ణమ్మ జలాలలను అందించబోతున్నామని చంద్రబాబు అన్నారు. 30 ఏళ్ల క్రితం తీవ్ర కరవు ప్రాంతంగా, అత్యంత - మిగతా 2 లో

# ఏపీలో సమ్మె విరమించిన జూనియర్ డాక్టర్లు

- సమ్మె విరమిస్తున్నట్టు కోర్టుకు తెలిపిన జూనియర్ డాక్టర్లు
- తమ డిమాండ్లు నెరవేర్చేలా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని కోర్టుకు విన్నపం
- రెండు వారాల్లోగా తగిన నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు



**అమరావతి :**


ఆంధ్రప్రదేశ్‌లో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న జూనియర్ వైద్యుల (జూడా) సమ్మెకు తెరపడింది. తమ సమ్మెను విరమిస్తున్నట్లు జూనియర్ వైద్యుల సంఘం ప్రతినిధులు హైకోర్టుకు స్వయంగా నివేదించారు. జూనియర్ వైద్యుల సమ్మెపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై హైకోర్టు ఈరోజు విచారణ చేపట్టింది. ఈ విచారణ సందర్భంగా, విధుల్లోకి చేరుతున్నామని చెబుతూనే సమ్మెను విరమిస్తున్నట్లు జూడాలు న్యాయస్థానానికి స్పష్టం చేశారు. అదే సమయంలో, తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చేలా రాష్ట్ర ప్రభుత్వానికి తగిన ఆదేశాలు జారీ చేయాలని న్యాయస్థానాన్ని కోరారు. జూనియర్ - మిగతా 2 లో

## స్థానిక ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే

# వైసీపీదే విజయం




- వైసీపీ అధినేత జగన్
- స్థానిక ఎన్నికలు కేవలం గెలుపోటములకు మాత్రమే సంబంధించినవి కావన్న జగన్
- కుటుంబ సభ్యులను బరిలోకి దించేందుకు వెనుకాడవద్దని పిలుపు
- పోటీలు లేకుండా ఏకగ్రీవాలకు తావు ఇవ్వకూడదని హెచ్చరిక
- పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వ్యాఖ్య





# ఉత్తరాదిన భారీ వర్షాలు, దక్షిణాదిన పొడి వాతావరణం

- దేశంలో విభిన్న వాతావరణం
- దక్షిణ, పశ్చిమ రాష్ట్రాల్లో వారం పాటు పొడి వాతావరణం
- ఝార్ఖండ్‌పై అల్పపీడనం ప్రభావంతోనే ఈ మార్పులు
- బీహార్, యూపీ, మధ్యప్రదేశ్‌కు అతి భారీ వర్ష సూచన

## డిజిటల్ పేమెంట్ జర్నీలో

# యూపీఐ టర్నింగ్ పాయింట్



- ప్రతి భారతీయుడు గర్వపడాలి , ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- 2016లో ప్రారంభమైన యూపీఐకి పదేళ్లు- 2025-26లో 24,162 కోట్లకు పైగా లావాదేవీలు
- 11 దేశాలకు విస్తరించిన భారత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ
- 2026 జులైలో రూ.29.87 లక్షల కోట్ల విలువైన లావాదేవీలు

**ఢిల్లీ :**

దశాబ్దం క్రితం ప్రారంభమైన యూపీఐ దేశ డిజిటల్ చెల్లింపుల ప్రయాణంలో ఓ చారిత్రక మైలురాయని ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. 2016 ఆగస్టు 25న ప్రారంభమైన యూపీఐ నేడు దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు, ఆర్థిక సమ్మిళిత సాధనకు వెన్నెముకగా నిలిచిందని మోదీ వెల్లడించారు. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ప్రారంభమై పదేళ్లు పూర్తయిన సందర్భంగా విస్తృతి, ప్రజల్లోకి చేరిన తీరు ప్రతి భారతీయుడు గర్వపడే అంశమని పేర్కొన్నారు. పదేళ్ల క్రితం యూపీఐ ప్రారంభం కావడం దేశ డిజిటల్ చెల్లింపుల ప్రయాణంలో - మిగతా 2 లో




## తొలిసారిగా మహిళలకు

# కమాండో శిక్షణ

- ఎన్ఎస్‌జీ కీలక ముందడుగు
- మహిళల కోసం తొలి కమాండో కన్వర్షన్ కోర్సును ప్రారంభించిన ఎన్ఎస్‌జీ
- రాష్ట్ర పోలీసు, కేంద్ర బలగాల మహిళా సిబ్బందికి ఈ శిక్షణ
- 12 వారాల పాటు కఠినమైన కౌంటర్ టెర్రరిజం శిక్షణ

## 4 కాళ్లు, 4 చేతులు

# వింత శిశువు జననం

- ఛాతీ భాగంలో అతుక్కుని ఉన్న అదనపు అవయవాలు
- జన్యుపరమైన సమస్యే కారణమని వైద్యుల ప్రాథమిక అంచనా
- శస్త్రచికిత్స కోసం ప్రత్యేక వైద్య పరీక్షలకు ఏర్పాట్లు
- మెరుగైన చికిత్స నిమిత్తం జబల్‌పూర్‌కు ఎయిర్ అంబులెన్స్‌లో తరలింపు



**ఢిల్లీ :**

మధ్యప్రదేశ్‌లో ఒక అరుదైన వైద్య పరిణామం చోటుచేసుకుంది. లవ్‌కుష్‌నగర్‌లో ఓ మగ శిశువు నాలుగు కాళ్లు, నాలుగు చేతులతో జన్మించాడు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు ఆ శిశువును చూసేందుకు భారీగా తరలివచ్చారు. వైద్యుల ప్రాథమిక సమాచారం ప్రకారం, శిశువు ఛాతీ భాగం - మిగతా 2 లో



# ప్రభుత్వం తప్పు చేస్తే.. ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలి?

- మాజీ మంత్రి హరీశ్ రావు
- 22ఏ బాధితుల సమావేశానికి హాజరైన హరీశ్ రావు
- లక్షలాది మందికి కంటిమీద కునుకు లేకుండా చేశారని మండిపాటు
- పొంగులేటి అత్యాశ ఆయన దుఃఖానికి కారణమవుతుందని వ్యాఖ్య

**హైదరాబాద్ :**

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లక్ష్యంగా బీఆర్ఎస్ నేత, మాజీ - మిగతా 2 లో

# దీక్ష విరమించిన తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు




- ఆరోగ్యం క్షీణించడంతో దీక్ష విరమించిన తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు డిమాండ్‌గా 48 గంటల దీక్షకు పిలుపు
- రక్తపోటు పడిపోవడంతో రెండో రోజే దీక్షను ముగించాలని సూచించిన సీనియర్ నేతలు
- నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేసిన ఎంపీ కె. లక్ష్మణ్

## మూసీ ప్రాజెక్ట్ భూసేకరణ

# వేగవంతం చేయాలి

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు
- మూసీ ప్రాజెక్ట్‌పై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ల్యాండ్ పూలింగ్‌పై స్పష్టమైన విధానం రూపొందించాలని అధికారులకు ఆదేశం
- ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రుణాలపై దృష్టి పెట్టాలని కమిషనర్లకు సూచన



**హైదరాబాద్ :**

మూసీ ప్రాజెక్టు ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలోని బోధి పెవెలియన్‌లో మూసీ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష జరిపారు. మూసీ ప్రాజెక్ట్ కోసం భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులకు సీఎం తెలిపారు. ల్యాండ్ పూలింగ్‌తో పాటు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణపై స్పష్టమైన విధానం తయారు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. భూసేకరణలో ఎలాంటి న్యాయ పరమైన చిక్కులు రాకుండా జాగ్రత్త తీసుకోవాలని చెప్పారు. మూసీ ప్రాజెక్టు రెండో దశకు వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. మంచిరేవుల ఓంకారేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కోసం వెంటనే టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వివిధ ప్రాజెక్టుల కోసం తక్కువ వడ్డీకి రుణాల సమీకరణపై దృష్టి పెట్టాలని జీహెచ్‌ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి - మిగతా 2 లో

Crime News
ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

బుధవారం 26 - 08 - 2026

# సంపాదకీయం

## ఆనాటి భారత్ - చైనా జ్ఞానమైత్రి ఇప్పుడూ కావాలి!

స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు పూర్తి అవుతున్న తరుణంలో 'కాక్రోచ్' పేరుతో వార్తల్లో క్రియాశీలంగా మారిన ఒత్తిడి గుంపులను మన మేధావులు కొందరు కేంద్ర ప్రభుత్వ వైఫల్య కోణం నుంచి చూస్తున్నారు. మరికొందరు అందులో మోదీ సర్కారు తప్పేమీ లేదు, చైనాలోని మన మేలుకోరని మేధావులతో కలిసి ఇక్కడి కొందరు చేస్తున్న కుట్రగా దీన్ని విమర్శిస్తున్నారు. ఇక ఆందోళనలు చేసిన వారిని 'కాక్రోచ్'లు అంటుంటే, చైనాలోని మేధావులను 'ఎలుకలు' అంటున్నారు. సమకాలీన పరిణామాలపై ఈ వ్యాఖ్యలు ఎలా ఉన్నా భారత్--చైనాల మధ్య ఇచ్చిపుచ్చుకోటాలు ఈనాటివి కావు.క్రీ.శ. ఐదవ శతాబ్దిలో మొదలైన జ్ఞానశోధన భారత--చైనాల మైత్రికి పునాదులు వేసింది. ఆధునిక భారత చరిత్రలో నెహ్రూ యుగంగా పరిగణించే కాలంలో ఆ శోధన ఒక స్ఫూర్తి అయింది. ఆనాడు భారత్ నుంచి చైనాకు పెద్ద ఎత్తున పండిత వర్గం వెళ్లి అక్కడ ఏళ్ల తరబడి నివాసం ఉండి వారికి సంస్కృతాన్ని బోధిస్తూ చీనీ భాషలోకి సంస్కృత గ్రంథాలను వారు తర్జుమా చేశారు. వారిలో ప్రముఖుడు కాశ్యప మాతంగ. కీ.శ. 67లో మింగ్ చి చక్రవర్తి ఆహ్వానంపై చైనా వెళ్ళిన కాశ్యప 'లో' నదీ తీరంలోని లోయాంగ్ పట్టణంలో నివాసం ఉన్నాడు. భారత్ నుంచి ఇలా చైనా వెళ్ళిన ప్రముఖుల్లో-- బుద్ధభద్ర, జీనభద్ర, ధర్మరక్ష, కుమారజీవ, పారమార్థ, జీనగుప్త, బోధిధర్మ మొదలైన వారు ఉన్నారు.వీరిలో ప్రతి ఒక్కరూ తమ శిష్యులతో, బౌద్ధ బిక్షువుల బృందాలతో కలిసి చైనాకు తరలివెళ్లారు. ఒక దశలో (కీ.శ. 6వ శతాబ్దికి) ఒక్క లియాంగ్ పరగణాలోనే మూడు వేల మంది భారతీయ బౌద్ధ భిక్షువులు, పది వేల భారతీయ కుటుంబాలు ఉండేవి. వీరు తమతో ఎన్నో సంస్కృత గ్రంథాలను అక్కడికి తీసుకుని వెళ్లి, వాటిని చీనీ భాషలోకి తర్జుమా చేశారు. వీరిలో కొందరు నేరుగా చీనీలో గ్రంథాలనూ రాశారు. కుమారజీవ చీనీ భాషలో 47 గ్రంథాలను రాసిన సుప్రసిద్ధ రచయిత. ఇక జీవగుప్త 37 సంస్కృత గ్రంథాలను చీనీ భాషలోకి అనువదించారు. వీరి రాకపోకలకు ఈ సారస్వత ఆదాన ప్రదానాలకు కీ.శ. 427లో ప్రారంభమైన మన నలంద విశ్వవిద్యాలయమే సమన్వయ కేంద్రంగా ఉండేది. ఇలా భారత్ నుంచి చైనా వెళ్ళిన పండితుల వద్ద అక్కడ శిష్యులుగా చేరిన చైనా ప్రముఖులు ఎందరో ఉన్నారు. ప్రముఖ యాత్రా చరిత్రకారుడుగా మన చరిత్ర గ్రంథాల్లో ప్రస్తావించే ఫాహియాన్ (కీ.శ. 337--422) కుమారజీవకు శిష్యుడు. భారత్‌లో పర్యటనకు బయలుదేరే ముందు గురువు కుమారజీవను ఫాహియాన్ సంప్రదిస్తాడు. అప్పుడు కుమారజీవ ఇలా సలహా ఇస్తాడు: "భారత్‌లో నీ సమయమంతా మత సంబంధమైన జ్ఞానాన్ని ఆకళింపు చేసుకోవడానికే వెచ్చించవద్దు. అక్కడి ప్రజలు, వారి జీవన విధానం కూడా క్షుణ్ణంగా అధ్యయనం చెయ్యి; అప్పుడు చైనాకు ఆ దేశ ప్రజలను అర్థం చేసుకోవడం సాధ్యమవుతుంది".చాలా ఆసక్తికరమైన అంశం ఇది. ఆసియాలోని ఇరుగు పొరుగు దేశాల మధ్య భవిష్యత్తులో ఏర్పడాల్సిన సత్సంబంధాల అవసరాన్ని నాటి పండితులు గుర్తించడం ఇందులో మనకు కనిపిస్తుంది. కుమారజీవ దూరదృష్టి ఫలితాలు హుయన్ త్సాంగ్ (602--664) కాలంలో కనిపిస్తాయి. రెండు దేశాల పాలకుల దృష్టిలో హుయన్ త్సాంగ్ ఒక గౌరవనీయుడైన ఇరుదేశాల ప్రతినిధిగా గుర్తింపు పొందాడు. భారత్ నుంచి ఆయన తనతో చైనా తీసుకువెళ్ళిన 645 సంస్కృత గ్రంథాలను, అక్కడి చక్రవర్తుల సహకారంతో ఒక పండిత బృందాన్ని ఏర్పాటు చేసి వాటిని చీనీలోకి తర్జుమా చేయించాడు.హుయన్ త్సాంగ్ భారత్ నుంచి చైనా తిరిగి వెళ్ళిన తర్వాత, రెండు దేశాల మధ్య అప్పటి వరకు ఒకరి పట్ల మరొకరికి ఉన్న అభిప్రాయాలకు 'కొత్త చూపు' వచ్చి చేరింది. భారత్‌లో కనూజ్ రాజధానిగా పరిపాలిస్తున్న హర్షవర్ధనుడు -- చైనా టి యాంగ్ చక్రవర్తి ఇరువురూ స్నేహపూర్వకంగా రాయబారులను పంపుకున్నారు. ఆసియాలోని ఈ రెండు పెద్ద దేశాల మధ్య సారూప్యత గల అంశాలు స్పష్టమైన రూపుతీసుకున్నాక, వాటి ప్రభావం సమాంతరంగా తూర్పు ఆసియాలో ఉన్న చిన్న దేశాల్లో కనపడింది.ఈ దేశాలు తొలుత బ్రాహ్మణిజం ఆధిపత్యంలో ఉండి, తర్వాత క్రమంగా బౌద్ధంలోకి మారాయి. తొలుత ఈ రెండు మతాలూ ఒక దశ వరకు సామరస్యపూర్వకంగా ఉండేవి. తర్వాత వీటి మధ్య స్పర్ధ మొదలయింది. అయితే ఆ స్పర్ధ క్రమంగా పోరుగా మారడానికి మాత్రం కారణం ఆధ్యాత్మిక వైరం కాదు. అందుకు రాజకీయ, ఆర్థిక, వాణిజ్య కారణాలు ఉన్నాయి అంటారు నెహ్రూ. కాలక్రమంలో సముద్ర వాణిజ్య మార్గాల పైన గుత్తాధిపత్యం ఈ దేశాల మనుగడకు కీలకం అయింది. ఐదవ శతాబ్ది నాటికి ఈ దేశాల్లో మహా నగరాలు ఏర్పడ్డాయి.తొలుత జ్ఞాన తృష్ణను తీర్చుకోవడానికి మొదలైన ప్రస్థానం మనిషిని కొత్త తీరాలకు తీసుకువెళితే, కొత్త జాతులతో మొదలై విస్తరించిన స్నేహపూర్వక సంబంధాలు క్రమక్రమంగా వాణిజ్య కేంద్రంగా మారాయి. 2008 నాటి ప్రపంచ ఆర్థిక మాంద్యం, పలు మొదటి ప్రపంచ దేశాలను తాకిన స్థాయిలో మనల్ని తాకలేకపోయింది. ఆర్థిక సంస్కరణల అమలులో మన కంటే ముందు ఉన్న ఆసియా దిగ్గజం చైనా అప్పటికే ప్రపంచ మాంద్యం ప్రకంపనాలు తనని తాకకుండా నిలువరించగలిగింది. అది మొదలు క్రమక్రమంగా ప్రపంచ దేశాల దృష్టి యూరప్ నుంచి ఆసియా మీదికి మళ్ళింది.18వ శతాబ్ది వరకు ప్రపంచ జీడీపీలో సగభాగం ఆసియాది అంటే అందుకు ఆశ్చర్యం అక్కరలేదు. అయితే, ఈ ఇరుదేశాల ప్రాధాన్యాల్లో ఇప్పుడు 'జ్ఞానం' మసకబారి 'విపణి' పెద్దపీట ఎక్కి కూచుంది. చైనా మళ్ళీ 'సిల్క్ రూట్' పునరుద్ధరణ అంటూ తన వాణిజ్య ఆబకు గత చరిత్ర సొబగులు అద్ది, 'వన్ బెల్ట్--వన్ రోడ్' ప్రాజెక్టుతో 'ఆఫ్రో--ఆసియా' మ్యాప్ పైకి దూసుకువచ్చింది.స్టాక్ హోం ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ వార్షిక నివేదిక ప్రకారం అత్యధిక సైనిక వ్యయంతో ముందున్న మొదటి మూడు దేశాల్లో చైనా, ఇండియా ఉన్నాయి. చైనా, పాకిస్థాన్‌లతో ఇండియా ఎదుర్కొంటున్న ఒత్తిడి, శత్రుత్వం, మన రక్షణ వ్యయం ఇంతగా పెరగడానికి ప్రధాన కారణమని అభిప్రాయపడ్డారు సిప్రిలో సీనియర్ పరిశోధకుడు సైమన్ టి. వైజ్‌మెన్. పశ్చిమాసియా శాంతి ఒప్పందాల చర్చలకు పాకిస్థాన్ వంటి దేశాలను మధ్యవర్తులుగా అమెరికా ఎంచుకొంటుంటే, చైనాతో మైత్రి నుంచి దూరమై చాలా దూరం వచ్చేశాక, మనం ఇక్కడ సరిచేసుకోవలసిన వాటిని పట్టించుకోకుండా సమస్యనంతా చైనా ఎలుకల పైకి నెట్టడం విజ్ఞతేనా? మనం చేయవల్సిన వాటిని చేయకుండా ఎవరినో వేలేత్తి చూపటంతో సమస్యలు పరిష్కారం అవుతాయా?

## ఏపీలో సమ్మె విరమించిన జూనియర్ డాక్టర్లు

**మొదటిపేజీ తరువాయి -** వైద్యులు లేవనెత్తిన డిమాండ్లపై సానుకూలంగా స్పందించిన హైకోర్టు, వారి సమస్యల పరిష్కారంపై రెండు వారాల్లోగా తగిన నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. కోర్టు ఇచ్చిన ఈ స్పష్టమైన ఆదేశాలతో జూనియర్ వైద్యులు తమ నిరసనను ఉపసంహరించుకోవడంతో, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు తిరిగి సాధారణ స్థితికి చేరుకున్నాయి.


## మూసీ ప్రాజెక్ట్ భూసేకరణ వేగవంతం చేయాలి

**మొదటిపేజీ తరువాయి -** మున్సిపల్ కమిషనర్లకు దిశానిర్దేశం చేశారు. కొత్వాల్‌గూడ బర్డ్స్ పార్కుకు మరింత ప్రచారం కల్పించాలన్నారు. టీడీఆర్‌పై ప్రతీ వారం సమీక్ష జరగాలని సీఎం స్పష్టం చేశారు. సమీక్షలో ఉన్నతాధికారులు మాణిక్ రాజ్, సర్ఫరాజ్ అహ్మద్, ఆర్వీ కర్ణన్, వినయ్‌కృష్ణా రెడ్డి, సృజన, నారాయణ రెడ్డి, మను చౌదరి, నరసింహ రెడ్డి, గౌతమి, తదితరులు పాల్గొన్నారు.

## 4 కాళ్లు, 4 చేతులు వింత శిశువు జననం

**మొదటిపేజీ తరువాయి -** నుండి ఈ అదనపు అవయవాలు పెరిగినట్లు గుర్తించారు.ఈ అసాధారణ పరిస్థితికి జన్యుపరమైన లోపాలు కారణం కావొచ్చని వైద్యులు ప్రాథమికంగా భావిస్తున్నారు. అదనంగా ఉన్న కాళ్లు, చేతులను శస్త్రచికిత్స ద్వారా తొలగించే అవకాశాలను వారు పరిశీలిస్తున్నారు. అయితే, సర్జరీకి ముందు ఆ అవయవాల్లోని రక్త ప్రసరణ వ్యవస్థ, ఎముకల అనుసంధానం వంటి కీలక అంశాలను నిర్ధారించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఇందుకోసం శిశువుకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు.ఈ పరీక్షల నివేదికలు వచ్చిన తర్వాతే శస్త్రచికిత్సపై తుది నిర్ణయం తీసుకుంటామని వైద్యులు స్పష్టం చేశారు. ఇదిలావుండగా, శిశువుకు మెరుగైన వైద్యం అందించేందుకు అధికారులు తక్షణమే స్పందించారు. బాలుడిని ఎయిర్ అంబులెన్స్ ద్వారా జబల్‌పూర్‌లోని ప్రత్యేక ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం నిపుణులైన వైద్యుల బృందం శిశువు ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోంది.

## దేశంలో విభిన్న వాతావరణం




**మొదటిపేజీ తరువాయి -** దేశంలోని వాతావరణ పరిస్థితులపై భారత వాతావరణ శాఖ (ఐఎండీ) కీలక అంచనాలను వెల్లడించింది. రానున్న రోజుల్లో ఉత్తర, తూర్పు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, అదే సమయంలో పశ్చిమ, దక్షిణ భారత రాష్ట్రాల్లో పొడి వాతావరణం నెలకొంటుందని పేర్కొంది. ఝార్ఖండ్, దాని పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఈ వాతావరణ మార్పులు సంభవిస్తున్నట్లు తెలిపింది.ఐఎండీ నివేదిక ప్రకారం, అల్పపీడన ప్రభావంతో తూర్పు ఉత్తరప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో నేడు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రానున్న మూడు రోజుల పాటు బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోనూ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. మరోవైపు, దక్షిణాది రాష్ట్రాల్లో రానున్న వారం రోజుల పాటు వర్షపాతం గణనీయంగా తగ్గుతుందని స్పష్టం చేసింది.మధ్య భారతదేశంలోని మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ఆగస్టు 29 వరకు, ఉత్తరాఖండ్‌లో ఆగస్టు 31 వరకు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ అల్పపీడనం రేపటి ఉదయానికి పశ్చిమ-వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని పేర్కొంది.ఇక దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం కురిసిన భారీ వర్షానికి జనజీవనం స్తంభించగా, పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. రానున్న మూడు రోజుల పాటు ఢిల్లీలో ఆకాశం మేఘావృతమై ఉంటుందని, అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వివరించింది.

# 'వెలిగొండ జలసిరులు - అభివృద్ధికి రెక్కలు'



**మొదటిపేజీ తరువాయి -** వెనుకబాటుతనంతో ఉన్న ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల జీవితాలు మార్చేందుకు తీసుకున్న సంకల్పం నేడు సాకారమైందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నాడు ముఖ్యమంత్రిగా 1996 మార్చి 5న వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశానని గుర్తు చేశారు. మూడు దశాబ్దాల తర్వాత అదే ప్రాజెక్టును నా చేతుల మీదుగా ప్రారంభిస్తున్నానని హర్షం వ్యక్తం చేశారు. 10.7 టీఎంసీల నీటిని నల్లమల సాగర్‌కు విడుదల చేయనున్నట్లు తెలిపారు.ఈ నెల 31వ తేదీన మార్కాపురం జిల్లా ఈ చారిత్రక ఘట్టానికి వేదిక కాబోతుందని చంద్రబాబు అన్నారు. ఫేజ్-1తో 1.19 లక్షల ఎకరాలకు, ఫేజ్-2తో 3.283 లక్షల ఎకరాలకు సాగునీరును అలాగే లక్షలాది మందికి తాగునీటిని అందించి, తరతరాలుగా కరవుతో పోరాడిన ప్రజలకు ఉపశమనం కల్పించడమే లక్ష్యమన్నారు. వెలిగొండ జల విజయంతో కరవు ప్రాంతంలో కృష్ణమ్మకు జలహారతి ఇస్తున్నామన్నారు.మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసి పశ్చిమ ప్రకాశం ప్రజల ఆకాంక్షను నెరవేర్చామని వివరించారు. రాయలసీమ, ఉమ్మడి ప్రకాశం ప్రాంతాలను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో త్వరలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. బెంగళూరు-అమరావతి హైవే, రామాయపట్నం పోర్టుతో వాణిజ్య, పారిశ్రామిక అభివృద్ధికి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించి ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజల జీవితాలు మార్చాలి, వెనుకబాటును దూరం చేయాలనే గట్టి పట్టుదలతో శ్రీశైలం మల్లన్న నుంచి మార్కాపురం చెన్నకేశవుని చెంతకు కృష్ణమ్మను తీసుకు వస్తున్నామన్నారు. ప్రతి రైతు పొలానికి నీరు, ప్రతి యువకుడికి ఉపాధి, ప్రతి కుటుంబానికి భరోసా ఇదే "సీబీఎన్ అనే నేను" సంకల్పం అని చంద్రబాబు అన్నారు. ప్రతి పౌరుడూ అనే నేను స్ఫూర్తితో పనిచేసి వ్యక్తిగత విజయాలు సాధిస్తూ జాతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# స్థానిక ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే వైసీపీదే విజయం



**మొదటిపేజీ తరువాయి -** స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగితే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు స్పష్టమైన తీర్పు ఇస్తారని వైసీపీ అధినేత జగన్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ముఖ్యనేతలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని, రాబోయే స్థానిక ఎన్నికలపై దిశానిర్దేశం చేస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ ఎన్నికలు కేవలం గెలుపోటములకు సంబంధించినవి మాత్రమే కావని... క్షేత్రస్థాయిలో పార్టీ కోసం శ్రమిస్తున్న కార్యకర్తలకు అండగా నిలబడాల్సిన కీలక సమయమని జగన్ పేర్కొన్నారు. గతంలో జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగం, దౌర్జన్యాలు చూశామన్న ఆయన.. ఈసారి ప్రతి స్థానంలోనూ సమర్థులైన, బలమైన అభ్యర్థులను పోటీకి దింపాలని సూచించారు. అవసరమైతే నాయకులు తమ కుటుంబ సభ్యులను సైతం బరిలోకి దించేందుకు వెనకాడకూడదని పిలుపునిచ్చారు. ఏ నియోజకవర్గంలోనూ పోటీ లేకుండా ఏకగ్రీవాలకు తావు ఇవ్వకూడదని... ఒకవేళ ఎక్కడైనా ఏకగ్రీవాలు జరిగితే అక్కడి కో-ఆర్డినేటర్లు భవిష్యత్తులో అసెంబ్లీ అభ్యర్థులుగా కొనసాగలేరని హెచ్చరించారు.పార్టీ కేడర్ బలోపేతం కోసం 14 నుంచి 15 లక్షల క్యూఆర్ కోడ్ ఆధారిత గుర్తింపు కార్డులు సిద్ధమయ్యాయని... సెప్టెంబరు 5 నుంచి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించి వీటిని పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. 'వెన్నుపోటు పార్టీ -- వెన్నుపోటు పాలన' అనే నినాదంతో గ్రామ స్థాయిలో వైసీపీ - కూటమి పాలన మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వివరిస్తూ ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.కార్యకర్తలను రక్షించుకోవడానికి నియోజకవర్గ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు లీగల్, మీడియా సెల్స్‌ను బలోపేతం చేయాలని... అవసరమైతే కేసులు హైకోర్టు వరకు తీసుకెళ్లేలా సమన్వయ వ్యవస్థ ఉండాలని తెలిపారు. అలాగే సోషల్ మీడియాను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని, 'జగన్ 2.0 సూపర్ యాప్', యూట్యూబ్, ఎక్స్ వంటి వేదికల ద్వారా నిజాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరుతూ, రాజకీయ ఒత్తిళ్లతో చట్టవిరుద్ధంగా వ్యవహరించే అధికారుల పేర్లను డిజిటల్ బుక్‌లో నమోదు చేసి, భవిష్యత్తులో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాయకులు తమ ఈగోలను పక్కనపెట్టి, రాబోయే 60-70 రోజులు నియోజకవర్గాల్లోనే ఉంటూ స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# డిజిటల్ పేమెంట్ జర్నీలో యూపీఐ టర్నింగ్ పాయింట్

**మొదటిపేజీ తరువాయి -**

కీలక మలుపుగా నిలిచిందని 'ఎక్స్' వేదికగా చేసిన పోస్టులో తెలిపారు. యూపీఐని ఉపయోగించడం ద్వారా తమకు ఎదురైన అనుభవాలను పంచుకోవాలని, ఇది తమ రోజువారీ జీవితాలను ఎలా మార్చిందో వివరించాలని ప్రజలను ప్రధాని కోరారు.నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) అభివృద్ధి చేసిన యూపీఐ ప్రస్తుతం దేశ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో కీలక భాగంగా మారింది. ప్రారంభమైన సమయంలో పరిమిత స్థాయిలో ఉన్న ఈ సేవ, ఇప్పుడు దేశంలోని కోట్లాది మంది రోజువారీ లావాదేవీలకు ప్రధాన సాధనంగా మారింది. గత పదేళ్లలో యూపీఐ లావాదేవీల సంఖ్య, వాటి విలువ రెండింటిలోనూ భారీగా వృద్ధి నమోదైంది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, 2016-17 ఆర్థిక సంవత్సరంలో యూపీఐ ద్వారా 1.78 కోట్ల లావాదేవీలు మాత్రమే జరిగాయి. 2025-26 నాటికి ఆ సంఖ్య 24,162 కోట్లకు పైగా పెరిగింది. అంటే కేవలం పదేళ్లలో లావాదేవీల సంఖ్య దాదాపు 13 వేల రెట్లు పెరిగింది. అదే సమయంలో లావాదేవీల మొత్తం విలువ కూడా అనూహ్యంగా పెరిగింది. 2016-17లో రూ.0.07 లక్షల కోట్లుగా ఉన్న లావాదేవీల విలువ, 2025-26 నాటికి సుమారు రూ.314 లక్షల కోట్లకు చేరుకుంది. ఇది 4 వేల రెట్లకు పైగా పెరుగుదల అని చెప్పింది.భారత్‌లో విజయవంతమైన యూపీఐ ఇప్పుడు అంతర్జాతీయంగానూ విస్తరిస్తోంది. ప్రస్తుతం 11 దేశాల్లో ఈ చెల్లింపు వ్యవస్థ అందుబాటులో ఉంది. గ్రీస్, మాల్దీవులు తాజాగా యూపీఐ సేవలను స్వీకరించిన దేశాలుగా నిలిచాయి. భూటాన్, నేపాల్, సింగపూర్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఫ్రాన్స్, శ్రీలంక, మారిషస్, ఖతార్ వంటి దేశాల్లోనూ యూపీఐ సేవలు అందుబాటులో ఉన్నాయి. దీంతో విదేశాల్లో ఉన్న భారతీయులు, ఆయా దేశాల్లోని వినియోగదారులు సరిహద్దులు దాటి డిజిటల్ చెల్లింపులు చేసే అవకాశం ఏర్పడింది.యూపీఐ వినియోగం ఎంత భారీ స్థాయికి చేరిందో తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2026 జులై నాటికి యూపీఐ నెట్‌వర్క్‌లో 741 క్రియాశీల బ్యాంకులు ఉన్నాయి. ఆ ఒక్క నెలలోనే 2365.8 కోట్ల లావాదేవీలు ప్రాసెస్ అయ్యాయి. వీటి మొత్తం విలువ రూ.29.87 లక్షల కోట్లుగా నమోదైంది. చిన్న మొత్తాల నుంచి భారీ చెల్లింపుల వరకు వివిధ అవసరాలకు యూపీఐని ప్రజలు ఉపయోగిస్తున్నారు. ప్రపంచవ్యాప్త రియల్‌టైమ్ చెల్లింపుల్లోనూ యూపీఐ తన ప్రత్యేకతను చాటుకుంది. 2024లో ప్రపంచవ్యాప్తంగా జరిగిన రియల్‌టైమ్ చెల్లింపు లావాదేవీల్లో యూపీఐ వాటా దాదాపు 49 శాతంగా ఉంది. రిటైల్ డిజిటల్ చెల్లింపుల వృద్ధిపై అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) విడుదల చేసిన నివేదికలోనూ భారత్ సాధించిన పురోగతిని ప్రముఖంగా ప్రస్తావించింది.

వినియోగదారులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు యూపీఐలో కొత్త ఫీచర్లను కూడా ప్రవేశపెడుతున్నారు. 2025లో ఆన్-డివైస్ అథెంటికేషన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. దీని ద్వారా స్మార్ట్‌ఫోన్‌లోని వేలిముద్ర లేదా ఫేస్ అన్‌లాక్ వంటి సదుపాయాలను ఉపయోగించి యూపీఐ చెల్లింపులను ఆమోదించవచ్చు. అదే విధంగా ఆధార్ ఆధారిత ఫేస్ అథెంటికేషన్ ద్వారా యూపీఐ పిన్ ఏర్పాటు ప్రక్రియను మరింత సులభతరం చేశారు. ముఖ్యంగా తొలిసారి యూపీఐని ఉపయోగించే వారు, సీనియర్ సిటిజన్లు, కార్డులు సులభంగా అందుబాటులో లేని వారికి ఈ సదుపాయం ఉపయోగపడనుంది.

## తొలిసారిగా మహిళలకు కమాండో శిక్షణ




**మొదటిపేజీ తరువాయి -** భారత ఉగ్రవాద వ్యతిరేక పోరాట విభాగంలో మహిళల కార్యాచరణ సామర్థ్యాలను పెంపొందించే దిశగా జాతీయ భద్రతా దళం (ఎన్‌ఎస్‌జీ) చారిత్రాత్మక ముందడుగు వేసింది. తొలిసారిగా వివిధ రాష్ట్రాల పోలీసు దళాలు, కేంద్ర సాయుధ పోలీసు బలగాల (సీఏపీఎఫ్) మహిళా సిబ్బంది కోసం హర్యానాలోని మానేసర్‌లోని ఎన్‌ఎస్‌జీ శిక్షణా అకాడమీలో 'మహిళా కమాండో కన్వర్షన్ కోర్సు' (ఎంసీసీసీ)ను ప్రారంభించింది. నారీశక్తి సాధికారతలో ఇదొక నూతన అధ్యాయమని ఎన్‌ఎస్‌జీ పేర్కొంది. 'సాహసవంతులే నాయకత్వం వహిస్తారు' అనే స్ఫూర్తిదాయక నినాదంతో ఈ కోర్సును రూపొందించారు. మొత్తం 12 వారాల పాటు సాగే ఈ అత్యంత కఠినమైన శిక్షణ ద్వారా మహిళా సిబ్బందిని శారీరక, సాంకేతిక, పోరాట రంగాలలో అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. ఉగ్రవాద నిరోధక ఆపరేషన్లలో వారిని కీలక బాధ్యతల కోసం సిద్ధం చేయనున్నారు.ఈ శిక్షణలో భాగంగా కఠినమైన శారీరక దారుఢ్యం, అధునాతన ఆయుధాల వినియోగం, మార్క్స్‌మన్‌షిప్, వ్యూహాత్మక దాడులు, బందీల విముక్తి వంటి క్లిష్టతరమైన అంశాలపై ప్రత్యేక తర్ఫీదు ఇస్తారు. ఈ శిక్షణ కేవలం వ్యక్తిగత నైపుణ్యాల పెంపునకే కాకుండా, వివిధ భద్రతా దళాల మధ్య సమన్వయం పెంచడానికి కూడా దోహదపడుతుందని ఎన్‌ఎస్‌జీ స్పష్టం చేసింది.శిక్షణ పూర్తి చేసుకున్న మహిళా సిబ్బంది తమ మాతృ సంస్థలకు తిరిగి వెళ్లి, అక్కడ తమ నైపుణ్యాలను ప్రదర్శించడం ద్వారా దేశవ్యాప్తంగా ఉగ్రవాద నిరోధక సామర్థ్యం మరింత పటిష్ఠం కానుంది. ఈ విశిష్టమైన కార్యక్రమం గురించి ఎన్‌ఎస్‌జీ సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా వెల్లడించింది. సంక్లిష్టమైన భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో మహిళలను సన్నద్ధం చేసే ప్రక్రియలో ఈ కోర్సు ఒక మైలురాయిగా నిలవనుంది.

## దీక్ష విరమించిన తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు


**మొదటిపేజీ తరువాయి -** తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన 48 గంటల నిరాహార దీక్షను రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు రెండో రోజే విరమించారు. దీక్షలో ఉండగా ఆయన ఆరోగ్యం క్షీణించడంతో, పార్టీ సీనియర్ నేతల సూచన మేరకు మంగళవారం దీక్షను ముగించారు.సోమవారం ప్రారంభమైన ఈ దీక్షలో రాంచందర్ రావు ఆరోగ్యం మంగళవారం క్షీణించింది. ఆయన రక్తపోటు (బీపీ) గణనీయంగా పడిపోవడంతో పార్టీ శ్రేణులు ఆందోళనకు గురయ్యాయి. దీంతో, సీనియర్ నేతలు దీక్షను విరమించాలని ఆయనకు సూచించారు. అనంతరం, పార్టీ సీనియర్ నేత, ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్.. రాంచందర్ రావుకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.అంతకుముందు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ శాసనసభా పక్ష నేత మహేశ్వర్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఇతర నేతలు దీక్షా శిబిరానికి వచ్చి రాంచందర్ రావుకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించాలని హితవు పలికారు.దీక్ష విరమించడానికి ముందు రాంచందర్ రావు 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. "తెలంగాణ విద్యార్థుల గొంతుక.. 58 ఏళ్ల యువ నేతగా చెప్పుకునే వ్యక్తికి కానీ, హైదరాబాద్‌లోని ఆయన గులాంకు కానీ వినిపించడం లేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం కావడంతో 40 లక్షల మంది విద్యార్థులు ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు దూరమవుతున్నారు" అని ఆయన ఆరోపించారు.దాదాపు రూ.15,000 కోట్ల బకాయిలను ప్రభుత్వం చెల్లించకపోవడంతో 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "యువతకు తామే సంరక్షకులమని చెప్పుకోవడం కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఓ బూటకం. తెలంగాణ యువత మేల్కొంది, ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉంది" అని రాంచందర్ రావు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాష్ట్ర విద్యావ్యవస్థ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, రేపు ఇదే యువత ప్రభుత్వాన్ని గద్దె దించుతుందని ఆయన అన్నారు.

# ప్రభుత్వం తప్పు చేస్తే.. ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలి?



**మొదటిపేజీ తరువాయి -** మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కుత్బుల్లాపూర్‌లో నిర్వహించిన 22ఏ బాధితుల సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వివేకానందతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తప్పు చేసింది ప్రభుత్వమైతే, కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలని ప్రశ్నించారు.వందలాది కాలనీల అధ్యక్షులు, వేలాది మంది బాధితులు తమ భూములను నిషేధిత 22ఏ జాబితాలో పెట్టారంటూ ఆవేదనతో ఇక్కడికి వచ్చారని హరీశ్ రావు పేర్కొన్నారు. "భూములను 22ఏలో పెట్టడం మీ వంతు.. మళ్లీ వాటిని తొలగించుకోవడానికి దరఖాస్తులు పట్టుకుని ఆఫీసుల చుట్టూ తిరగడం ప్రజల వంతా?" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సూటిగా నిలదీశారు. ప్రభుత్వం చేసిన తప్పును వెంటనే సవరించాల్సిన బాధ్యత మంత్రిపైనే ఉందన్నారు. లక్షలాది మంది ఆస్తులను రాత్రికి రాత్రి 22ఏ జాబితాలో చేర్చి, ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేశారని మండిపడ్డారు.30 శాతం కమీషన్ల దురాశతోనే ఈ భూములన్నింటినీ 22ఏలో పెట్టారంటూ హరీశ్ రావు ఆరోపించారు. మంత్రి అత్యాశ ఏదో ఒకరోజు ఆయన దుఃఖానికి కారణమవుతుందని హెచ్చరించారు. ప్రభుత్వ కుట్రల వల్ల లక్షలాది మంది జీవితాలు నాశనమవుతున్నాయని... పిల్లల పెళ్లిళ్లు ఆగిపోతున్నాయని, దవాఖాన ఖర్చుల కోసం ఆస్తులను బ్యాంకుల్లో కుదువ పెడదామంటే బ్యాంకులు సైతం తీసుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాపర్టీల విలువలు పడిపోయి, అప్పు పుట్టక, ఆస్తులు అమ్ముకోలేక బాధితులు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. కాబట్టి ప్రజలతో ఆన్‌లైన్ దరఖాస్తులు పెట్టించకుండా, ప్రభుత్వం వెంటనే ఈ 22ఏ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# నిర్జలీకరణ సమస్యతో ఇబ్బంది పడుతున్నారా..
# వెంటనే ఈ అలవాట్లకు గుడ్ బై చెప్పండి..






చాలా సార్లు మనం తినే ఆహారం పట్ల శ్రద్ధ చూపము. దీనివల్ల శరీరం నిర్జలీకరణ సమస్య బారిన పడుతుంది. ఈ సమయంలో తలతిరుగడం, బలహీనత వంటి సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. ఇది ఎక్కువగా శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు జరుగుతుంది. కనుక శరీరంలో నిర్జలీకరణ సమస్య రాకుండా ఉండటానికి పొరపాటున కూడా కొన్ని రకాల ఆహార పదార్థాలను తినొద్దు. ఎందకంటే కొన్నిరకాల ఆహార పదార్థాలను ఎందుకు తినొద్దో తెలుసుకుందాం. వేసవి కాలంలో మాత్రమే కాదు ఒకొక్కసారి వివిధ కారణాల వలన శరీరంలో నీటి లోపం ఏర్పడడం సర్వసాధారణం. వేసవిలో చెమట ద్వారా శరీరం నుంచి నీరు బయటకు విసర్జింపబడుతుందని సీనియర్ వైద్యుడు డాక్టర్ కమల్‌జిత్ సింగ్ కైంత్ అన్నారు. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి తగినంత నీరు అవసరం. అయితే శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు నిర్జలీకరణ ప్రమాదం పెరుగుతుంది. అయితే శరీరంలో నీటి లోపం కలిగించే కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని మీకు తెలుసా వీటిని వేసవి కాలంలో మాత్రమే కాదు.. ఏ కాలంలోనైనా సరే ఈ ఆహార పదార్థాలను అధిక మొత్తంలో తిన్నా.. తాగినా అనేక ఇబ్బందులను ఎదుర్కొనాల్సి ఉంటుంది. వేసవి కాలంలో మాత్రమే కాదు ఒకొక్కసారి వివిధ కారణాల వలన శరీరంలో నీటి లోపం ఏర్పడడం సర్వసాధారణం. వేసవిలో చెమట ద్వారా శరీరం నుంచి నీరు బయటకు విసర్జింపబడుతుందని సీనియర్ వైద్యుడు డాక్టర్ కమల్‌జిత్ సింగ్ కైంత్ అన్నారు. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి తగినంత నీరు అవసరం. అయితే శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు నిర్జలీకరణ ప్రమాదం పెరుగుతుంది. అయితే శరీరంలో నీటి లోపం కలిగించే కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని మీకు తెలుసా వీటిని వేసవి కాలంలో మాత్రమే కాదు.. ఏ కాలంలోనైనా సరే ఈ ఆహార పదార్థాలను అధిక మొత్తంలో తిన్నా.. తాగినా అనేక ఇబ్బందులను ఎదుర్కొనాల్సి ఉంటుంది.

వేసవిలో కారంగా ఉండే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే వాటిలో అదనపు నూనె ఉండటం వల్ల పదే పదే దాహం వేస్తుంది . కాప్సైసిన్ కూడా కారంలో ఉండే పదార్థాలలో ఉంటుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. ఇది మీకు డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది. వేసవిలో కారంగా ఉండే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే వాటిలో అదనపు నూనె ఉండటం వల్ల పదే పదే దాహం వేస్తుంది . కాప్సైసిన్ కూడా కారంలో ఉండే పదార్థాలలో ఉంటుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. ఇది మీకు డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది.

వాస్తవానికి డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. అయినప్పటికీ వేసవిలో లేదా ఇతర సమయాల్లో కూడా అధిక మొత్తంలో తీసుకోవద్దు. ఎందుకంటే వీటి స్వభావంచాలా వేడిగా ఉంటుంది, దీని కారణంగా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది . శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది. వాస్తవానికి డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. అయినప్పటికీ వేసవిలో లేదా ఇతర సమయాల్లో కూడా అధిక మొత్తంలో తీసుకోవద్దు. ఎందుకంటే వీటి స్వభావంచాలా వేడిగా ఉంటుంది, దీని కారణంగా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది . శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది.

చాలా మంది కాఫీని ఇష్టపడతారు ఎందుకంటే ఇది అలసట ,బద్ధకాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. తక్షణ శక్తిని ఇస్తుంది. అయితే ఈ కాఫీని ఎక్కువగా తాగడం వలన శరీరంలో నిర్జలీకరణం ఏర్పడుతుంది. శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. అజీర్ణ సమస్యకు కూడా కారణమవుతుంది. చాలా మంది కాఫీని ఇష్టపడతారు ఎందుకంటే ఇది అలసట ,బద్ధకాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. తక్షణ శక్తిని ఇస్తుంది. అయితే ఈ కాఫీని ఎక్కువగా తాగడం వలన శరీరంలో నిర్జలీకరణం ఏర్పడుతుంది. శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. అజీర్ణ సమస్యకు కూడా కారణమవుతుంది.



కొంత మంది దాహార్తిని తీర్చుకునేందుకు వేసవి కాలంలో అధిక మొత్తంలో శీతల పానీయాలు తీసుకుంటారు ఎందుకంటే ఈ శీతల పానీయాలు శరీరాన్ని చల్లబరుస్తాయి. అయితే వాటిలో చాలా చక్కెర ఉంటుంది. అందువలన ఈ శీతల పానీయాలను ఎంత తాగినా దాహం కలుగుతూనే ఉంటుంది. అంతేకాదు వీటిని తాగడం వలన శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది. కొంత మంది దాహార్తిని తీర్చుకునేందుకు వేసవి కాలంలో అధిక మొత్తంలో శీతల పానీయాలు తీసుకుంటారు ఎందుకంటే ఈ శీతల పానీయాలు శరీరాన్ని చల్లబరుస్తాయి. అయితే వాటిలో చాలా చక్కెర ఉంటుంది. అందువలన ఈ శీతల పానీయాలను ఎంత తాగినా దాహం కలుగుతూనే ఉంటుంది. అంతేకాదు వీటిని తాగడం వలన శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది.

బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి వేయించిన ఆహారాలు వేసవిలో తినకూడదు. ఎందుకంటే ఇవి నూనె అధికంగా ఉండే ఆహారాలు. అంతేకాదు వీటిల్లో అధిక ఉప్పు కంటెంట్ కలిగి ఉంటుంది. దీని కారణంగా బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి ఆహార పదార్దాలను తినడం వలన నిర్జలీకరణ సమస్యను పెంచుతాయి. బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి వేయించిన ఆహారాలు వేసవిలో తినకూడదు. ఎందుకంటే ఇవి నూనె అధికంగా ఉండే ఆహారాలు. అంతేకాదు వీటిల్లో అధిక ఉప్పు కంటెంట్ కలిగి ఉంటుంది. దీని కారణంగా బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి ఆహార పదార్దాలను తినడం వలన నిర్జలీకరణ సమస్యను పెంచుతాయి.

# ఈ తప్పులు చేస్తున్నారా..? అయితే, మీ ఎముకలు గుల్లయినట్లే.. ఇక ముమ్మందు కష్టమే..

ఎముకలను జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం.. ఎముకలు బలహీనంగా ఉన్నప్పుడు, అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. చిన్న చిన్న అలవాట్లు మీ ఎముకలను బలహీనంగా మారుస్తాయి.. దీంతోపాటు పలు సమస్యలు కూడా వస్తాయి.. అటువంటి పరిస్థితిలో, ఎముకలు బలహీనంగా మారితే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి..? మీ ఎముకలను ఎలా బలంగా ఉంచుకోవాలి..? అనే విషయాలను తెలుసుకోండి.. ఎముకలు మన శరీరానికి ముఖ్యమైన ఆధారము.. దృఢంగా ఉండే ఎముకలు శరీరానికి నిర్మాణం, మద్దతు, చలనశీలతను అందిస్తాయి.. శరీరంలోని ఇతర అవయవాలను రక్షిస్తాయి.. అందుకే మన ఆరోగ్యానికి నిజమైన ఆధారం మన ఎముకలే. బలమైన ఎముకలు మనల్ని ఎక్కువ కాలం చురుగ్గా ఆరోగ్యంగా ఉంచుతాయి.. కానీ నేటి బిజీ జీవితం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, తప్పుడు అలవాట్ల కారణంగా, ఎముకలు మరింత బలహీనంగా మారుతున్నాయి. అది పెరిగే వరకు మనం సమస్యను విస్మరిస్తాము. అటువంటి పరిస్థితిలో, ఎముక బలహీనతను గుర్తించడం %-% తప్పులను నివారించడం చాలా ముఖ్యం.. ఎముకలు బలహీనపడటానికి గల కారణాలు ఏమిటి..? దాని లక్షణాలు ఏమిటి..? నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకుందాం. ఎముకలు బలహీనపడటానికి అనేక కారణాలు ఉండవచ్చుంటున్నారు ఆరోగ్య నిపుణులు..

### ఎముకలు బలహీనంగా మారడానికి కారణాలేమిటి

సర్వోదయ ఆసుపత్రిలోని ఆర్థోపెడిక్ విభాగానికి చెందిన డాక్టర్ ఆంచల్ ఉప్పల్ మాట్లాడుతూ.. చాలా మందికి ఆరోగ్యం.. ఇతర అంశాల గురించి తెలుసు.. కానీ ఎముకల గురించి అంతగా పట్టించుకోరు.. చిన్న చిన్న తప్పుల వల్ల ఎముకలు బలహీనపడటం ప్రారంభిస్తాయి. ఎముకలు, కీళ్లలో నిరంతరం నొప్పి ఉంటే, అది అనేక సమస్యలకు సంకేతం కావచ్చు. కాల్షియం విటమిన్ డి లోపం ఎముకలను బలోపేతం చేయడానికి ముఖ్యమైన పోషకాలు కాల్షియం, విటమిన్ డి. మీ ఆహారంలో పాలు, పెరుగు, జున్ను, ఆకుపచ్చ కూరగాయలు, బాదం వంటి ఆహారాలు లేకపోతే, మీ ఎముకలు క్రమంగా బలహీనపడటం ప్రారంభిస్తాయి. సూర్యరశ్మి లేకపోవడం వల్ల విటమిన్ డి లోపం సంభవిస్తుంది. దీని కారణంగా శరీరం కాల్షియంను సరిగ్గా గ్రహించలేకపోతుంది. జంక్ ఫుడ్ కూల్ డ్రింక్స్ ఎక్కువగా తీసుకోవడం ఈ రోజుల్లో పిల్లలు, పెద్దలలో జంక్ ఫుడ్ పట్ల క్రేజ్ బాగా పెరిగింది. శీతల పానీయాలలో ఫాస్పోరిక్ ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో కాల్షియం లోపానికి కారణమవుతుంది. దీనితో పాటు, అధిక ఉప్పు, ప్రాసెస్ చేసిన ఆహారం కూడా ఎముకలకు శత్రువులుగా మారుతాయి. శారీరక శ్రమ లేకపోవడం ఢిల్లీలోని ఆర్ఎంఎల్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగానికి చెందిన డాక్టర్ పులీన్ కుమార్ వివరిస్తూ.. రోజంతా కూర్చునే లేదా చాలా తక్కువగా కదిలే వ్యక్తుల ఎముకలు ప్రభావితమవుతాయి. వ్యాయామం చేయడం లేదా నడవడం ద్వారా ఎముకలు బలంగా మారుతాయి. ముఖ్యంగా వెయిట్ లిఫ్టింగ్ వ్యాయామాలు ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. సోమరి జీవితాన్ని గడిపే వ్యక్తులకు ఆస్టియోపోరోసిస్ (ఎముకలు బలహీనపడటం) ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ధూమపానం మద్యపాన వ్యసనం ధూమపానం మద్యం సేవించడం ఊపిరితిత్తులు, కాలేయానికి మాత్రమే కాకుండా, ఎముకలకు కూడా ప్రమాదకరం. ధూమపానం ఎముక కణాలను బలహీనపరుస్తుంది. ఎముక సాంద్రతను తగ్గిస్తుంది. మరోవైపు,



మద్యం శరీరంలోని పోషకాల శోషణను ప్రభావితం చేస్తుంది. వయస్సు హార్మోన్లలో మార్పులు స్త్రీలలో రుతువిరతి తర్వాత ఎముక బలహీనత ఒక సాధారణ సమస్య. వయస్సు పెరిగే కొద్దీ శరీరంలో హార్మోన్ల మార్పులు సంభవిస్తాయి. దీని వలన ఎముకల సాంద్రత తగ్గుతుంది. పురుషులలో కూడా, వయస్సు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనపడటం ప్రారంభమవుతుంది. ఎముకలు బలహీనపడటం లక్షణాలు ఏమిటి ఎటువంటి కారణం లేకుండా కీళ్లలో నొప్పి, వీపు లేదా నడుములో నిరంతరం నొప్పి, ఎత్తు క్రమంగా తగ్గడం, చిన్న గాయాలలో కూడా ఎముకలు విరగడం, త్వరగా అలసిపోయినట్లు అనిపించడం, శరీరం వంగిపోయినట్లు అనిపించడం వంటివి ఉంటాయని డాక్టర్ ఆంచల్ ఉప్పల్ తెలిపారు.. ఎముకలను బలోపేతం చేయడానికి మార్గాలు ప్రతిరోజూ కనీసం 15-20 నిమిషాలు ఎండలో కూర్చోండి. కాల్షియం విటమిన్ డి అధికంగా ఉండే ఆహారాన్ని తినండి రోజులో కొద్దిసేపు నడవండి లేదా తేలికపాటి వ్యాయామం చేయండి. ధూమపానం మద్యం నుండి దూరంగా ఉండండి మీ వైద్యుడు సూచించిన విధంగా ఎముక సాంద్రత పరీక్షలను క్రమానుగతంగా చేయించుకోండి.

# నల్లగా ఉన్నాయని తీసిపారేయకండి..
# సర్వరోగ నివారిణి.. లాభాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు..



ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పిప్పళ్లను సూపర్ ఫుడ్‌గా పేర్కొంటారు.. ఆయుర్వేదంలో పిప్పళ్లను అనేక రోగాలకు దివ్యౌషధంగా ఉపయోగిస్తుంటారు. అస్తమా, బ్రోన్కైటిస్, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారిపై పిప్పలి అద్భుతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కఫం, శ్లేష్మాన్ని తొలగించడంలో సహాయపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వంటగదిలో మన ఆరోగ్యానికి సంబంధించిన అనేక ఔషధ సుగంధ ద్రవ్యాలు దాగి ఉన్నాయి.. అలాంటి ఒక ఔషధ నిధి పిప్పలి (పిప్పళ్ళు).. ఇది ఎన్నో ఆరోగ్య సమస్యలను నివారించడంలో ప్రయోజనకరంగా ఉండే అద్భుతమైన ఆయుర్వేద ఔషధం అని నిపుణులు చెబుతున్నారు. పిప్పలి.. దీన్ని మనం తెలుగులో పిప్పళ్లు అని కూడా పిలుస్తాం.. ఇంకా పిప్పళ్లుని ఆంగ్లంలో లాంగ్ పెప్పర్ అంటారు.. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పిప్పళ్లను సూపర్ ఫుడ్‌గా పేర్కొంటారు.. ఆయుర్వేదంలో పిప్పళ్లను అనేక రోగాలకు దివ్యౌషధంగా ఉపయోగిస్తుంటారు. అస్తమా, బ్రోన్కైటిస్, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారిపై పిప్పలి అద్భుతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కఫం, శ్లేష్మాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. దీనికి శోథ నిరోధక లక్షణాలు ఉన్నందున, ఇది నొప్పి నివారిణిగా పనిచేస్తుంది.. కీళ్ల నొప్పులు, వాపులను తగ్గించడంలో సహాయపడుతుంది. పిప్పళ్లను చరక సంహితలో ఒక ముఖ్యమైన ఔషధంగా వర్ణించారు.. దీనిని అనేక వ్యాధులలో ఉపయోగిస్తారు.

### పిప్పలి ప్రయోజనాలు

పిప్పళ్లు దగ్గు, శ్వాసకోశ వ్యాధులు, జీర్ణ సంబంధిత సమస్యలకు ముఖ్యంగా ప్రయోజనకరంగా ఉంటాయి.. సుశ్రుత సంహితలో, దీనిని దహన్ ఉపకర్ణ అని పిలుస్తారు.. అంటే చర్మ సంబంధిత సమస్యలను తగ్గించడంలో సహాయపడే ఔషధం. వాస్తవానికి, ఇది రక్తాన్ని శుభ్రపరుస్తుంది.. మొటిమలు, మొటిమలు, దురద వంటి సమస్యలను తొలగిస్తుంది.

### సుగంధ ద్రవ్యంగా ఉపయోగిస్తారు

ఆయుర్వేదం ప్రకారం.. పిప్పళ్లు.. పైపెరేసి కుటుంబానికి చెందిన పుష్పించే తీగ, దీని పండ్ల కోసం పెంచుతారు. దీనిని సాధారణంగా ఎండబెట్టి సుగంధ ద్రవ్యంగా ఉపయోగిస్తారు. పొడవాటి మిరియాలు దాని దగ్గరి బంధువు పైపర్ నిగ్రమ్ కంటే రుచిగా ఉంటాయి.. కానీ తియ్యగా.. తక్కువ ఘాటుగా ఉంటాయి.. ఇది మనకు నలుపు, ఆకుపచ్చ, తెలుపు మిరియాలను ఇస్తుంది. ఇది జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది.. దాని శోథ నిరోధక లక్షణాల కారణంగా మంటను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.

### గర్భిణీ స్త్రీలు దీనిని నివారించాలి..

దీనిని రోగనిరోధక శక్తిని పెంచేది అని కూడా అంటారు. ఇది జీర్ణవ్యవస్థ, శ్వాసకోశ వ్యవస్థను నియంత్రణలో ఉంచుతుంది. దీని స్వభావం వేడిగా ఉంటుంది.. అందుకే గర్భిణీ స్త్రీలు దీనిని నివారించాలని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.. ఆయుర్వేదం ప్రకారం, పిప్పలి ఉబ్బసం, బ్రోన్కైటిస్, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారిపై విపరీతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కఫం శ్లేష్మం తొలగించడంలో సహాయపడుతుంది.

### ఎలా తినాలి?

పిప్పలి జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఇది మూత్రపిండాల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకుంటుంది.. మూత్ర వ్యాధులను కూడా నయం చేస్తుంది. సాధారణంగా, దీనిని చాలా వంటకాల్లో ఉపయోగిస్తారు. 1/4 నుంచి 1/2 టీస్పూన్ తేనె లేదా వేడి నీటితో తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది.. అయితే.. దగ్గు జలుబు సమయంలో మింగడంలో ఇబ్బంది ఉంటే, నీటిలో వేసి మరిగించి త్రాగడం కూడా ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతారు. ఇది కూడా సాధ్యం కాకపోతే, వైద్యుడి సలహా మేరకు, మీరు దానిని క్యాప్సూల్ టాబ్లెట్ రూపంలో ఉపయోగించవచ్చు.

# చేప గుడ్లు తింటున్నారా..?
# అయితే, మీ శరీరంలో జరిగేది ఇదే..!



నాన్ వెజ్ ప్రియులు చికెన్, మటన్‌తో పాటు చేపలు కూడా ఎక్కువగా తింటూ ఉంటారు. అలాగే, చేపలతో పాటు వాటి గుడ్లను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. కానీ, చేప గుడ్లను తరచూ తినటం వల్ల శరీరంలో కలిగే మార్పులు, ఆరోగ్య ప్రయోజనాలేంటో ఎప్పుడైనా ఆలోచించారా..? పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ చేప గుడ్లలో ప్రధానంగా మెగ్నీషియం, ఫాస్ఫరస్, విటమిన్ డి, కాల్షియం ఉంటాయి. చేప గుడ్లు తినే అలవాటు కూడా చాలామందిలో ఉంటుంది. ఈ గుడ్లలో పోషకాలు ఉంటాయి. పొటాషియం కలిగి ఉంటుంది. ఇది రక్తపోటును తగ్గిస్తుంది. అయితే లోబీపీతో బాధపడేవారు తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. అలాగే, గుండె ఆరోగ్యానికి కూడా చేప గుడ్లు ఎంతో ప్రయోజనకరం అంటున్నారు నిపుణులు. తరచూ చేప గుడ్లు తినటం వల్ల గుండె ప్రమాదాలు దరి చేరకుండా తప్పిస్తాయి. ఇందులో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్స్ మెదడు పనితీరును మెరుగు చేస్తుంది. అంతేకాదు చేప గుడ్ల వల్ల కంటి ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఇవి కొన్ని రకాల క్యాన్సర్లకు వ్యతిరేకంగా పోరాడుతాయి. చేప గుడ్లలోశరీరానికి అవసరమైన న్యూట్రిషన్లు, బి 12, డి, ఎ తదితర విటమిన్లు, మినరల్స్, ఒమేగా ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. మతిమరపు సమస్య ఉన్నవారు, అల్జీమర్స్ పేషెంట్లు కూడా క్రమం తప్పకుండా చేప గుడ్లను తినటం వల్ల మంచి ఫలితం ఉంటుంది. చేప గుడ్లలో లభించే విటమిన్ ఏ కంటి చూపు మెరుగుపరచడంలో సాయపడుతుంది. చేపలు, వాటి గుడ్లు తినటం వల్ల రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పెరిగి రక్తం శుద్ధి చేస్తుంది. రక్తహీనతతో బాధపడే వారికి చేపగుడ్లు బెస్ట్ ఆప్షన్ అంటున్నారు నిపుణులు. రెగ్యులర్‌గా చేప గుడ్లు తింటే బీపీ సమస్య తగ్గుతుంది. చేప గుడ్లలో ఉండే విటమిన్ డి తో ఎముకలు, దంతాలను దృఢంగా మారతాయి. చేప గుడ్లు చర్మ ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. వీటితో చర్మానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. వృద్ధాప్యాన్ని దూరం చేస్తుంది. శరీరానికి అవసరమైన పాళ్లలో అయోడిన్ ఉంటుంది. హర్మోన్ బ్యాలెన్స్‌కి, జీర్ణక్రియకు ఇది ఉపయోగపడుతుంది. కండరాల ఎదుగుదలకు చేపగుడ్లు ఉపయోగపడతాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది ఈ కూరగాయ బెస్ట్ ఇమ్యూనిటీ బూస్టర్.. తరచూ తింటే ఇలాంటి సమస్యలన్నీ తరచూ కలలో పాములు కనిపిస్తున్నాయా..? ఏం జరుగుతుందో తెలిస్తే.. తమషా కాదు..! సర్వ రోగాలకు దివ్యౌషధం ఈ ఆకు.. ప్రయోజనాలు తెలిస్తే.. మరో హనీమూన్ జంట మిస్సింగ్..13 రోజులైనా దొరకని ఆచూకీ.ఏం జరిగిందంటే ఆరోగ్య నిపుణులు, ఇతర అధ్యాయనాల ద్వారా అందిన సమాచారం మేరకు ఈ వివరాలు అందిస్తున్నాం.. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఏదైనా సందేహాలు,సమస్యలు ఉన్నా వైద్యులను సంప్రదించడమే మంచిదని గమనించగలరు.

# రాత్రిపూట 'డార్క్ చాక్లెట్' తింటే మంచిదేనా

## అధ్యయనాలు ఏం చెప్తున్నాయంటే!
## డార్క్ చాక్లెట్‌తో ఆరోగ్య ప్రయోజనాలు
## రాత్రిపూట తినడం మంచిదా, కాదా?



చాక్లెట్లను చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ చాలా ఇష్టంగా తింటారు. అన్ని రకాల చాక్లెట్స్‌తో పోలిస్తే, డార్క్ చాక్లెట్ వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. వీటి వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడటం, మధుమేహం నియంత్రణ, రక్తపోటు తగ్గడం, మెదడు పనితీరు మెరుగుపడటం, ఒత్తిడి తగ్గడం వంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొంటున్నారు.ఇది చర్మ సంరక్షణకు కూడా సహాయపడుతుందని నిపుణులు తెలియజేస్తున్నారు. ఇందులో ఫ్లేవనాయిడ్లు శరీర కణాలను ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షించి, అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయని వివరిస్తున్నారు. మరోవైపు వీటి వల్ల ఆరోగ్య ప్రయోజనాలతో పాటు నష్టాలు కూడా ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**యాంటీఆక్సిడెంట్లు :** డార్క్ చాక్లెట్ ఫ్లేవనాయిడ్లు అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇవి వాపు, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుందని అంటున్నారు. అంతేకాకుండా రాత్రిపూట శరీర కణాల పునరుద్ధరణకు తోడ్పడతాయని వివరిస్తున్నారు. డార్క్ చాక్లెట్ అలసటను తగ్గించడంలో సహాయపడతాయని, మెదడు ఆరోగ్యం, జీవన నాణ్యతలో మెరుగుదలకు దారితీస్తుందని నడుస్తున్నప్పుడు కాళ్లలో నొప్పి - అయితే మీలో 'ఆ సమస్య' ఉండొచ్చంటున్న వైద్యులు!

**మెరుగైన మానసిక స్థితి :** డార్క్ చాక్లెట్ 'ఫీల్-గుడ్' రసాయనాలైన సెరోటోనిన్, ఎండార్ఫిన్ల ఉత్పత్తిని ప్రేరేపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇవి మెదడును ప్రశాంతంగా ఉండటానికి సహాయపడుతుందని అంటున్నారు. అంతేకాకుండా ఇందులో ఉండే పాలీఫెనాల్స్ అనేవి కార్టిసాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయని, దీంతో ఒత్తిడి తగ్గి ప్రశాంతంగా ఉండొచ్చని పేర్కొంటున్నారు.

**నిద్రకు భంగం :** డార్క్ చాక్లెట్‌లో సహజంగా కెఫిన్, థియోబ్రోమిన్ అనే ఉద్దీపనలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కెఫిన్‌కు సున్నితత్వం ఉన్నవారు పడుకునే ముందు ఇవి తింటే ఆలస్యంగా నిద్ర పట్టడం లేదా నిద్ర నాణ్యత తగ్గే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. అందుకే డార్క్ చాక్లెట్‌ను అతిగా తినకుండా దీని ప్రయోజనాలను ఆస్వాదించడానికి మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

**జీర్ణ సమస్యలు :** కొంతమందికి కడుపులో యాసిడ్ రిఫ్లక్స్ లేదా గుండెల్లో మంటను ప్రేరేపించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా నిద్ర పోవడానికి ముందు ఇవి తింటే ఇలాంటి సమస్యలు రావొచ్చని హెచ్చరిస్తున్నారు. చాక్లెట్‌ను భోజనం తర్వాత తీసుకోవడం వల్ల అన్నవాహిక సమస్యలున్న రోగుల్లో యాసిడ్ ఎక్స్‌పోజర్ గణనీయంగా పెరిగిందని అధ్యయనం పేర్కొంది.

**తీపి తినాలనే కోరిక :** డార్క్ చాక్లెట్‌లో మిల్క్ చాక్లెట్ కంటే తక్కువ చక్కెర ఉన్నప్పటికీ, అది తీపి కోరికలను ప్రేరేపిస్తుందని నిపుణులు వివరిస్తున్నారు. దీన్ని రాత్రి సమయంలో అధికంగా తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు, బరువు పెరగడానికి దారి తీస్తాయని చెబుతున్నారు. ఉదయం లేదా సాయంత్రం/రాత్రి చాక్లెట్ తినడం వల్ల శక్తి సమతుల్యత భిన్నంగా ప్రభావితమవుతుంది. శక్తి తీసుకోవడంలో మార్పులు, ఉపరితల ఆక్సీకరణ, మైక్రోబయోటా, సిర్కాడియన్-సంబంధిత వేరియబుల్స్ కారణంగా శరీర బరువుపై ప్రభావం చూపుతుందని ప్రచురించింది.రాత్రిపూట డార్క్ చాక్లెట్ తినాలనుకుంటే తక్కువ మొత్తంలో, నిద్రవేళకు కనీసం 1-2 గంటల ముందు తినడం మంచిదని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో 70 శాతం అంతకంటే ఎక్కువ కోకో కంటెంట్ ఉన్న డార్క్ చాక్లెట్‌ను మితంగా తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. ఎందుకంటే ఇందులో ఆరోగ్యకరమైన ఫ్లేవనాయిడ్లు ఎక్కువగా ఉండి, చక్కెర తక్కువగా ఉంటుందని తెలియజేస్తున్నారు. అంతేకాకుండా, నిద్ర భంగం కలగకుండా ప్రశాంతత, మానసిక స్థితిని పెంచే ప్రయోజనాలను ఆస్వాదించవచ్చని సలహా ఇస్తున్నారు. ఒకవేళ మీకు నిద్ర సమస్యలు లేదా కెఫిన్ సున్నితత్వం ఉంటే, రాత్రిపూట డార్క్ చాక్లెట్ తినకపోవడమే మంచిదని సిఫార్సు చేస్తున్నారు.

Crime News ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

# అమెజాన్, స్విగ్గీ, ఇన్‌స్టామార్ట్, బిగ్‌బాస్కెట్‌ల ఆహార లైసెన్సులు రద్దు.. షాకిచ్చిన కర్ణాటక ప్రభుత్వం

ఆన్‌లైన్ కిరాణా, ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఉదంతం కర్ణాటకలో వెలుగుచూసింది. అత్యంత విషపూరితమైన ఉమ్మెత్త (దతూరా) పండ్లు, విత్తనాలను తినదగిన ఆహార పదార్థాలుగా ఆన్‌లైన్‌లో విక్రయిస్తున్నట్లు తేలడంతో కర్ణాటక ఆహార భద్రత, ఔషధ పరిపాలన విభాగం తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ఈ ఉల్లంఘనకు నిరసనగా ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజాలైన అమెజాన్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్, బిగ్‌బాస్కెట్‌ల ఆహార లైసెన్సులు, రిజిస్ట్రేషన్లను తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు రద్దు చేస్తూ శాఖ సంచలన నిర్ణయం తీసుకుంది. ఆహార భద్రతాధికారులు జరిపిన సమగ్ర దర్యాప్తులో షాకింగ్ విషయాలు బయటపడ్డాయి. ఉమ్మెత్త పండ్లు, విత్తనాలను విక్రేతలు ఎఫ్ఎస్ఎస్ఏఐ రిజిస్ట్రేషన్, లైసెన్స్ నంబర్లను ఉపయోగించి మరీ ప్యాక్ చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. గిడ్డంగుల్లో (వేర్‌హౌస్‌లు) వీటిని నిల్వ ఉంచి, వివిధ ఈ-కామర్స్ యాప్‌ల ద్వారా వినియోగదారులకు నేరుగా డెలివరీ చేస్తున్నారు. ఉమ్మెత్త తీవ్ర విషపూరిత స్వభావాన్ని కలిగి ఉంటుందని, దీనిని మానవ వినియోగానికి లేదా ఆహారంగా అమ్మడం ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పు కలిగిస్తుందని అధికారులు హెచ్చరించారు. ఈ విషయమై ఆగస్టు 24న నిర్వహించిన విచారణకు సంబంధిత సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. అయితే ఈ విచారణలో అమెజాన్ నోటీసుకు ఎలాంటి సమాధానం ఇవ్వకపోగా, తదుపరి వివరాల సమర్పణకు స్విగ్గీ సమయం కోరింది. బిగ్‌బాస్కెట్ స్పందిస్తూ తాము ఉమ్మెత్త విక్రయాలను నిలిపివేశామని, ప్యాకేజింగ్‌పై "మానవ వినియోగానికి కాదు" అని రాస్తామని తెలిపింది. అయితే ఈ కంపెనీల సమాధానాలపై ఆహార భద్రతా విభాగం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఉమ్మెత్త ప్రమాదకరమైన విషం కాబట్టి కేవలం లేబుల్ మార్చడం లేదా విక్రయాలు ఆపామని చెప్పడం సరిపోదని తేల్చిచెప్పింది. ~~శ్రీంశీ =ఝు మార్కెట్లో దుమ్మురేపిన అమెజాన్.. రూ.35 వేల కోట్లు దాటిన ఆదాయం.. భారీగా తగ్గిన నష్టాలు..






దీంతో అమెజాన్, స్విగ్గీ, బిగ్‌బాస్కెట్ ప్లాట్‌ఫారమ్‌లతో పాటు వీటికి ఉమ్మెత్త విక్రయించిన సప్లయర్లు, విక్రేతలపై కూడా చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఆహార భద్రత, ప్రమాణాల చట్టం కింద వారందరి లైసెన్సులను నిలిపివేశారు. తమ ప్లాట్‌ఫారమ్‌లలో ఉమ్మెత్త ఉత్పత్తుల జాబితాలు, ప్రకటనలను తక్షణమే తొలగించాలని, ఇకపై ఏ రూపంలోనూ వీటికి ప్రచారం కల్పించకూడదని ప్రభుత్వం కఠిన ఆదేశాలు జారీ చేసింది. ఆన్‌లైన్ ద్వారా సరఫరా చేసిన విక్రేతల గొలుసుకట్టు జాలాన్ని పర్యవేక్షిస్తూ తనిఖీలు తీవ్రతరం చేశారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# ఇన్ స్టాగ్రామ్ మీమ్స్ చేస్తూ రూ.కోటి సంపాదించిన యువకుడు

ఈ రోజుల్లో డబ్బులు సంపాదించడం చాలా కష్టమనుకుంటారు. కానీ ఈ రోజుల్లో సంపాదించడం సింపుల్ అని ఓ యువకుడు చెబుతున్నాడు. పట్టుమని 25 ఏళ్లు లేవు కాని అతను కోట్లు సంపాదించాడు. ఆతను చేసే పని ఇన్‌స్టాగ్రామ్ మీమ్ పేజీలు మెయింటేన్ చేయడం. అతను ఇన్ స్టాగ్రామ్ పేజీలో భారీగా సంపాదించాడు. ఏకంగా కోటీ అరవై లక్షల రూపాయలు సంపదించినట్లు చెబుతున్నాడు. టైర్-2 సిటీ నుంచి వచ్చి సోషల్ మీడియా మేజిక్‌తో కోట్లకు పడగలెత్తిన ఈ క్రేజీ స్టోరీ ఇప్పుడు రెడిట్ వేదికగా దేశవ్యాప్తంగా వైరల్ అవుతోంది. ఆ కుర్రాడు 18 ఏళ్ల వయసులో ఫ్రీలాన్సింగ్‌తో నా జర్నీ స్టార్ట్ చేశాడు. ఆ తర్వాత ఇన్‌స్టాగ్రామ్‌లో మీమ్ పేజీలు, డిజిటల్ మీడియా బిజినెస్‌ను నడిపి కోట్ల రూపాయలు సంపాదించాడు. అయితే తన వద్ద ఉన్న డబ్బులు ఏం చేయాలని అతను సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడు. తన వద్ద దగ్గర ఇప్పుడు రూ.85 లక్షల ఇండియన్ ఈక్విటీలు, రూ.7.5 లక్షల అమెరికన్ స్టాక్స్, రూ.5 లక్షల మ్యూచువల్ ఫండ్స్ ఉన్నాయని పేర్కొన్నాడు. అలాగే గోల్డ్ బాండ్స్, గోల్డ్ ఈటీఎఫ్‌ల రూపంలో రూ. 7 లక్షలు, రియల్ ఎస్టేట్‌లో రూ.15 లక్షలు, క్రిప్టోలో రూ.3 లక్షలు పెట్టుబడి పెట్టానని వివరించాడు. ఇవన్నీ పోను తన వద్ద రూ.45 లక్షలు తన బ్యాంకు ఖాతాలో క్యాష్ రూపంలో ఉన్నట్లు వివరించాడు. డబ్బు సంపాదన విషయం కాదని.. ఆ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెట్టాలనేది సమస్యగా ఉందన్నాడు.గుడ్ న్యూస్.. గోల్డ్ ఈటీఎఫ్ లపై ఆంక్షలు ఎత్తేసిన పలు మ్యూచువల్ ఫండ్లు. ఏప్రిల్ నుంచి బ్యాంకు అకౌంట్‌లో పడి ఉన్న ఆ రూ.40-45 లక్షలను ఎక్కడ ఇన్వెస్ట్ చేయాలో తనకు అస్సలు అర్థం కావడం లేదని చెప్పాడు. తన బిజినెస్ ఆదాయం ఎప్పుడూ ఒకేలా ఉండదు, హెచ్చుతగ్గులు సహజం. పైగా తన దగ్గర సరైన హెల్త్ ఇన్సూరెన్స్ కూడా లేదని. టర్మ్ ఇన్సూరెన్స్ కేవలం రూ. 50 లక్షలే ఉందని పేర్కొన్నాడు. భవిష్యత్తులో తొందరగా రిటైర్ అయ్యేలా 'ఫైర్' గోల్ రీచ్ అవ్వాలని ఉందని.. మీరే తన ప్లేస్‌లో ఉంటే.. ఈ క్యాష్‌ను ఎలా రొటేట్ చేస్తారు అంటూ నెటిజన్లను సలహాల అడిగాడు ఆ కుర్రాడు. ఆ యువకుడి పోస్ట్ పై నెటిజన్లు స్పందిస్తున్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకోవాలని సూచించారు. రూ.10 నుంచి రూ.15 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకోవాలని సూచిస్తున్నారు. అలాగే టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకోవాలని సూచిస్తున్నారు. రూ.2 కోట్ల విలువైన టర్మ్ ఇన్సూరెన్స్ కొనుగోలు చేయాలని సూచించారు.



అలాగే కుటుంబం మొత్తానికి కూడా హెల్త్ తీసుకుంటే బెటరని కామెంట్ చేస్తున్నారు. చిన్న వయస్సులో భారీగా సంపాదించారని ప్రశంసిస్తున్నారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# ఆట కాసేపట్లో ముగుస్తుందనగా రెండు వికెట్లు తీసి లంకను దెబ్బకొట్టిన భారత్

**ధ్రువ్ జురెల్ అజేయ సెంచరీతో చెలరేగిన వేళ**

**రిషభ్ పంత్ దూకుడైన అర్ధశతకంతో మెరుపులు**

**503 పరుగుల వద్ద తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసిన భారత్**

**రెండో రోజు ఆట ముగిసేసరికి 8/2 స్కోరుతో శ్రీలంక కష్టాల్లో**

**495 పరుగుల భారీ ఆధిక్యంలో నిలిచిన టీమిండియా**

కొలంబోలోని సింహాలీస్ స్పోర్ట్స్ క్లబ్ మైదానంలో శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్టులో భారత్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. వికెట్ కీపర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ (115 నాటౌట్) అద్భుత శతకంతో కదంతొక్కగా, రిషభ్ పంత్ (63) తనదైన శైలిలో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో భారత్ తమ తొలి ఇన్నింగ్స్‌ను 503/9 పరుగుల భారీ స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. అనంతరం, వెలుతురు మందగించిన పరిస్థితుల్లో బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంకను భారత బౌలర్లు దెబ్బకొట్టారు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి లంక కేవలం మూడు ఓవర్లలో 8 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ప్రస్తుతం భారత్ కంటే 495 పరుగులు వెనుకబడి ఉంది.అంతకుముందు, రెండో రోజు ఆట ప్రారంభించిన భారత్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. అరంగేట్ర ఆటగాడు సారాంశ్ జైన్‌ను లంక పేసర్ అసిత్ ఫెర్నాండో తన పదునైన బౌన్సర్‌తో బోల్తా కొట్టించాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన రిషభ్ పంత్, నిలకడగా ఆడుతున్న జురెల్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. తొలి రోజు




గాయం కారణంగా రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగిన పంత్.. తిరిగొచ్చాక లంక బౌలర్ల షార్ట్ బాల్ వ్యూహాన్ని సమర్థంగా ఎదుర్కొన్నాడు. తనదైన విధ్వంసక శైలిలో ఆడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ క్రమంలో లహిరు కుమార బౌలింగ్‌లో అతను కొట్టిన ఒక భారీ సిక్సర్ స్టేడియం పైకప్పును దాటి, సోలార్ ప్యానెల్‌ను ధ్వంసం చేసింది. దీంతో బంతిని మార్చాల్సి వచ్చింది.పంత్ దూకుడుకు జురెల్ నిలకడ తోడవడంతో భారత్ లంచ్ సమయానికి పటిష్ఠ స్థితిలో నిలిచింది. పంత్ 21వ టెస్టు హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా, జురెల్ తన మూడో అర్ధశతకాన్ని నమోదు చేశాడు. అయితే, లంచ్ విరామం తర్వాత తొలి బంతికే పంత్ అవుటయ్యాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన మానవ్ సుతార్‌తో కలిసి జురెల్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు.వర్షం కారణంగా సుమారు రెండు గంటల పాటు ఆట నిలిచిపోయినప్పటికీ, జురెల్ ఏకాగ్రత కోల్పోలేదు. ఆట పునఃప్రారంభమైన తర్వాత ఫెర్నాండో బౌలింగ్‌లో అద్భుతమైన డ్రైవ్‌తో పరుగు పూర్తి చేసి తన రెండో టెస్టు సెంచరీని అందుకున్నాడు. శ్రీలంక గడ్డపై అతనికి ఇదే తొలి శతకం. సెంచరీ పూర్తి కాగానే అతను తన చేతిపై ఉన్న 'జై జవాన్, జై కిసాన్' అనే టాటూను ప్రదర్శిస్తూ సంబరాలు చేసుకున్నాడు. ఆ తర్వాత మరింత దూకుడుగా ఆడి జట్టు స్కోరును 500 పరుగులు దాటించాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ వెంటనే ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసి లంక బ్యాటర్లను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు.వెలుతురు మందగిస్తున్న క్లిష్ట సమయంలో బ్యాటింగ్ ప్రారంభించిన శ్రీలంకను భారత బౌలర్లు వెంటనే దెబ్బకొట్టారు. ప్రసిద్ధ్ కృష్ణ తన రెండో బంతికే లహిరు ఉదార (1)ను పెవిలియన్‌కు పంపాడు. ఆ తర్వాత చివరి ఓవర్ చివరి బంతికి మానవ్ సుతార్.. నైట్ వాచ్‌మెన్ ప్రభాత్ జయసూర్యను ఎల్బీడబ్ల్యూగా వెనక్కు పంపాడు. దీంతో అంపైర్లు వెలుతురు లేమి కారణంగా రెండో రోజు ఆటను నిలిపివేశారు. ఈ మ్యాచ్‌లో భారత్ పూర్తి పట్టు సాధించి విజయానికి బలమైన పునాది వేసుకుంది.

**సంక్షిప్త స్కోర్లు :**

భారత్ తొలి ఇన్నింగ్స్: 503/9 డిక్లేర్డ్ (దేవదత్ పడిక్కల్ 117, ధ్రువ్ జురెల్ 115లి; అసిత్ ఫెర్నాండో 4/106)

శ్రీలంక తొలి ఇన్నింగ్స్: 8/2 (ప్రసిద్ధ్ కృష్ణ 1/1, మానవ్ సుతార్ 1/6)

# హార్ముజ్ జలసంధి నుంచి ఒక్క చుక్క కూడా ఎగుమతి కాదు..

**అమెరికాకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన ఇరాన్**

ప్రపంచవ్యాప్తంగా ప్రయాణించే మొత్తం ముడి చమురులో ఐదో వంతుకు వేదికైన వ్యూహాత్మక హార్ముజ్ జలసంధి వేదికగా అమెరికా-ఇరాన్ సంక్షోభం తీవ్ర రూపాన్ని దాల్చింది. హార్ముజ్ జలసంధిని అమెరికా భూభాగంగా పదేపదే ప్రకటించుకుంటున్న యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాదనలపై ఇరాన్ తీవ్రంగా స్పందించింది. ఇరాన్‌పై అమెరికా సాగిస్తున్న ఆర్థిక దిగ్బంధనం కొనసాగితే హార్ముజ్ జలసంధి నుంచి లేదా పర్షియన్ గల్ఫ్‌లోని ఏ ఇతర ప్రాంతం నుంచైనా ఒక్క చుక్క చమురును కూడా ఎగుమతి కాకుండా అడ్డుకుని ఆర్థిక యుద్ధం ప్రకటిస్తామని టెహ్రాన్ సోమవారం స్పష్టం చేసింది. ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటరీ, తీవ్రవాద ధోరణి కలిగిన నాయకుడు మొహ్సెన్ రెజాయీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ ద్వారా పశ్చిమ దేశాలకు ఘాటు హెచ్చరికలు జారీ చేశారు. ఐదు నెలలకు పైగా ఇరాన్‌పై అమెరికా సాగిస్తున్న సైనిక, ఆర్థిక ఒత్తిళ్లకు ఇతర దేశాలేవీ మద్దతు ఇవ్వకూడదని కోరారు. ఇరాన్ ప్రజలపై వాషింగ్టన్ సాగిస్తున్న వినాశకర విధానాలకు ఏ దేశమైనా సహకరిస్తే, ఆ చర్యను తమపై నేరుగా యుద్ధ ప్రకటనగానే పరిగణిస్తామని హెచ్చరించారు. ~~శ్రీంశీ =ఝు ప్రపంచ దేశాలకు ట్రంప్ తీవ్ర హెచ్చరిక.. ఇరాన్‌ని భూస్థాపితం చేస్తాం.. ఎవరూ సాయం చేయొద్దంటూ.. గత ఫిబ్రవరి 28న ఇరు దేశాల మధ్య ఘర్షణలు ప్రారంభమైనప్పటి నుంచి హార్ముజ్ జలమార్గం దిగ్బంధంలోనే ఉంది. దీనివల్ల ప్రపంచ సరఫరా గొలుసుకు తీవ్ర విఘాతం కలిగి, అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు మండుతున్నాయి. ఈ ఒత్తిడి వల్లే ట్రంప్ యంత్రాంగంపై మిత్రదేశాల నుంచి నిరసనలు వ్యక్తమవుతున్నాయి. హార్ముజ్ ద్వారా రాకపోకలను పునరుద్ధరిస్తే ఇరాన్‌పై శత్రుత్వాన్ని విరమించు కోవడానికి అమెరికా సిద్ధంగా ఉందని నివేదికలు పేర్కొంటు న్నప్పటికీ.. జలసంధిపై తమదే సంపూర్ణ ఆధిపత్యమని ట్రంప్ పునరుద్ఘాటిస్తున్నారు. ~~శ్రీంశీ =ఝు ఇరాన్ యుద్ధంపై ట్రంప్




కీలక ప్రకటన.. వార్ ముగించేద్దాం అంటూ టెహ్రాన్ సంచలన వ్యాఖ్యలు.. మరోవైపు నౌకల సురక్షిత ప్రయాణం, నిర్వహణ రుసుముల వసూలుపై ఇరాన్, ఒమన్ దేశాలు ఒక ప్రాథమిక ఒప్పందానికి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఒమన్ అడ్డుపడితే ఆ దేశంపై బాంబుల వర్షం కురిపిస్తామని ట్రంప్ ఇటీవల ఫాక్స్ న్యూస్ ఇంటర్వ్యూలో బెదిరించినప్పటికీ.. ఒమన్ దీనిపై ఇంకా ఎలాంటి రాతపూర్వక వివరణ ఇవ్వలేదు. గత 48 గంటల్లో హార్ముజ్ జలసంధిలో సైనిక దాడులు నమోదు కాలేదని నివేదికలు చెబుతున్నప్పటికీ.. ఇరాన్ ఓడరేవుల దిగ్బంధం కారణంగా సుమారు 70 వాణిజ్య నౌకలను అమెరికా సైన్యం దారి మళ్లించడం ఉద్రిక్తతలకు అద్దం పడుతోంది.ఇరాన్ యుద్ధంపై ట్రంప్ కీలక ప్రకటన.. వార్ ముగించేద్దాం అంటూ టెహ్రాన్ సంచలన వ్యాఖ్యలు.. అమెరికా ఇరాన్‌పై మరిన్ని కఠినమైన ఆంక్షలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో తాజా హెచ్చరిక వెలువడింది. అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెస్సెంట్.. ఇరాన్‌పై 'ఎకనామిక్ డీ-డే' పేరుతో భారీ ఆర్థిక చర్యలకు సిద్ధమవుతున్నట్లు ప్రకటిం చారు. ఈ నేపథ్యంలో ఇరాన్ కూడా వెనక్కి తగ్గేది లేదని సంకేతాలు ఇచ్చింది. హార్ముజ్ జలసంధి ప్రపంచ ఇంధన వాణిజ్యానికి అత్యంత కీలకమైన మార్గాల్లో ఒకటి. ఈ మార్గంలో రవాణాకు అంతరాయం ఏర్పడితే చమురు, పెట్రోలియం ఉత్పత్తుల సరఫరాపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. ఇప్పటికే హార్ముజ్‌లో ట్యాంకర్ రాకపోకలు గణనీయంగా తగ్గాయని తాజా నివేదికలు చెబుతు న్నాయి. ఆసియా మార్కెట్లలో శుద్ధి చేసిన ఇంధనాల సరఫరాపైనా ఒత్తిడి పెరుగుతోంది. ఇదే సమయంలో అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు తీవ్ర ఒడిదుడుకులకు గురవుతున్నాయి. అమెరికా కొత్త ఆంక్షల ప్రకటన కోసం మార్కెట్లు ఎదురుచూస్తుండగా, బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 93 డాలర్లకు పైగా, ధర 86 డాలర్లకు పైగా నమోదైంది. హార్ముజ్‌లో చమురు రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడితే భారత్ వంటి భారీ చమురు దిగుమతి దేశాలపై ప్రభావం పడే అవకాశం ఉంది. అంతర్జాతీయ చమురు ధరలు పెరిగితే దిగుమతి బిల్లు పెరగడంతో పాటు రూపాయి, ద్రవ్యోల్బణం, పెట్రోల్-డీజిల్ ధరలపై ఒత్తిడి రావచ్చు. అయితే తుది ప్రభావం చమురు సరఫరాలో ఏర్పడే అంతరాయం ఎంతకాలం కొనసాగుతుందనే అంశంపై ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం ఇరాన్ హెచ్చరికతో ప్రపంచ ఇంధన మార్కెట్లు అప్రమత్తమయ్యాయి. అమెరికా ఆంక్షలు, ఇరాన్ ప్రతిస్పందన, హార్ముజ్‌లో నౌకల రాకపోకలు.. ఈ మూడు అంశాలు రాబోయే రోజుల్లో చమురు ధరల దిశను నిర్ణయించే కీలక అంశాలుగా మారనున్నాయి.

# కర్నూలు, నెల్లూరు జిల్లాలకు బిగ్ బూస్ట్

**రూ.630 కోట్లతో అగ్రో ఆధారిత యూనిట్లు . 1,800 ఉద్యోగాలు**



ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఆధారిత తయారీ రంగంపై మరింత దృష్టి సారిస్తోంది. గ్రామీణ ప్రాంతాలను అధిక విలువ కలిగిన వ్యవసాయ, ఆహార ప్రాసెసింగ్ కేంద్రాలుగా అభివృద్ధి చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రూ.630.71 కోట్ల విలువైన రెండు భారీ ప్రైవేట్ పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. కర్నూలు, ఎస్పీ ఎస్ఆర్ నెల్లూరు జిల్లాల్లో ఏర్పాటు కానున్న ఈ రెండు ప్రాజెక్టుల ద్వారా 1,800కు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు లభించనున్నాయి. రాయలసీమలోని కృష్ణగిరి మండలం కంబల్పాడు, అమకటాడు గ్రామాల్లో 60 ఎకరాల విస్తీర్ణంలో జయదిత్య ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ సమీకృత మొక్కజొన్న ప్రాసెసింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు కోసం కంపెనీ రూ.300 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. రోజుకు 450 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను ప్రాసెస్ చేసే సామర్థ్యంతో ఈ ప్లాంట్‌ను రూపొందించనున్నారు. మొక్కజొన్న పిండి, లిక్విడ్ గ్లూకోజ్, డెక్స్ట్రోజ్ మోనోహైడ్రేట్, కార్న్ ఫైబర్, కార్న్ జెర్మ్, కార్న్ స్టీప్ వంటి విలువ ఆధారిత ఉత్పత్తులను ఇక్కడ తయారు చేయనున్నారు. ముడి మొక్కజొన్నను నేరుగా ఇతర ప్రాంతాలకు లేదా విదేశాలకు పంపకుండా స్థానికంగానే ప్రాసెస్ చేసి విలువ పెంచడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. దీంతో రైతులకు మార్కెట్ అవకాశాలు పెరగడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తికి అదనపు విలువ లభించే అవకాశం ఉంది. ప్లాంట్ నిర్మాణ పనులు డిసెంబర్ 2026లో ప్రారంభమై, అక్టోబర్ 2028 నాటికి వాణిజ్య ఉత్పత్తి ప్రారంభం కానుంది. రాష్ట్ర ప్రభుత్వం ఐదేళ్ల కాలానికి రూ.101.90 కోట్ల ప్రత్యేక ప్రోత్సాహకాలను మంజూరు చేసింది. ఇందులో 25 శాతం మూలధన రాయితీతో పాటు విద్యుత్ ఖర్చులు, విద్యుత్ సుంకం రీయింబర్స్‌మెంట్, 100 శాతం నికర ఎస్‌జీఎస్టీ ఉపశమనం, స్టాంప్ డ్యూటీ మినహాయింపులు ఉన్నాయి. విశాఖను టార్గెట్ చేసిన ఏపీ సీఎం చంద్రబాబు.. రూ. 9 వేల కోట్లకు పైగా పెట్టుబడులకు బిగ్ స్కెచ్.. ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా చేజర్ల మండలంలోని గొల్లపల్లె, తిమ్మాయపాలెం, పాడేరు గ్రామాల్లో ప్రిసోల్ ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ భారీ మల్టీ-ఫేజ్ పుట్టగొడుగుల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. 124.49 ఎకరాల్లో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు విలువ రూ.330.71 కోట్లు. తాజా, డబ్బాల్లో నిల్వ చేసిన పుట్టగొడుగుల ఉత్పత్తిని రోజుకు 50 మెట్రిక్ టన్నులకు పెంచే లక్ష్యంతో ఈ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. మొదటి దశ కార్యకలాపాలు లిలిసెప్టెంబర్ 2027లో ప్రారంభంలిలి కానున్నాయి. ఆగస్టు 2031 నాటికి పూర్తి స్థాయి విస్తరణను సాధించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.146.47 కోట్ల విలువైన ప్రోత్సాహకాలను ఆమోదించింది. 10 శాతం ప్రత్యేక బోనస్‌తో కలిపి 35 శాతం, అంటే రూ.74.71 కోట్ల పెంచిన మూలధన రాయితీ ఇందులో ఉంది. విద్యుత్, విద్యుత్ సుంకం, స్టాంప్ డ్యూటీ రాయితీలతో పాటు ఉపాధి ప్రోత్సాహకాలు కూడా అందనున్నాయి. ఈ యూనిట్ ద్వారా 1,110 ప్రత్యక్ష ఉద్యోగాలు, 150 పరోక్ష ఉపాధి అవకాశాలు ఏర్పడనున్నాయి. ముఖ్యంగా మహిళలకు ఎక్కువగా ఉపాధి కల్పించేలా ప్రాజెక్టును రూపొందిస్తున్నారు. ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 (2024-29) కింద ఆమోదం పొందిన ఈ రెండు ప్రాజెక్టులు వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమల అభివృద్ధికి దోహదపడనున్నాయి. రైతుల నుంచి ముడి ఉత్పత్తుల సేకరణ, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, రవాణా వంటి అనుబంధ రంగాల్లోనూ కొత్త అవకాశాలు ఏర్పడే అవకాశం ఉంది. క్లుప్తంగా చెప్పాలంటే కర్నూలు, నెల్లూరు జిల్లాల్లో రూ.630.71 కోట్ల పెట్టుబడులతో రానున్న ఈ రెండు ప్రాజెక్టులు వ్యవసాయం నుంచి పరిశ్రమ వరకు విలువ గొలుసును బలోపేతం చేయడంతో పాటు 1,800కు పైగా ఉపాధి అవకాశాలను సృష్టించనున్నాయి.

# మహిళల ఏపీఎల్‌కు వేళాయె విజయవాడలో రేపే ప్లేయర్ల వేలం

**మహిళల ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌కు రంగం సిద్ధం . మంగళవారం విజయవాడలో క్రీడాకారిణుల వేలం**

**నాలుగు ఫ్రాంచైజీల మధ్య 191 మంది కోసం పోటీ . టోర్నీకి బ్రాండ్ అంబాసిడర్‌గా మిథాలీ రాజ్**

**సెప్టెంబర్ 15 నుంచి మంగళగిరిలో మ్యాచ్‌ల నిర్వహణ**




ఆంధ్రప్రదేశ్‌లో మహిళల క్రికెట్‌ను ప్రోత్సహించే లక్ష్యంతో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ప్రతిష్ఠాత్మకంగా నిర్వహి స్తున్న మహిళల ఆంధ్ర ప్రీమియర్ లీగ్ 2026కు సర్వం సిద్ధమైంది. ఈ లీగ్‌లో తొలి అడుగుగా క్రీడాకారిణుల వేలం ప్రక్రియ ఆగస్టు 25, మంగళ వారం విజయవాడలో జరగనుంది. రాష్ట్రంలో పూర్తిస్థాయి ఫ్రాంచైజీ ఫార్మాట్‌లో మహిళల టీ20 లీగ్ నిర్వహించడం ఇదే తొలిసారి కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.ఈ వేలంలో మొత్తం 191 మంది క్రీడాకారిణులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. అమరావతి ఇ-ఛాంపియన్స్, రాయలసీమ జెన్ స్టార్స్, వైజాగ్ ఫైర్ బర్డ్స్, గోదావరి గోల్డెన్ ఈగల్స్ పేరుతో నాలుగు ఫ్రాంచైజీలు ఈ వేలంలో పాల్గొననున్నాయి. ప్రతి ఫ్రాంచైజీ గరిష్ఠంగా రూ. 15 లక్షల పర్స్‌తో బరిలోకి దిగనుండగా, కనీసం రూ. 13.5 లక్షలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఒక్కో జట్టులో 18 నుంచి 20 మంది క్రీడాకారిణులను ఎంపిక చేసుకోవాలి.వేలం కోసం క్రీడాకారిణులను రెండు గ్రేడ్‌లుగా విభజించారు. భారత జట్టుకు, డబ్ల్యూపీఎల్‌కు ప్రాతినిధ్యం వహించిన వారితో పాటు సీనియర్, అండర్-23 రాష్ట్ర స్థాయి క్రీడాకారిణులను గ్రేడ్-ఏలో చేర్చారు. వీరి కనీస ధర రూ. 50,000గా నిర్ణయించారు. ఇక జిల్లా, జోనల్ స్థాయిలో ఆడిన క్రీడాకారిణులను గ్రేడ్-బిలో ఉంచి, వారి కనీస ధరను రూ. 30,000గా ఖరారు చేశారు.ఇటీవల జరిగిన ఫ్రాంచైజీల బిడ్డింగ్‌లో ఉషోదయ ఎంటర్‌ప్రైజెస్ అత్యధికంగా రూ. 89 లక్షలకు అమరావతి ఇ-ఛాంపియన్స్ జట్టును దక్కించుకుంది. భారత మహిళల క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్‌ను ఈ టోర్నీకి బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రముఖ ఆక్షనీర్ శ్వేతా బాల్ ఈ వేలాన్ని నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 15 నుంచి 26 వరకు జరగనున్న ఈ టోర్నమెంట్‌లోని మ్యాచ్‌లన్నీ మంగళగిరిలోని ఏసీఏ స్టేడియం వేదికగా జరగనున్నాయి.

# మైదానంలో గొడవ జైస్వాల్, ఫెర్నాండోపై ఐసీసీ కఠిన చర్యలు

**జైస్వాల్, ఫెర్నాండో మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత . ఇద్దరికీ చెరో డీమెరిట్ పాయింట్**

**ఐసీసీ ఆర్టికల్ 2.12 కింద చర్యలు .తమ తప్పును అంగీకరించిన ఇద్దరు ప్లేయర్లు**

**అధికారిక విచారణ లేకుండానే శిక్ష ఖరారు**



రెండో టెస్టు తొలి రోజే మైదానంలో చోటుచేసుకున్న వివా దంపై ఐసీసీ చర్యలు తీసుకుంది. భారత బ్యాట ర్ యశస్వి జైస్వాల్, శ్రీలంక పేసర్ అసిత ఫెర్నాండోకు జరిమానా విధించింది. ఇద్దరి మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధిస్తూ నిర్ణయం తీసుకుంది. చెరో డీమెరిట్ పాయింట్ కూడా ఇచ్చింది.ఏం జరిగిందంటే 'సింహాలీస్ స్పోర్ట్స్ క్లబ్' మైదానంలో జరుగుతున్న రెండో టెస్టు తొలి రోజున 17వ ఓవర్‌లో ఈ ఘటన జరిగింది. ఫెర్నాండో వేసిన బంతికి జైస్వాల్ బౌల్డ్ అయ్యాడు. పెవిలియన్‌కు వెళ్తున్న సమయంలో బౌలర్ ఏదో అన్నట్లు జైస్వాల్ భావించాడు. దీంతో తిరిగి వచ్చి ఫెర్నాండోతో వాగ్వాదానికి దిగాడు. ఈ క్రమంలో ఇద్దరూ దాదాపు తలలు తాకించుకున్నారు. వెంటనే సహచరులు జోక్యం చేసుకుని వారిని విడదీశారు.ఐసీసీ నిబంధన ఉల్లంఘన ఇద్దరూ ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.12ను ఉల్లంఘించినట్లు తేలింది. అంతర్జాతీయ మ్యాచ్‌లో ఆటగాడు, సహాయక సిబ్బంది, అంపైర్, మ్యాచ్ రిఫరీ లేదా ఇతర వ్యక్తితో అనుచితంగా శారీరకంగా వ్యవహరించడాన్ని ఈ నిబంధన తప్పుబడుతుంది. మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ ఈ శిక్షలను ప్రతిపాదించారు. జైస్వాల్, ఫెర్నాండో తప్పును అంగీకరించడంతో అధికారిక విచారణ అవసరం లేకుండానే చర్యలు ఖరారయ్యాయి. గత 24 నెలల్లో ఇద్దరికీ డీమెరిట్ పాయింట్లు లేకపోవడం గమనార్హం.జైస్వాల్‌కు భోగ్లే సూచన జైస్వాల్ తీరుపై క్రికెట్ వ్యాఖ్యాత హర్షా భోగ్లే స్పందించారు. ఔటైన తర్వాత జైస్వాల్ నేరుగా వెళ్లిపోవాల్సిందని సూచించారు. దీనిపై జైస్వాల్ ఘాటుగా స్పందించాడు. ఏం జరిగిందో తెలియకుండా తీర్పు ఇవ్వొద్దని కోరాడు. ఎవరైనా హద్దులు దాటితే భారత్ పోరాడుతుందని పేర్కొన్నాడు.కోటక్ ఏమన్నారంటే.భారత బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ కూడా ఘటనపై స్పందించారు. ఆ సమయంలో భావోద్వేగాలు అదుపు తప్పి ఉండొచ్చన్నారు. అయితే ఫెర్నాండోకు అంత దగ్గరగా వెళ్లి శారీరకంగా తాకడం జైస్వాల్ చేయకూడదని స్పష్టం చేశారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే అర్హులకు కేటాయించాలి

● ఓదెల, కాల్వశ్రీరాంపూర్, రామగుండం, మంథని, పెద్దపల్లిలోని 2బీహెచ్‌కే ఇళ్లను పూర్తిస్థాయిలో కేటాయించాలి

● ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి ● జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో ఓదెల, కాల్వ శ్రీరాంపూర్, రామగుండం, మంథని, పెద్దపల్లి ప్రాంతాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తిస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు కేటాయించేలా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. జిల్లాలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులు, నిర్మాణం పూర్తయిన 2బీహెచ్‌కే ఇళ్ల కేటాయింపు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) పథకం, ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో నిర్మాణం పూర్తయి ఇంకా కేటాయించని 2బీహెచ్‌కే ఇళ్లను వెంటనే అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఓదెల, కాల్వశ్రీరాంపూర్, రామగుండం, మంథని, పెద్దపల్లి ప్రాంతాల్లో నిర్మించిన 2బీహెచ్‌కే ఇళ్లను పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు కేటాయించేలా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. నిర్మాణం పూర్తయిన ఇళ్లు ఖాళీగా ఉండకుండా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, వారికి ఇళ్లను కేటాయించే ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందుకోసం సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో అవసరమైన పరిశీలన, ధ్రువీకరణ ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) పథకం కింద కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు పొందేందుకు అవసరమైన లబ్ధిదారుల వివరాలన్నింటినీ సెప్టెంబర్ 5, 2026లోగా ఎంఐఎస్ పోర్టల్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారుల వివరాల నమోదు, డేటా అప్‌లోడ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా సంబంధిత అధికారులు



జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతకు సంబంధించి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకం ద్వారా ప్రయోజనం అందేలా క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, అర్హులైన వారిని పారదర్శకంగా ఎంపిక చేయాలని సూచించారు. గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన పథకాల పురోగతిని అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు త్వరితగతిన అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పీడీ హౌసింగ్ పి. పవన్ కుమార్, గృహ నిర్మాణ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ శిక్షణతో యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు

● టాస్క్ శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి ● ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణారావు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలోని యువత టాస్క్ ద్వారా అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని మెరుగైన ఉద్యోగ అవకాశాలను పొందాలి" అని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు సూచించారు. మంగళవారం టాస్క్ పెద్దపల్లి రీజనల్ సెంటర్ ఇన్‌చార్జ్ శ్రీమతి కౌశల్యతో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రీజనల్ సెంటర్‌లో నిర్వహిస్తున్న వివిధ శిక్షణ కార్యక్రమాలు, యువతకు కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలు, శిక్షణ పొందిన విద్యార్థుల ప్లేస్‌మెంట్ వివరాలను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయ రమణా రావు మాట్లాడుతూ, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు టాస్క్ అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను మరింత మంది యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణ ద్వారా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని మెరుగైన ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలిపారు. టాస్క్ ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులు ఫాక్స్‌కాన్‌తో పాటు వివిధ ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు పొందడంపై ప్రభుత్వ విప్ హర్షం వ్యక్తం చేసి, వారిని అభినందించారు. శిక్షణతో పాటు విద్యార్థులకు మెరుగైన ప్లేస్‌మెంట్ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల యువతకు కూడా టాస్క్ ద్వారా అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, ఉద్యోగ అవకాశాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ప్రభుత్వ విప్ తెలిపారు. మరింత మంది యువత టాస్క్ శిక్షణ కార్యక్రమాల్లో చేరేలా అవసరమైన చర్యలు



చేపట్టాలని సూచించారు. అనంతరం టాస్క్ పెద్దపల్లి రీజనల్ సెంటర్ ఇన్‌చార్జ్ శ్రీమతి కౌశల్య రీజనల్ సెంటర్‌లో కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమాలు, విద్యార్థుల పురోగతి, ఉద్యోగ అవకాశాలు, ప్లేస్‌మెంట్ వివరాలు, భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన అంశాలను ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావుకు వివరించారు.

# ముక్తకంఠంతో పోరాడితేనే మాదకద్రవ్యాలను నిర్మూలిస్తాం

● దానికి ప్రజల మద్దతుతో పాటు పత్రికల సహకారం ఎంతో అవసరం ● మాదకద్రవ్యాల పై సమాచారం అందిస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం ● నశాముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో మహేశ్వరం డివిజన్ డిసిపి కె, నారాయణ రెడ్డి

**మహేశ్వరం ఆగస్టు 25, (ది క్రైమ్ న్యూస్):** సమాజానికి మాదకద్రవ్యాలు చీడపురుగుల్ల తయారయ్యాయని వాటిని నిర్మూలించాలంటే. ప్రజలు ప్రభుత్వాలు కలిసి పోరాడితే నిర్మూలిస్తామని మహేశ్వరం డిసిపి కె నారాయణరెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆధ్వర్యంలో. విలేకరులకు డ్రగ్స్ ను ఎలా నిర్మూలించగలుగుతాము వాటిని ప్రజల్లోకి ఎలా తీసుకెళ్ళాలి అనే అంశాలపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మహేశ్వరం డిసిపి కె నారాయణరెడ్డి తో పాటు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ మానస్ కృష్ణ కాంత్, రావుల గిరిధర్ ఐపీఎస్, ఈగల్ సంస్థ వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కరోనా లాంటి మహమ్మారిని ఎలాగైతే నిర్మూలించగలిగామో అదే విధంగా



మాదకద్రవ్యాలను అరికట్టేలా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాల విషయంలో విలేకరులు ఇన్వెస్టిగేషన్ చేసి సమాచారం సేకరించి అందిస్తే మరింత సులభతరం అవుతుందన్నారు. డ్రగ్స్ సేవించిన యువత అటు తల్లిదండ్రులతోపాటు ఇటు సమాజాన్ని సైతం నాశనం చేస్తారన్నారు. కావున ప్రజలకు ఉపయోగపడే విధంగా విలేకరులు విషయాలను గమనించి ప్రజలకు




చేరవేయాలని సూచించారు. ప్రజలకు అవసరమైన విషయాలను పత్రికల ద్వారా స్పష్టంగా వినిపించ గలగాలని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వివరాలతో పాటు వివిధ కేసుల్లో ఇన్వెస్టిగేషన్ కోసం వచ్చిన మైనర్ల విషయంలో సమాచారాన్ని ఆచితూచి ప్రజలకు తెలియజేయునన్నారు. పక్క రాష్ట్రాల కార్మికులు ఎక్కువ గంటలు పని చేయాలనే ఉద్దేశంతో మాదకద్రవ్యాలకు అలవాటు పడతారని అలాంటి వారి పట్ల స్థానికులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉన్నప్పుడే దేశం ఎదుగుతుందన్నారు. మాదకద్రవ్యాల సమాచారం అందించాలంటే, 1908, తో పాటు 8712671111, నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందిస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఏసిపి జానకి రెడ్డి, ఎంపీడీవో శారదమ్మ. సీఐ రాఘవేందర్ రెడ్డి. గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలి: ఎమ్మెల్యే కవ్వంపల్లి



**మానకొండూర్, ఆగస్టు25(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం దేవంపల్లి వద్ద ఏర్పాటు చేసిన 33/11 కేవి ఉప విద్యుత్ కేంద్రాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..... గ్రామాల్లో ఇండ్లు అధికమై కనెక్షన్లు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు లోవోల్టేజీ సమస్య ఉండకూడదన్న ఆలోచనతో దేవంపల్లి,లలితాపూర్, అన్నారం గ్రామాలకు దేవంపల్లి వద్ద 33/11కేవి ఉప విద్యుత్ కేంద్రాన్ని నిర్మించడం జరిగిందని,ప్రజలకు విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఉపకేంద్రం ఆవరణలో ఎమ్మెల్యే మొక్కను నాటి వనమహొత్సవంలో పాల్గొన్నారు. తహశీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీఓ వి.వలక్ష్మి,విద్యుత్ శాఖ ఎస్ఈ రవీందర్,డిఈ ఎం.తిరుపతి, ఏడీలు ఎస్ నరేందర్, లక్ష్మీపతిరాజు, ఏఈలు లక్ష్మణ మూర్తి, సత్యనారాయణ, కాంట్రాక్టర్ భాస్కర్, పార్టీ మండలాధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి,ప్యాక్స్ చైర్మన్లు గంగుల రాంరెడ్డి, రొంటాల లక్ష్మారెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ వరహాల చారి, ఆయా గ్రామాల సర్పంచ్లు, బండారిపెల్లి శ్రీనివాస్,పుల్లూరి లత-శ్రీనివాస్ పార్టీ నాయకులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి, మర్రి ఓదెలు యాదవ్,రామిడి తిరుమల్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, జీడీ శ్యాం, మందల బక్కారెడ్డి,తోట శ్రీనివాస్, దూలం వీరస్వామి, ఇర్ఫాన్,బందెల మహేందర్, గుడాల మహేందర్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నృసింహుని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి అడ్లూరి





**ధర్మపురి, ఆగస్టు 25, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం మంత్రి అడ్లూరి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామివారి దర్శనానికి రాగా ముందుగా దేవస్థాన సాంప్రదాయం ప్రకారం సాదరంగా స్వాగతం పలికిన పిదప దర్శన అనంతరం అర్చకులు వేద పండితులు ఆశీర్వచనం అందించారు. తదుపరి దేవస్థానం పక్షాన శ్రీ స్వామివారి శేష వస్త్రం ప్రసాదం ఇచ్చి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది అర్చకులు, వేదపండితులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థి ఎం. అక్షిత్‌కుమార్ ఎంపిక

**సుల్తానాబాద్, ఆగస్టు 25(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్) విద్యార్థి ఎం.అక్షిత్‌కుమార్ అద్భుత ప్రతిభ కనబరిచాడు. అండర్-




16 బాలుర లాంగ్‌జంప్ విభాగంలో రజత పతకం (సిల్వర్ మెడల్) సాధించి, రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. ఈ నెల 26, 27 తేదీల్లో హనుమకొండలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అక్షిత్ కుమార్ పెద్దపల్లి జిల్లా తరపున పాల్గొననున్నాడు. విద్యార్థి సాధించిన విజయంపై పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ ప్రత్యేక హర్షం వ్యక్తం చేశారు. అక్షిత్‌కుమార్ రాష్ట్ర, జాతీయ స్థాయిల్లోనూ రాణించి పాఠశాలకు, సుల్తానాబాద్‌కు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థిని ఉత్తమంగా తీర్చిదిద్దిన కోచ్ సత్యంను, పీఈటీలు సతీష్, జ్యోతిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సునీత, మేనేజర్ శివ తదితరులు పాల్గొని విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు.

# సెప్టెంబర్ 6,7, తేదీల్లో బోనాల పండుగ

**వెల్లడించిన పులిమామిడి గ్రామ సర్పంచ్ ఎంబడి రమేష్**



**కందుకూరు ఆగస్టు 25, (ది క్రైమ్ న్యూస్):** వచ్చేనెలలో బోనాల పండుగను నిర్వహిస్తున్నట్లు పులిమామిడి గ్రామ సర్పంచ్ ఎంబడి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం కందుకూరు మండల పరిధిలోని పులిమామిడి పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. వచ్చేనెల "సెప్టెంబర్ ఆరో తేదీన ఆదివారం మల్లన్న స్వామి బోనాలతో పాటు ఎల్లమ్మ తల్లి బోనాలు జరుగుతాయన్నారు. అలాగే సోమవారం. కోట మైసమ్మ తల్లి, పోచమ్మ తల్లి" బోనాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పెద్దల సమక్షంలో రెండు రోజుల పాటు బోనాల మహోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించబడతాయని ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలందరూ సహకరించాలన్నారు. బంధువులను ఆడపడుచులను పిలిపించుకొని బోనాల కార్యక్రమం అంగరంగ వైభవంగా శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఆయన గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పాపగల రాములు పంచాయతీ కార్యదర్శి పానుగంటి రాజు గౌడ్, వార్డు సభ్యులు బట్టు ఆంజనేయులు. పాపగల మహేష్, ఆనేగౌని రవి గౌడ్,గంగవరం మల్లేష్, జాల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 30వ తేదీ నుండి సెప్టెంబర్ 3వ తేదీ వరకు బోనాలు పండుగ


**తీర్మానించిన మహేశ్వరం గ్రామ పంచాయతీ పాలకవర్గం**



**మహేశ్వరం, ఆగస్టు 25 (ది క్రైమ్ న్యూస్):** ఈనెల 30,వ తేదీ నుండి వచ్చే నెల 3,వ తేదీ వరకు బోనాల పండుగ నిర్వహిస్తున్నట్లు మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ పేర్కొన్నారు. మంగళవారం గ్రామ సర్పంచ్ మునుగుపాటి నవీన్ పాలకవర్గం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఆగస్టు 30 వ తేదీ ఆదివారం చౌడమ్మ తల్లి బోనాల పండుగ," సెప్టెంబర్ 1,వ తేదీన మంగళవారం శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు పండుగ," సెప్టెంబర్ 2, వ తేదీన బుధవారం శ్రీ శ్రీ శ్రీ కోట మైసమ్మ తల్లి బోనాల పండుగ "సెప్టెంబర్ 3, వ తేదీన గురువారం నాడు శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి బోనాల పండుగ "ఉత్సవాలు జరుగుతాయని ఆయన తెలిపారు. కావున నాలుగు రోజులు పాటు జరిగే బోనాల పండుగ ఉత్సవాలకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బోనాల పండుగ ఉత్సవాల కోసం గ్రామ పంచాయతీ తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జోరల రమేష్ మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం,మాజీ ఎంపీటీసీ సుదర్శన్ యాదవ్, పంచాయతీ వార్డు సభ్యులు వీరి బాబు కాకి పరమేష్, రేవెల్ల చంద్రమౌళి, నాయకులు కాడెమోని ప్రభాకర్, దానప్పగారి ఆగమయ్య, దూసకంటీ సాయి నాథ్, దుద్దు క్రిష్ణ, గద్దగూటి ఎట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి.. ప్రాణవాయువు పెంచండి

**ఎంపీఓ మోతె, సర్పంచ్ పల్లె**



**రామగిరి, ఆగస్టు 25(ది క్రైమ్ న్యూస్):-** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని రామగిరి ఎంపీఓ మోతె సమ్మిరెడ్డి, రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పిలుపునిచ్చారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయితీలోని రైతు వేదిక వద్ద సామూహిక మొక్కల పెంపకం కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గ్రామాల్లో విస్తృతంగా మొక్కలు నాటడం తో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి, వాటిని బాధ్యతగా పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగుల సంతోష్, ఉపసర్పంచ్ బాద్రపు ప్రవళిక, వార్డు సభ్యులు పున్నం మణితేజ, ఫీల్డ్ అసిస్టెంట్ సందవేన జ్యోతి కుమార్, సీఏ కలికోట సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు: మంత్రి అడ్లూరి

- ధర్మారం మండలంలో 18,106 కుటుంబాలకు రేషన్ కార్డులు
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు త్వరగా పెండింగ్ బిల్లులు
- యువతకు ఉపాధి కల్పించేందుకు ధర్మారంలో ఏటీసీ కేంద్రం
- భూ భారతి ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం
- ధర్మారం మండలంలో విస్తృతంగా పర్యటించిన
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. మంగళవారం ధర్మారం మండలంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎంపీపీఎస్ ధర్మారం పాఠశాల ప్రాంగణంలో రూ.12 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని, నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ధర్మారం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అర్హులైన పేదలకు రేషన్ కార్డులు అందక అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించే ప్రక్రియను చేపట్టామని అన్నారు. ధర్మారం మండలంలో మొత్తం 18,106 కుటుంబాలకు రేషన్ కార్డులు ఉన్నాయని, తాజాగా సుమారు 3 వేల మందిని రేషన్ కార్డుల పరిధిలోకి తీసుకువచ్చామని మంత్రి తెలిపారు. ప్రస్తుతం రేషన్ కార్డుదారులందరికీ ఆధునిక సౌకర్యాలతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తున్నామని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు. రేషన్ కార్డుల ద్వారా పేద కుటుంబాలకు అవసరమైన ఆహార భద్రత కల్పిస్తున్నామని తెలిపారు. **ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లింపు:** ఇందిరమ్మ ఇళ్ల పైలట్ ప్రాజెక్టు కింద ధర్మారం మండలంలోని బంజరపల్లి గ్రామాన్ని ఎంపిక చేసినప్పుడు తొలుత ఇళ్ల నిర్మాణానికి ఎవరూ ముందుకు రాలేదని మంత్రి తెలిపారు. ప్రస్తుతం పరిస్థితి మారిందని, లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారని అన్నారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన బిల్లులు స్పష్టంగా అందుతున్నాయని, ఇటీవల గృహ నిర్మాణ శాఖ మంత్రి జగిత్యాల జిల్లాకు వచ్చిన సందర్భంగా పెండింగ్ బిల్లుల అంశంపై చర్చించామని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులందరికీ చివరి బిల్లును వీలైనంత త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. **యువతకు ఉపాధి కల్పించేందుకు ఏటీసీ కేంద్రం:** ధర్మారం ప్రాంతంలోని యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందుకు అవసరమైన భూమిని ఇప్పటికే కేటాయించామని పేర్కొన్నారు. విదేశాల్లో కూడా ఉద్యోగ అవకాశాలు పొందేలా తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టామ్‌కామ్) ద్వారా యువతకు శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. యువత నైపుణ్యాలను పెంపొందించి వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని అన్నారు. **మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత:** సంక్షేమ పథకాల అమలుతో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. ధర్మారం మండలానికి అవసరమైన డబుల్ రోడ్లను ఇటీవల మంజూరు చేశామని, ప్రస్తుతం టెండర్ల ప్రక్రియ జరుగుతోందని అన్నారు. త్వరలోనే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక వసతులను బలోపేతం చేసి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. **భూ భారతి ద్వారా భూ సమస్యలకు పరిష్కారం:** ప్రతి భూమికి ఆధార్ కార్డు తరహాలో భూధార్ కార్డు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. భూముల రీ-సర్వే ద్వారా ప్రతి రైతు, భూ యజమానికి వారి భూమి సరిహద్దులు, కోఆర్డినేట్స్‌తో కూడిన మ్యాప్‌తో పట్టా అందుతుందని చెప్పారు. ప్రతి పట్టాకు ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయిస్తామని తెలిపారు. భూ భారతి ద్వారా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. భూ రికార్డులను సమగ్రంగా పరిశీలించి, భవిష్యత్తులో భూ వివాదాలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. **నిరుపేదలకు ఇళ్ల స్థలాల పంపిణీకి ప్రణాళిక రూపొందించాలి:** అత్యంత పేదలకు ఇళ్ల స్థలాలు అందించేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రభుత్వానికి అందుబాటులో ఉన్న భూములను గుర్తించి, వాటిని సక్రమంగా పరిశీలించి, అర్హులైన నిరుపేదలకు మాత్రమే ఇళ్ల స్థలాలు అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి అన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలకు తావులేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. **ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష** రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. నందిమేడారం గ్రామంలో ఇప్పటికే 30 పడకల ఆసుపత్రి అందుబాటులో ఉండగా, తాజాగా ధర్మారంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం ప్రారంభించామని అన్నారు. సుమారు 10 కిలోమీటర్ల పరిధిలో ప్రజలకు రెండు మంచి ప్రభుత్వ వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని అన్నారు. **భూ రీ-సర్వేకు ప్రజలు సహకరించాలి:** భూ సమస్యలను దీర్ఘకాలికంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం భూ భారతి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా దశలవారీగా భూముల రీ-సర్వే నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రస్తుతం మొదటి దశలో జిల్లాలో ఎంపిక చేసిన 70 రెవెన్యూ గ్రామాల్లో భూ రీ-సర్వే నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రీ-సర్వే సమయంలో రైతులు, భూ యజమానులు రెవెన్యూ అధికారులకు, సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని కోరారు. భూ రికార్డుల సమస్యలను నిబంధనల ప్రకారం పరిష్కరించి ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలోనే సమస్యలను గుర్తించి పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, జిల్లా వైద్య అధికారి డాక్టర్ పవిత్ర, ఎ.ఎం.సి. చైర్మన్ రూప్ లా నాయక్, ధర్మారం సర్పంచ్ డి.రాజేశ్వరి, పెద్దపల్లి ఆర్డీఓ బి. గంగయ్య, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సుమలత, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# సీఈఐఆర్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
- 142 మంది బాధితులకు ఫోన్ల పంపిణీ






**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** సీఈఐఆర్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో జరిగిన సెల్‌ఫోన్ రికవరీ మేళాలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెల్‌ఫోన్ పోగొట్టుకున్నా లేదా దొంగిలించబడినా వెంటనే స్పందించి సీఈఐఆర్ పోర్టల్‌ను వినియోగించుకోవాలని అన్నారు. మంగళవారం సెల్‌ఫోన్ల రికవరీకి సంబంధించి పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సీసీఎస్ ఏసీపీలు రవీందర్, ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ సీసీఎస్, ఐటీ సెల్ బృందాలు సెల్‌ఫోన్ రికవరీ మేళా నిర్వహించాయి. ఈ సందర్భంగా పోగొట్టుకున్న, దొంగిలించబడిన సెల్‌ఫోన్ల ఆచూకీని గుర్తించి, పోలీసులు స్వాధీనం చేసుకున్న 142 సెల్‌ఫోన్లను వాటి యజమానులకు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగిలించబడిన లేదా పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల ఆచూకీని గుర్తించేందుకు సీసీఎస్‌తోపాటు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇప్పటివరకు 10,420 మంది సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదులు నమోదు చేయగా, అందులో 3,717 సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకుని వాటి యజమానులకు అందజేసినట్లు తెలిపారు. గత కొంతకాలంగా సీసీఎస్, ఐటీ సెల్ పోలీసులు ప్రత్యేకంగా శ్రమించి మరో 142 సెల్‌ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. సెల్‌ఫోన్ దొంగతనాలు, పోగొట్టుకున్న ఫోన్ల సమస్యల పరిష్కారానికి భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్స్ విభాగం సీఈఐఆర్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని వివరించారు. ప్రస్తుత జీవనశైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలకమైన సాధనంగా మారిందని అన్నారు. ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్నా, నగదు చెల్లింపులు చేయాలన్నా, ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నా మొబైల్ ఫోన్‌పైనే ఎక్కువగా ఆధారపడుతున్నామని పేర్కొన్నారు. ఎవరైనా తమ మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నా లేదా దొంగిలించబడినా వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో సంబంధిత ఫోన్‌ను బ్లాక్ చేయడంతోపాటు, సంబంధిత పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు.



సీఈఐఆర్ పోర్టల్ ముఖ్యంగా పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌లను గుర్తించడంలో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పోర్టల్‌లో నమోదు చేసిన ఫోన్ వివరాల ఆధారంగా, ఆ మొబైల్ ఫోన్‌ను ఇతర రాష్ట్రాల్లో లేదా ఇతర నెట్‌వర్క్‌లలో ఉపయోగించకుండా నిరోధించవచ్చని చెప్పారు. దీంతో దొంగిలించబడిన ఫోన్‌ను వినియోగించడం కష్టతరమవుతుందని పేర్కొన్నారు. ఈ విధానం ద్వారా సెల్‌ఫోన్ చోరీలను తగ్గించడంతోపాటు, పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన ఫోన్లను తిరిగి గుర్తించి యజమానులకు అందించే అవకాశం మరింత పెరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ కె.శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీలు రవీందర్, ప్రవీణ్ కుమార్, వై. కృష్ణారెడ్డి, టి.గోపి, పి. బాలాజీ వరప్రసాద్, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, ఎస్ఐలు బి.జీవన్, ఎం.చంద్రశేఖర్, ఎం.ఎ.నసీర్, ఎం. శివకేశవులు, కె. భాస్కర్ రావు, బి. భూమన్న, బి.శిరీష, శెట్టి లలిత, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## "స్మార్ట్" కార్డులతో పారదర్శకంగా సరుకుల పంపిణీ: ఎమ్మెల్యే కవ్వంపల్లి



**గన్నేరువరం, ఆగస్టు25(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలకేంద్రంలో రేషన్ కార్డుదారులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని, రేషన్ కార్డులు లేని అర్హులైన కుటుంబాలు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏవైనా సమస్యలుంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎంపీడీవో ఇప్ప నరేందర్, సర్పంచ్ లక్ష్మినర్సు, ఆర్ఐ రఘు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బొడ్డు సునిల్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముస్కు ఉపేందర్ రెడ్డి, నాయకులు అలువాల కోటి, కొమ్మెర రవీందర్ రెడ్డి, మాతంగి అనిల్, చింతల శ్రీధర్ రెడ్డి, తిప్పర్తి పరిపూర్ణచారి, జిల్ల రాజేశ్వరి, జె.మహేందర్, నవీన్,డి.మల్లయ్.య, సంపత్ రెడ్డి, కర్నె చంద్రయ్య, శ్రీనివాస్, గాల్ , జైపాల్ రెడ్డి, అంజిరెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ అధ్యక్షులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎంఆర్పిఎస్,ఎంఎస్పి మండల నూతన కమిటీ ఎన్నిక



**మానకొండూర్, ఆగస్టు25(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా కేశవపట్నం మండలకేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల ఎంఆర్పిఎస్,ఎంఎస్పి మండల ఇంచార్జీ దేవునూరి రవీందర్ ఆద్వర్యంలో నాయకులు మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఎంఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు ఇంజం వెంకటస్వామి మాదిగ ముఖ్య అతిథిగా హాజరవగా ఎస్సీ వర్గీకరణ పోరుబాటలో అమరులైన మాదిగ వీరులను స్మరించుకుంటూ నాయకులు మౌనం పాటించారు. అనంతరం వెంకటస్వామి మాట్లాడుతూ.....సంక్షమ పథకాలకై మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ద్వారా చెసిన పోరాటాన్ని వివరించి, అంబేద్కర్ ,సావిత్రిబాయి పూలే, సంతు రవిదాస్, పెరియార్, బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల ఆశయాల సాధన కోసం అంటరానితనాన్ని నిర్మూలించడానికి ప్రతి ఒక్క మాదిగ బిడ్డ శక్తిగా సిద్ధపడి మందకృష్ణ మాదిగ భవిష్యత్తు పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 09 న వరంగల్లో జరగబోయే ఎంఆర్పిఎస్ ఎంఎస్పి జాతీయ మహాసభను జయప్రదం చేయవలసిందిగా కోరుతూ ఎంఆర్పిఎస్, ఎంఎస్పిలకు నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికలను నిర్వహించారు. ఎంఆర్పిఎస్ నూతన మండలాధ్యక్షుడిగా కోడూరి మహేష్ మాదిగ,అధికార ప్రతినిధిగా ఏమునూరి నాగరాజు మాదిగ,ప్రధాన కార్యదర్శులుగా చల్లూరి సతీష్ మాదిగ,ఆడెపు సాయి కుమార్ మాదిగ, ఎంఎస్పి నూతన మండలాధ్యక్షుడిగా నాత్రి సమ్మయ్య, మాదిగ, అధికార ప్రతినిధిగా బొజ్జ లింగస్వామి మాదిగ,ప్రధాన కార్యదర్శులుగా ఆడెపు బిక్షపతి మాదిగ,నాత్రి శ్రీనివాస్ మాదిగ, ఆడెపు సంపత్ మాదిగ, శెనిగరపు కిరన్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా ఆడెపు శ్రీనివాస్ మాదిగను ఎన్నుకుని, నూతనంగా కమిటీ బాధ్యులు తప్పనిసరిగా డ్రెస్ కోడ్ పాటించవలసిందిగా గుర్తు చేశారు. ఎంఆర్పిఎస్ జిల్లా ఇన్చార్జి మంద రాజు మాదిగ, జాతీయ నాయకులు రుద్రారపు రాంచెంద్రం మాదిగ. ఎంఎస్పి మాజీ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్ మాదిగ, సీనియర్ నాయకులు ఆడెపు నర్సయ్య, మాదిగ, ఎర్ర ఆదిత్య,దండు అంజయ్యా మాదిగ దండు వరలక్ష్మి మాదిగ కనుకుంట్ల శ్రీనివాస్,కలకోట సమ్మయ్య,ఓయు విద్యార్థి మోరే ప్రభాకర్, వివిధ గ్రామాల అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి: ఎస్ఐ లక్పతి



**ఇల్లంతకుంట, ఆగస్టు25(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్లో ముస్లింలతో అదనపు ఎస్ఐ లక్పతి మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. నేడు మిలాద్ ఉన్నబి పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భక్తిశ్రద్దలతో ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని సూచిస్తూ ముస్లింలకు ఎస్ఐ ముందస్తు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అధైర్యపడకండి అండగా ఉంటాను



**సంగారెడ్డి జిల్లా(ది క్రైమ్ న్యూస్):** జెపికాలనీ డివిజన్ పరిధిలోని బండలగూడ రైల్వే భూముల అంశంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్థానిక ప్రజాప్రతినిగా అండగా ఉంటానని పటాన్ చేరు శాసన సభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి నిర్వాసితులకు భరోసా అందించారు. సోమవారం సాయంత్రం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ నేతృత్వంలోని నిర్వాసితుల బృందం ఎమ్మెల్యే జీఎంఆర్ ను కలిసి న్యాయం చేయాలంటూ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుండి బండలగూడలో గుడిసెలు వేసుకుని నివాసముంటున్న నిరుపేద ప్రజల నివాసాలను రైల్వే భూముల పేరుతో సంబంధిత అధికారులు ఖాళీ చేయాలంటూ నోటీసులు జారీ చేయడం తగదని అన్నారు. ఈ అంశంపై సంబంధిత రైల్వే అధికారులతో చర్చించడంతోపాటు.. అవసరమైన పక్షంలో భారీ నిరసన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# 22ఎ భూముల బాధితులకు అండగా గులాబీ దళం

**● ఆగస్టు 29న అమీన్ పూర్ వేదికగా పోరుబాట ● మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు రాక 15 వేల మందితో భారీ నిరసన సభ**

**సంగారెడ్డి జిల్లా(ది క్రైమ్ న్యూస్)పటాన్ చేరు:** నియోజకవర్గంలో 22ఎ నిషేధిత జాబితాలో చేరిన భూములు, ఫ్లాట్స్, ప్లాట్ల బాధితులకు అండగా నిలిచేందుకు గులాబీ దళం మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టనుంది. ఈ నేపథ్యంలో ఆగస్టు 29న పటాన్ చేరు నియోజకవర్గ, అమీన్ పూర్ వేదికగా భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు పటాన్ చేరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. మంగళవారం ఉదయం పటాన్ చేరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులతో నిరసన కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. 22ఎ భూముల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ఆయనస్పష్టం చేశారు. రెక్కల కష్టంతో పైసా పైసా కూడబెట్టుకొని ఇల్లు, ఫ్లాట్లు కొనుగోలు చేసిన పేద మధ్యతరగతి బతుకులను 22ఏ నిషేధిత భూముల పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రోడ్డు మీదకు తీసుకుని వచ్చిందని వాపోయారు. నియోజకవర్గం వ్యాప్తంగా 22ఏ జాబితా కారణంగా భూముల విక్రయాలు, రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు అండగా బిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తోందని తెలిపారు. భూమి అనేది ప్రతి కుటుంబానికి అత్యంత విలువైన ఆస్తి అని, సంవత్సరాలుగా తమ భూములను సాగు చేసుకుంటూ, ఇళ్లు నిర్మించుకుని జీవిస్తున్న అనేక కుటుంబాలు 22ఏ జాబితా కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఎమ్మెల్యే గూడెం



మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్, సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు ఆదేశాల మేరకు.. ఈ నెల 29, శనివారం అమీన్ పూర్ వేదికగా భారీ నిరసన కార్యక్రమం చేపట్టబోతున్నట్లు ఆయన తెలిపారు. సుమారు 15 వేల మంది నిరసన సభకు హాజరు కానున్నట్లు తెలిపారు. అర్హత ఉన్న భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ పోరాటాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. నిరసన సభను విజయవంతం చేసేందుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, 22ఏ భూముల బాధితులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఉన్న జంతువుల మాంసాన్ని విక్రయిస్తే కఠిన చర్యలు: వెటర్నరీ డా. వేణుగోపాల్

**ధర్మపురి, ఆగష్టు 25, (ది క్రైమ్ న్యూస్):** అనారోగ్యంతో ఉన్న జంతువుల మాంసాన్ని విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని వెటర్నరీ డా. వేణుగోపాల్ తెలిపారు. మంగళవారం ప్రాథమిక పశువైద్య కేంద్రం ధర్మపురిలో, ధర్మపురి సిఐ. రామ్ నరసింహారెడ్డి మరియు మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్ లతో కలిసి మాంసం విక్రయదారులు, కసాయిలతో సమావేశం నిర్వహించడం జరిగింది. పి.వి.సి వినియోగదారుల నుండి చనిపోయిన లేదా అనారోగ్యంతో ఉన్న జంతువుల మాంసాన్ని విక్రయిస్తున్నారనే ఫిర్యాదులు అందిన నేపథ్యంలో మాంసం విక్రయదారులకు ప్రజారోగ్యం మరియు సురక్షితమైన మాంసం విక్రయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెటర్నరీ డా. వేణుగోపాల్ మాట్లాడుతూ అనారోగ్యంతో ఉన్న లేదా చనిపోయిన జంతువుల మాంసాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించరాదని, వాటి మాంసం వినియోగించడం వల్ల ప్రజలకు కలిగే ఆరోగ్య ప్రమాదాలు మరియు జూనోటిక్ వ్యాధుల జంతువుల నుండి మనుషులకు వ్యాపించే వ్యాధుల గురించి విక్రయదారులకు వివరించారు. మాంసం విక్రయానికి ముందు తప్పనిసరిగా అంటే మొర్టెన్ ఇన్స్పెక్షన్ నిర్వహించుకోవాలని సూచించారు. ఆరోగ్యంగా ఉన్న జంతువులను మాత్రమే వధించాలని, వధ అనంతరం అవసరమైన పోస్ట్ మార్టంశీ ఇన్స్పెక్షన్ నిర్వహించి మానవ వినియోగానికి అనుకూలమైన మాంసాన్ని మాత్రమే విక్రయించాలని ఆయన సూచించారు. అలాగే మాంసం విక్రయ ప్రదేశాల్లో పరిశుభ్రత, ఆహార భద్రత మరియు ప్రజారోగ్య నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అవగాహన కల్పించారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన మరియు వ్యాధికారక రహిత మాంసం అందించడం ప్రతి మాంసం విక్రయదారుడి బాధ్యత అని ఈ సందర్భంగా వెటర్నరీ డా. వేణుగోపాల్ తెలియజేశారు. జంతువులకు మెరుగైన పశువైద్య సేవలు అందించడం, జంతు సంక్షేమాన్ని కాపాడటం, ప్రజారోగ్య పరిరక్షణకు కృషి చేయడం మరియు జూనోటిక్ వ్యాధుల వ్యాప్తిని నివారించడం పట్ల పశుసంవర్ధక శాఖ ఎల్లప్పుడూ నిబద్ధతతో పనిచేస్తుందని ఆయన తెలిపారు. అనంతరం ధర్మపురి సిఐ. రామ్ నరసింహారెడ్డి మాట్లాడుతూ, మాంసం విక్రయదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజల ఆరోగ్యం మరియు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని



మంచి నాణ్యత కలిగిన, సురక్షితమైన మాంసాన్ని మాత్రమే పౌరులకు విక్రయించాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించకుండా సంబంధిత అధికారుల సూచనలు పాటించాలని సిఐ పేర్కొన్నారు. అనంతరం పట్టణ మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్ గారు మాట్లాడుతూ మాంసం విక్రయదారులు తప్పనిసరిగా మున్సిపాలిటీ నుండి వెండోర్బి లైసెన్సువఅంశీతీ తీసుకోవాలని, మాంసం విక్రయ ప్రదేశాల్లో పరిశుభ్రతను పాటించాలని సూచించారు. మిగిలిపోయిన మాంసం, వ్యర్థాలు మరియు జంతువుల కారకాస్ మృతదేహ అవశేషాలను నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా పారవేయాలని, వాటిని బహిరంగ ప్రదేశాల్లో పడవేయడం ద్వారా ప్రజారోగ్యానికి మరియు పర్యావరణానికి హాని కలగుతుందని అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకుంటామని సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణ, జంతు సంక్షేమం మరియు జూనోటిక్ వ్యాధుల నివారణ కోసం పశుసంవర్ధక శాఖ, పోలీస్ శాఖ మరియు మున్సిపల్ శాఖల సమన్వయంతో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వెటర్నరీ డా. వేణుగోపాల్ తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమశీలో పట్టణ మాంసం విక్రయదారు లు పాల్గొన్నారు.

# పెండింగ్ భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ సమస్యలను పరిష్కరించాలి...

- భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ కోసం భారీగా నిధులు
- ప్రాజెక్టుల పూర్తికి భూసేకరణ, ఆర్ అండ్ ఆర్, అటవీ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇరిగేషన్ ప్రాజెక్టుల పెండింగ్ సమస్యలపై సమీక్షించిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగష్టు 25 :** రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి నిర్దేశిత ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఇందుకోసం ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పునరావాసం --పునరావాస పునరుద్ధరణ (ఆర్ అండ్ ఆర్), అటవీ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ సమస్యలపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పూర్తి చేసి, నిర్దేశిత ఆయకట్టుకు సాగునీరు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ప్రాజెక్టుల వారీగా అవసరమైన భూసేకరణ, పెండింగ్‌లో ఉన్న ఆర్‌అండ్‌ఆర్ చెల్లింపులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. భూసేకరణను చీఫ్ ఇంజినీర్లు ఒక సవాల్‌గా తీసుకుని యుద్ధప్రాతిపదికన పనిచేయాలని మంత్రి సూచించారు. రెవెన్యూఅధికారులతో పాటు స్థానిక ప్రజా ప్రతి నిధులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్‌కు సంబంధించిన టోకెన్లను త్వరితగతిన క్లియర్ చేయడంతో పాటు పెండింగ్ అవార్డులను వీలైనంత త్వరగా పాస్ చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ల పీడీ ఖాతాలకు చేరిన నిధులు అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన చేరేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు న్యాయమైన పరిహారం అందించి భూమిని సకాలంలో సేకరించాలని మంత్రి సూచించారు. భూసేకరణ ప్రక్రియలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి స్థానిక సమస్యలను పరిష్కరించాలన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్, అటవీ సమస్యల్లో ఎలాంటి అవరోధాలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని అవసరమైన అంశాలను తన దృష్టికి నేరుగా తీసుకొని రావాలని కలెక్టర్లకు మంత్రి తెలిపారు.





కలెక్టర్లు నీటిపారుదల శాఖ కార్యదర్శితో నిరంతరం సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నీటిపారుదల శాఖ సిఇ వాసంతి, ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మహిళలకు వంద శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్లు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగష్టు 25 :** ఖమ్మం జిల్లాలో బీసీ మహిళలను ఆర్థికంగా స్వావలంబన కలిగిన మహిళా పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం వందశాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీ పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ సంక్షేమశాఖ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఖమ్మం జిల్లాలో ఈ పథకాన్ని పారదర్శకంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పథకం క్రింద జిల్లాలోని ప్రతి శాసనసభ నియోజక వర్గానికి 1,000 ఆటోమేటిక్ కుట్టు మిషన్లు చొప్పున, ఒక్కో యూనిట్ విలువ 12 వేలు 100 శాతం ఉచిత సబ్సిడీపై అర్హులైన బీసీ మహిళలకు అందజేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే మహిళలు బీసీ వర్గానికి చెందిన నిరుద్యోగ మహిళలై ఉండాలని, 18 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని పేర్కొన్నారు. నిరాశ్రయులు, వితంతువులు, ఒంటరి మహిళలు, అనాథలు, అలాగే మేరా/మేరు (వీజు=ూ/వీజు=ఖ) కమ్యూనిటీకి చెందిన మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షలకు, పట్టణ ప్రాంతాల్లో రూ. 2.00 లక్షలకు మించకూడదని, తెల్ల రేషన్ కార్డు/ఫుడ్ సెక్యూరిటీ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే ఈ పథకం క్రింద అవకాశం ఉంటుందని, కుట్టు వృత్తిలో నైపుణ్యం కలిగిన వారికి, అలాగే కనీస ప్రాథమిక అక్షరాస్యత ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హులైన బీసీ మహిళలు సెప్టెంబర్ 13వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తులను "ప్రశీఎఎం.ఎస్త్రప్త.ప్రశీజ.అఅ పోర్టల్ ద్వారా సమర్పించాలని తెలిపారు. అర్హత కలిగిన బీసీ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్దేశిత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కోరారు.

## ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం పోస్టర్లను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్ టౌన్, ఆగస్టు25(ది క్రైమ్ న్యూస్):** పేదలపై విద్యుత్ భారాన్ని తగ్గించడం, తద్వారా కర్బన ఉద్గారాలు,వాతావరణ కాలుష్యాన్ని నివారించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని తీసుకువచ్చిందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. జైవిక్ కంపెనీ భాగస్వామ్యంలో తెలంగాణలో ఈ పథకాన్ని అమలు చేయడానికి మారుతి ఏజెన్సీస్ ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. మారుతి ఏజెన్సీస్ నిర్వాహకుడు తిప్పారపు ఆంజనేయులు, ఆ సంస్థ ప్రతినిధులు దేవోజు వెంకటరమణాచారి, తిప్పారపు రవివర్మ లతో కలసి ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం పోస్టర్లను మంగళవారం ఇక్కడ ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2027 మార్చి నాటికి దేశంలోని కోటి కుటుంబాలకు సౌర విద్యుత్ అందించే లక్ష్యంతో కేంద్రం పనిచేస్తున్నదని తెలిపారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద రూఫ్ టాప్ సోలార్ స్కీమ్ గా ఆయన అభివర్ణించారు. ఈ పథకం కింద ప్రతి కుటుంబానికి సగటున రూ. 77,800 సహాయం అందుతుందన్నారు. ఒక కిలో వాట్ వరకు రూ. 30,000, రెండు కిలోవాట్లకు రూ. 60000, మూడు కిలోవాట్లకు 78 వేల సబ్సిడీ లబ్ధిదారులకు లభిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా తమ గృహాలకు అవసరమైన విద్యుత్తును వాడుకొని మిగిలిన విద్యుత్తును లబ్ధిదారులు డిస్కంలకు విక్రయించడం ద్వారా ఆదాయం పొందవచ్చని సూచించారు. ఈ పథకానికి సంబంధించిన వివరాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన మారుతి ఏజెన్సీస్ నిర్వాహకులను కోరారు.

## జాతీయ లోక్ అదాలత్ విజయవంతానికి సమన్వయంతో పనిచేయాలి: జడ్జి యేగి జానకి



**ధర్మపురి, ఆగష్టు 25 (ది క్రైమ్ న్యూస్):** సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించదగిన క్రిమినల్ కేసులను గుర్తించి, వాటి పరిష్కారంపై ధర్మపురి కోర్టు జడ్జి యేగి జానకి పోలీసు అధికారులు, లీగల్ ఎయిడ్ కౌన్సెల్‌తో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి యేగి జానకి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించదగిన క్రిమినల్ కేసులను ముందుగానే గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. పెండింగ్ కేసుల్లో సాక్షులను కోర్టుకు హాజరుపరచడం, నాన్-బైలబుల్ వారంట్లను అమలు చేయడం, నిందితులకు సమ్మన్లు జారీ చేయడం తదితర అంశాలపై ఈ సందర్భంగా ఆమె చర్చించారు. లోక్ అదాలత్‌ను విజయవంతంగా నిర్వహించి, కక్షిదారులకు త్వరితగతిన న్యాయం అందేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని జడ్జి జానకీ సూచించారు. ఈ సమావేశంలో ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డి, ధర్మపురి ఎస్ఐ సదకర్, వెల్గటూర్ ఎస్ఐ ఉదయ్, బుగ్గారం ఇన్‌చార్జి ఎస్ఐ రవీందర్, ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎస్ఐ జలీం, లీగల్ ఎయిడ్ కౌన్సెల్ జాజాల రమేష్ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.


## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి: ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**తిమ్మాపూర్, ఆగస్టు25(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన వనమహొత్సవంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని మొక్కలు నాటారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ....వాతావరణ మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వర్షపాతం అసమతుల్యత వంటి సమస్యలకు పర్యావరణ కాలుష్యం కూడా ఒక కారణమని, భవిష్యత్తులో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేలా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు బాధ్యతగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబం కనీసం కొన్ని మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరారు. మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ, ఆహ్లాదకరమైన వాతావరణం, భూగర్భ జలాల పరిరక్షణకు కూడా దోహదపడుతుందని పేర్కొంటూ వన మహోత్సవంలో ప్రజలు అధిక సంఖ్యలో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎంపీడీవో మల్హోత్రా, ఎంపీఓ శ్రీనివాస్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బండారి రమేష్ గౌడ్ , నుస్తులాపూర్ పాక్స్ చైర్మన్ మొరపల్లి రమణారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, స్థానిక సర్పంచ్ పొన్నాల సంపత్, ఉప సర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి, జి పి ఏపీఎం సంపత్, ఫారెస్ట్ జిల్లా రేంజ్ ఆఫీసర్, డీఆర్ఓ కిరణ్మయి, చైతన్య ఆనంద్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అన్వర్ హుసేన్, నాయకులు కుంట రాజేందర్ రెడ్డి, శ్రీగిరి రంగారావు, అల్లాడి రఘునాథరావు, బైరి చంద్రమౌళి, గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, కొండల్ రెడ్డి, అంకూస్, పోతుగంటి శ్రీనివాస్, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్స్, మాత్మ నగర్ పాఠశాల విద్యార్థులు తదితరులు వనమహొత్సవంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్కారులో రైతాంగానికి పెద్దపీట...


- వ్యవసాయ మార్కెట్లో రైతులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు..
- రూ. 1.39 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం - రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రైతాంగానికి పెద్దపీట వేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పట్ల చిత్తశుద్ధితో పని చేస్తున్నారని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో రూ. 1.39 కోట్ల నిధులతో డ్రైన్ ప్లాట్ ఫాం, మరుగుదొడ్ల బ్లాక్ నిర్మాణాలకు మార్కెట్ చైర్మన్ మరియు స్థానిక నాయకులతో కలిసి విప్ విజయ రామరావు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో రూ. 1.39 కోట్లతో డ్రైన్ ప్లాట్ ఫామ్ మరియు నూతన టాయిలెట్స్ నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసుకోవడం జరిగిందని వ్యవసాయ మార్కెట్లో రైతులకు అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు అన్ని విధాలుగా మోసపోయారని కానీ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు గింజ కటింగ్ లేకుండా సజావుగా కొనుగోళ్లు జరుగుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ సర్కారు హయంలో రైతులకు కాళేశ్వరం ప్రాజెక్టుతో సంబంధం లేకుండా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించామని గత పాలకుల హయంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారానే సాగునీరు అందుతుందని కల్లబొల్లి మాటలు చెప్పి పబ్బం గడిపారని చివరికి తీరా కాళేశ్వరం కాస్తా కూళేశ్వరం అయిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, డైరెక్టర్లు, సింగిల్ విండో చైర్మన్లు, పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో మొక్కలు నాటిన సర్పంచ్

### రేండ్ల శారదకుమారస్వామి



**రామగిరి, ఆగస్టు 25(ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించడంతో పాటు భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు మొక్కలను విరివిగా నాటి సంరక్షించాలని సర్పంచ్ సూచించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను గ్రామ ప్రజలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఉప్పులేటి ప్రదీప్, ఉపసర్పంచ్ కస్ప మహేందర్, ఐ కె పి సి సి బండి శ్రీధర్, ఫీల్డ్ అసిస్టెంట్ కొమురయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల ఆర్థికాభివృద్ధికి బ్యాంకులు సహకరించాలి

**మేడ్చల్, ఆగస్టు 25( ది క్రైమ్ న్యూస్ ):** ప్రజల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం, బ్యాంకులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన డిసీసీ, డీఎల్ఆర్సీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాలకు ఆర్థిక చేయూత అందించి వారి అభ్యున్నతికి బ్యాంకులు సహకరించాలని సూచించారు. బ్యాంకులు నిర్దేశిత రుణ లక్ష్యాలను సాధించడంతో పాటు ఆర్థికంగా వెనుకబడిన వారికి రుణాలు అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డిసీసీ సమావేశాలకు హాజరయ్యే బ్యాంకర్లు పూర్తి సమాచారంతో రావాలని ఆదేశించారు. సమావేశంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పేద, బలహీన వర్గాలకు బ్యాంకులు అండగా నిలవాలని కోరారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలను సకాలంలో మంజూరు చేసి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. రుణాల మంజూరులో ఎలాంటి అదనపు ఛార్జీలు విధించరాదని స్పష్టం చేశారు. బ్యాంకుల్లో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించి సౌకర్యవంతమైన విధానాన్ని అమలు చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, ఇతర బలహీన వర్గాలకు అందుబాటులో ఉన్న వివిధ రుణ పథకాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ముద్ర, పీఎం విశ్వకర్మ, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, ఎంఎస్ఎంఈ, ర్యాంప్ వంటి పథకాల ద్వారా యువత, మహిళలు, స్వయం ఉపాధిదారులకు రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళా సంక్షేమం, సాధికారతకు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. రుణాలపై లబ్ధిదారులకు ఉన్న సందేహాలను బ్యాంకు అధికారులు నేరుగా సంప్రదించి నివృత్తి చేయాలని కోరారు. బ్యాంకింగ్ సేవల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ప్రశ్నించారు.





సమస్యలను పరిశీలించి త్వరలో పూర్తి వివరాలు అందజేస్తామని అధికారులు తెలిపారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, బ్యాంకర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు చందర్ రావు నిరాహార దీక్షకు కరీంనగర్ జిల్లా బిజెపి నేతల సంఘీభావం

**- హైదరాబాదులో చేపట్టిన నిరాహార దీక్ష కు తరలి వెళ్లి, దీక్షలో పాల్గొన్న బిజెపి నేతలు, జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం**



**కరీంనగర్ టౌన్, ఆగస్టు25(ది క్రైమ్ న్యూస్):** ఫీజుల బకాయి, బిజెపి లడాయి కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు చేపట్టిన రెండు రోజుల నిరాహార దీక్షకు కరీంనగర్ జిల్లా బిజెపి శ్రేణులు సంపూర్ణ సంఘీభావం తెలిపారు. కరీంనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సాయిని మల్లేశం నేతృత్వంలో మంగళవారం రోజున జిల్లాకు చెందిన పలువురు ప్రముఖ నాయకులు రాష్ట్ర అధ్యక్షులను కలిశారు. రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు చేపట్టిన నిరాహార దీక్షకు జిల్లా తరపున ఘనంగా సంఘీభావం ప్రకటిస్తూ, ఆయనను నేరుగా కలిసి తమ మద్దతును తెలియజేసి నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విషయంలో మొండివైఖరి వీడి, తక్షణం బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ను ఆగం చేసి చెలగాటమాడు తామంటే బిజెపి చూస్తూ ఊరుకోదని , విద్యార్థులకు అండగా నిలిచి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు నేతృత్వంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రావును కలిసిన వారిలో బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం తో పాటుగా పాటు , మాజీ అధ్యక్షులు గంగాడి, రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,గుర్రాల వెంకట్ రెడ్డి పుప్పాల రఘు, బోరి జితేందర్, నరసింహ రాజు, గుంజెటి శివ, విమల్ జి. రమేష్ రాహుల్ ,పి. రమేష్ ,గుర్రం వెంకటేష్, మనోహర్, ఆడిచెర్ల రాజు, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరెళ్ల ప్రవీణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సంగా నరేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ , కిసాన్ మోర్చా అధ్యక్షుడు మోతే గంగారెడ్డి, మండల అధ్యక్షులు నికేష్ రవీందర్, పరశురామ్ నరేష్, తిరుపతి, రాజు కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి లు ఉన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ఘనంగా ఓనం ఉత్సవాలు




**కరీంనగర్ టౌన్, ఆగస్టు25(ది క్రైమ్ న్యూస్):** కేరళలో అత్యంత వైభవంగా జరుపుకునే ముఖ్యమైన పండుగ ఓనం పండుగని, ఇది మహాబలి చక్రవర్తి జ్ఞాపకార్థం, ఆయన ప్రజలపై చూపిన ప్రేమకు ప్రత్యేకంగా భావిస్తారని ఒక గొప్ప నమ్మకం. ఈ పండుగ పంటల పండుగగా కూడా వసిద్ధ చెందినదని పాఠశాల నిర్వాహకులు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఓనం పండుగ పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓనం పంటల పండుగగా కూడా ప్రసిద్ధి చెందినదని, ఇళ్ళ ముందు పూలతో అందంగా పూకలం ఏర్పాటు చేస్తారని అదేవిధంగా పడవల పోటీలు ఓనం వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని వారు చెప్పారు.పాఠశాలలో ఓనం పండుగ పురస్కరించుకొని ప్రత్యేక వేడుకలకు విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి వేడుకలకు వన్నె తెచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగల ద్వారా అష్టైశ్వర్యాలతో పాటు ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని వారు చెప్పారు. భారతదేశం అనేక రకాల పండుగలకు గొప్ప నిలయమని మరియు పండగల ద్వారా మన భారతదేశంలో నేటికీ ఐక్యత కొనసాగుతుందని వారు కొనియాడారు.ఓనం పండుగ సందర్భంగా ప్రాంగణాన్ని చాలా చక్కగా అలంకరించి పండుగ వాతావరణాన్ని రెట్టింపు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన సర్పంచ్ జ్యోతి ఉపసర్పంచ్ బానోతు కొండ



**మధిర ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్): ఆగస్టు 26:** మధిర నియోజకవర్గ బోనకల్ మండలలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి కె. రాజేశ్వరి, డీపీఓ శ్రీనివాసరావు హాజరై అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నూతన రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులకు వారు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బానోతు కొండ, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పార్టీలకు అతీతంగా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుండపనేని సుధాకర్‌రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలి దుర్గారావు, బీజేపీ పార్టీ నాయకులు గుగులోతు నాగేశ్వరరావు, సీపీఐ నాయకులు శ్రీనివాసరావు పాల్గొని లబ్ధిదారులకు శు భాకాంక్షలు తెలిపారు. అలాగే గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు శేషు, మీరా షేక్, పొట్టు వెంకటేశ్వర్లు, శ్రీను, ఉప్పర శ్రీను, మాజీ ఎంపీపీ గుగులోతు శ్రీను తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు నూతన రేషన్ కార్డులు అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## సామాజిక న్యాయానికి బి.పి.మండల్ చేసిన సేవలు చిరస్మరణీయం



**కరీంనగర్ టౌన్, ఆగస్టు25(ది క్రైమ్ న్యూస్):** సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం విశేషంగా కృషి చేసిన మహనీయుడు బి.పి. మండల్ జయంతి సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో తెలంగాణ రక్షణ సేన బిసి విభాగం అధ్యక్షుడు శ్రీరాముల రమేష్ ఆధ్వర్యంలో బి.పి మండల్ చిత్రపాఠానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా పార్టీ బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ దేశంలో సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో బి.పి. మండల్ చేసిన కృషి చారిత్రాత్మకమైనదని పేర్కొన్నారు. ఆయన నేతృత్వంలోని మండల్ కమిషన్ సిఫారసులు వెనుకబడిన వర్గాల రాజకీయ, విద్యా, ఉద్యోగ అవకాశాలకు కొత్త దిశను చూపించాయని వారు అన్నారు.సామాజిక అసమానతలు తొలగి, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు, అవకాశాలు లభించేలా ప్రభుత్వాలు మరింత కృషి చేయాలని డిమాండ్ చేశారు. బి.పి. మండల్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరూ ముందు ఉండాలని అదే మన బాధ్యత అని తెలిపారు.సామాజిక న్యాయం కోసం పోరాడిన బి.పి. మండల్ ఆశయాలను కొనసాగిస్తూ, అణగారిన, వెనుకబడిన వర్గాలకు న్యాయం జరిగే వరకు తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత నాయకత్వంలో ప్రజల తరపున పోరాడుతామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, జిల్లా పార్టీ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, కుతాడి శ్రీనివాస్, బసవేణి రాజేందర్, గర్షకుర్తి విద్యాసాగర్, పుసాల పవన్, నూతి చరణ్, కొత్వాల అశోక్, యం.డి హుస్సేన్, జిల్లా మహిళ విభాగం నాయకురాలు జంగ అపర్ణ, యండి సల్మా, దాసరి అంజలి, నేరెల్ల గంగా, యండి శాభాన తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా మారిన బీసీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల






**నల్గొండ ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** నిడమనూరు నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నిడమనూరు మండల కేంద్రంలో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే బీసీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు ఘనంగా స్వాగత వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్సీఓ స్వప్న, నిడమనూరు సబ్ రిజిస్ట్రార్ దేవానంద్, మహాత్మా జ్యోతిబాపూలే బీసీ రెసిడెన్షియల్ స్కూల్ వేంపాడు ప్రిన్సిపాల్ రాజశేఖర్ హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్. మాధవిలత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన విద్యార్థులకు ఆమె ఆత్మీయ స్వాగతం పలికారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ఆటపాటలతో కళాశాల ప్రాంగణం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఏటీపీ కుమార్, ఎన్ఎస్ఎస్ ఇన్‌చార్జి డాక్టర్ మహేందర్, వార్డెన్ లలిత, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లలితపూర్ గ్రామంలో 'భూ భారతి' రీ-సర్వే అవగాహన సదస్సు

**ప్రతిరోజూ 20 నుండి 30 ఎకరాల భూమి కొలతలు: తహశీల్దార్ విజయ్ కుమార్**



**కరీంనగర్ టౌన్, ఆగస్టు25(ది క్రైమ్ న్యూస్):** మానకొండూర్ మండలం లలితపూర్ గ్రామంలో మంగళవారం రోజున 'భూ భారతి' రీ-సర్వే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తహశీల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ, భూముల రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు ప్రకటించారు. రీ-సర్వే పనుల్లో భాగంగా ప్రతిరోజూ 20 నుండి 30 ఎకరాల వరకు భూములను కొలిచి, వాటి హద్దులను ఖచ్చితంగా నిర్ణయించడం జరుగుతుంది. సర్వే అధికారులు గ్రామాల్లోకి వచ్చినప్పుడు రైతులందరూ తమ భూముల వద్ద ఉండి, హద్దుల గుర్తింపు ప్రక్రియలో పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. వివాదాలు లేని సర్వే: ఎలాంటి ఇబ్బందులు, తగాదాలు లేకుండా సర్వే సజావుగా సాగేలా రైతులందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్వేయర్ జీవన్ రెడ్డి, లైసెన్స్ సర్వేయర్ వేణు, ఆర్ ఐ అశోక్, కార్యదర్శి జీవిత, జీపీఓ రజిత, మర్రి ఓదెలు, లలితపూర్ గ్రామ సర్పంచ్ పుల్లూరి శారద-శ్రీనివాస్ ఉప సర్పంచ్ మర్రి కుమార స్వామి,వార్డు సభ్యులు :మార్క రాజయ్య, దాడి లక్ష్మి, సంద్ర మమత, తాళ్ల రవివర్మ,ఎల్కపెల్లి ప్రేమ్ కుమార్, బల్ల లక్ష్మి, కాల్వ జ్యోతి, పాటు స్థానిక రైతులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆగస్టు 29, 30న సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ జిల్లా రాజకీయ తరగతులు



**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 25:** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా రాజకీయ తరగతులు ఆగస్టు 29,30 శని, ఆదివారాలలో ఉ. 9గం కు పాలేరు డివిజన్, రూరల్ మండలం,ఎం వెంకటాయపాలెంలో నిర్వహిస్తున్నామనీ పార్టీ జిల్లా కార్యదర్శి సి వై పుల్లయ్య తెలిపారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోకినేపల్లి వెంకటేశ్వరరావు క్లాసులను ప్రారంభించి ప్రసంగిస్తారని తెలిపారు.ఈ క్లాసులకు డివిజన్,మండల, గ్రామ కార్యదర్శులు, ముఖ్యులు హాజరు కావాలని జిల్లా కమిటీ నిర్ణయించినదనీ అయన తెలిపారు.ఆగస్టు 29న భౌతిక వాదం చారిత్రక పరిణామం గుర్రం అచ్చయ్య, పార్టీ కార్యక్రమం కామ్రేడ్ ఎం హన్మే ష్, పార్టీ నిర్మాణం పనివిధానం రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సరుకు శ్రమ అదనపు విలువ ఆవుల అశోక్ బోధిస్తారనీ అయన తెలిపారు. ఎంపిక చేసిన డెలిగేట్స్ సకాలంలో హాజరు కావాలని అయన కోరారు.

## వన మహోత్సవంతోనే భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తు..


**- మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత రామనాథం - తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**



**మధిర ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):ఆగస్టు 25** మన నేలను, గాలిని, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మొక్కలు నాటాలని, దాన్ని కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా భావితరాలకు అందించే గొప్ప కానుకగా భావించాలని కోరారు.మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆమె స్వయంగా పాల్గొని మున్సిపల్ కార్యాలయంలో మొక్కలు నాటి అనంతరం 4వార్డ్ లో మొక్కల పంపిణీ చేసినారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,చెట్లు మన ప్రాణవాయువుకు మూలాధారమని,పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టాలంటే ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు కనీసం ఒక మొక్కనైనా నాటి,దాన్ని కంటికి రెప్పలా సంరక్షించాలని పిలుపునిచ్చారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మధిర పట్టణాన్ని పచ్చటి హరిత వనంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మున్సిపాలిటీ పరిధిలో ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యమిస్తోందని,నాటిన ప్రతి మొక్కను పరిరక్షించే బాధ్యతను స్థానిక ప్రజలను కలుపుకొని యంత్రాంగం ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు.పచ్చదనం పెంపొందించడంలో మధిర పట్టణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలబెడతామని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రకృతిని ప్రేమిస్తూ, ప్రభుత్వ పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములయ్యే ప్రతి పౌరుడికి ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.సామ్యూల్ పాల్, వైస్ చైర్మన్ కోన ధని కుమార్, కౌన్సిలర్లు,అధికారులు, ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శిక్షకురాలుగా నేర్పించుటకు మహిళల నుండి దరఖాస్తుల ఆహ్వానం

**పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం**



**రామగిరి, ఆగస్టు 25(ది క్రైమ్ న్యూస్):-** రామగుండం-త్రీ , అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సింగరేణి సేవా సమితి అధ్వర్యంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్వహించనున్న టైలరింగ్, మగ్గంవర్క్స్, స్పోకెన్ ఇంగ్లీష్, జూట్ బ్యాగ్స్ తయారీ మొదలగు నైపుణ్యాభివృద్ధి కోర్సుల శిక్షకురాలుగా నేర్పించుటకు ఆసక్తి, అర్హత, అనుభవం గల సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలు, పరిసర గ్రామాల మహిళల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. దరఖాస్తుతో పాటు సంబంధిత విభాగంలో అనుభవ ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డ్, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు జతచేసి రామగుండం-త్రీ ఏరియా జీ.ఎం.కార్యాలయంలోని పర్సనల్ విభాగం నందు తేది: 05-09-2026. సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలని కోరారు.ఇతర పూర్తి వివరాలకై ఏరియా పర్సనల్ విభాగం నందు సంప్రదించాలని తెలిపారు.

# నిర్దోషికి శిక్ష పడకుండా కాపాడిన రంగన్న దర్యాప్తు అద్భుతం

**మేడ్చల్, ఆగస్టు 25 (ది క్రైమ్ న్యూస్):** నేరస్తులకు శిక్ష పడేలా చేయడంతోపాటు నిర్దోషులకు అన్యాయం జరగకుండా కాపాడటం కూడా పోలీసుల విధి నిర్వహణలో ఎంతో కీలకమని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి అన్నారు. కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కురువ పూజారి రంగన్న దర్యాప్తు ప్రతిభను గుర్తించిన కమిషనర్ సుమతి ఉత్తమ దర్యాప్తు అవార్డును అందజేశారు. ఓ కేసులో సంబంధం లేని వ్యక్తిని దోషిగా చిత్రీకరించి కేసులో ఇరికించేందుకు బాలిక చేసిన తప్పుడు ఆరోపణలను రంగన్న దర్యాప్తు ద్వారా వెలుగులోకి తెచ్చారు. ఆరోపణలపై అనుమానం రావడంతో కుషాయిగూడ నుంచి చర్లపల్లి, నాగారం, రాంపల్లి చౌరస్తా, బండ్లగూడ మీదుగా కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని కీసరగుట్ట వరకు ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు. సీసీ కెమెరాల ఆధారాలు, ఇతర వివరాలను సమగ్రంగా పరిశీలించి బాలిక చేసిన ఆరోపణలు వాస్తవం కాదని గుర్తించారు. దీంతో కేసుతో సంబంధం లేని నిర్దోషి వ్యక్తిని కాపాడటంలో కీలక పాత్ర పోషించారు. నేరస్తులను గుర్తించేందుకు దర్యాప్తు చేయడం ఎంత ముఖ్యమో, నిర్దోషులు అనవసరంగా కేసుల్లో ఇరుక్కోకుండా వాస్తవాలను వెలికితీయడం కూడా అంతే ముఖ్యమని కమిషనర్ సుమతి పేర్కొన్నారు. ఈ కేసులో రంగన్న చూపిన చిత్తశుద్ధి, పట్టుదల, సాంకేతిక ఆధారాలను వినియోగించిన తీరు అభినందనీయమన్నారు. గతంలోనూ పలు కేసుల దర్యాప్తులో ఉన్నతాధికారులకు కీలకంగా సహకరించి రంగన్న పలుమార్లు ప్రశంసలు అందుకున్నారని తెలిపారు. తాజా కేసులోనూ సమగ్ర దర్యాప్తుతో నిర్దోషిని కాపాడి పోలీసుల విధి



నిర్వహణలో చిత్తశుద్ధిని చాటుకున్నారని అభినందించారు. అవార్డు అందుకున్న హెడ్ కానిస్టేబుల్ రంగన్నను కమిషనర్ సుమతి, పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.

## పన్నూర్ సమస్యల పరిష్కారానికి సర్పంచ్ చిందం మహేష్ జీఎం సుంకరి మధుసూదన్‌కు వినతిపత్రం అందజేత

### బస్‌షెల్టర్ల పరిశుభ్రత, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, ఐమాక్స్ లైట్ల ఏర్పాటుకు విజ్ఞప్తి



**రామగిరి, ఆగస్టు 25(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్ మంగళవారం ఆర్జీ--త్రీ జీఎం కార్యాలయంలో జీఎం సుంకరి మధుసూదన్ వినతిపత్రం అందజేశారు. గ్రామ ప్రజలు, సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను జీఎం దృష్టికి తీసుకెళ్లి, తక్షణమే పరిష్కరించాలని కోరారు. బస్‌షెల్టర్లను పరిశుభ్రంగా ఉంచాలి: పన్నూర్ సెంటర్, శ్రీలంక కోటర్స్ వద్ద ఉన్న సింగరేణి బస్‌షెల్టర్లలో చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్రంగా మారిందని తెలిపారు. వర్షాకాలంలో నీరు నిలిచిపోవడంతో పాటు దోమల బెడద పెరుగుతోందని పేర్కొంటూ, వెంటనే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని కోరారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి శాశ్వత పరిష్కారం వకీల్‌పల్లె, విద్యానగర్ ప్రాంతాల్లోని అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలో సరైన చాంబర్లు లేకపోవడంతో మురుగునీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతోందని తెలిపారు. అవసరమైన చోట చాంబర్లు ఏర్పాటు చేసి, డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో శుభ్రపరిచి శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. పన్నూర్--ఏఎల్‌పీ మైన్ మార్గంలో ఐమాక్స్ లైట్లు పన్నూర్ సెంటర్ నుంచి ఏఎల్‌పీ మైన్ వరకు, అలాగే గ్రామంలోని ప్రధాన రహదారులు, కూడళ్లలో రాత్రివేళల్లో సరైన వెలుతురు లేక సింగరేణి కార్మికులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామ ప్రజలు, సింగరేణి కార్మికుల సమస్యలను పరిగణనలోకి తీసుకుని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి, వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాలని సర్పంచ్ చిందం మహేష్ జీఎం సుంకరి మధుసూదన్‌ను కోరారు.

## చిన్న మొత్తాల పొదుపు ఏజెంట్ చారుగుండ్ల వి ఎల్ నరసింహారావుకు ఘన సన్మానం




**మధిర ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 26:** మధిర పోస్టల్ సబ్ డివిజనల్ పరిధిలో మధిర శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో పోస్టల్ ఇన్స్పెక్టర్ కోటేష్ ఆధ్వర్యంలో అవార్డు ఫంక్షన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఖమ్మం పోస్టల్ సూపర్నెంట్ వి వీరభద్ర స్వామి విచ్చేసినారు. మధిర ఎస్ఓ, మధిర బజార్ ఎస్ ఓ, ఎర్రుపాలెం ఎస్ ఓ, బనిగళ్ళ పాడు ఎస్ ఓ, సిరిపురం ఎస్ ఓ, బోనకల్లు ఎస్ ఓ పరిధిలో అత్యధిక వ్యాపారం చేసిన పోస్టల్ సిబ్బందికి మరియు ఏజెంట్లకి ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మధిర పట్టణంలో గత 36 సంవత్సరాల నుంచి చిన్న మొత్తాల పొదుపు ఏజెంట్గా పని చేస్తూ అత్యధిక వ్యాపారం చేసిన చారుగుండ్ల వి ఎల్ నరసింహారావుకు ఖమ్మం సూపర్నెంట్ వి వీరభద్ర స్వామి, పోస్టల్ ఇన్స్పెక్టర్ కోటేష్ చే అప్రిషియేషన్ సర్టిఫికెట్, మెమెంటో మరియు దుశాల్వాతో ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బంధుమిత్రులు, ఖాతాదారులు నరసింహారావు ను అభినందించడం జరిగింది.

## రాష్ట్ర స్థాయి పురస్కారం అందుకున్న తిరుపతి



**రామగిరి, ఆగస్టు 25(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం జూలపల్లి మల్లికార్జున దేవాలయం ఒగ్గు పూజారి ఎల్లబోయిన పెద్ద తిరుపతి కి మరియు రామగిరి మండలం బేగంపేట్ గ్రామానికి చెందిన చీర్ల మల్లయ్య లకు ఒగ్గు కథలో రాష్ట్ర స్థాయి పురస్కారం ప్రదానం చేయడం జరిగింది. తెలంగాణ జానపద కళా వారసత్వంలో విశిష్ట స్థానాన్ని కలిగిన ఒగ్గు కథ కళారూపానికి, దాని కళాకారులకు గౌరవం కల్పించే ఉద్దేశంతో "ఒగ్గు కథ యూనివర్స్ 2025 ఆనర్స్" కార్యక్రమం యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించబడింది. తెలంగాణ వ్యాప్తంగా ఎంపికైన 25 మంది ప్రముఖ ఒగ్గు కథ కళాకారులను వారి కళా సేవలు, అంకితభావం మరియు తరతరాలుగా ఒగ్గు కథను పరిరక్షిస్తూ వస్తున్న కృషికి గుర్తింపుగా ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఒగ్గు కథ చరిత్రలో ఈ కార్యక్రమం ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిందని పలువురు ప్రముఖులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అతిథులందరూ 25 మంది ఒగ్గు కథ కళాకారులను ఘనంగా సన్మానించి, వారి సేవలను అభినందించారు. తెలంగాణ సంస్కృతి, చరిత్ర, ఆధ్యాత్మికత మరియు ప్రజల జీవన విధానాన్ని తరతరాలకు చేరవేస్తున్న ఒగ్గు కథ కళాకారులను గుర్తించి గౌరవించడం ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. ఒగ్గు కథ వంటి సాంప్రదాయ కళారూపాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా "గాడ్స్ ఇన్ ది వాయిస్ " అనే ఒగ్గు కథపై రూపొందించిన తొలి డాక్యుమెంటరీ చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ కుమారస్వామి, సెలక్షన్ కమిటీ హెడ్ సింగారపు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటుడు బలగం సుధాకర్ రెడ్డి; ప్రొఫెసర్ వెంకట రమణ, మెచినేని శ్రీనివాసరావు, జ్యోతి రెడ్డి ఫౌండేషన్;; డాక్టర్ రావుల కృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్; ప్రొఫెసర్ జోలీ పుతుశ్శేరి, తదితర ప్రముఖులు హాజరయ్యారు.

## కల్వచర్ల ఆలయాల పరిరక్షణ కమిటీ సమావేశం

### -నూతన కమిటీ పునర్నిర్మాణం -ఆధ్యాత్మిక గ్రామంగా, భక్తులందరూ దైవ కృపను పొందేలా కమిటీ పనిచేయాలి -సర్పంచ్ రేండ్ల శారద

**రామగిరి, ఆగస్టు 25(ది క్రైమ్ న్యూస్):-** కల్వచర్ల గ్రామంలో ఈరోజు ఆలయాల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. గ్రామ సర్పంచ్ రేండ్ల శారద అధ్యక్షతన, చైర్మన్ రేండ్ల కుమారస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో గ్రామంలోని ఆలయాల అభివృద్ధిపై పలు అంశాలు చర్చించి తీర్మానాలు చేయడం జరిగింది. వేణుగోపాల స్వామి ఆలయ పూజారి శ్రీ కంజర్ల సాగర్ గత ఐదు నెలలుగా స్వంత కారణాలతో ఆలయ పూజా కార్యక్రమాలు నిర్వహించలేకపోతున్నారని, వారి కుటుంబ సభ్యులు లిఖితపూర్వకంగా వేరే పూజారిని నియమించుకోవాలని కోరినందున, ఆలయ పూజా కార్యక్రమాల నిరంతర కొనసాగింపు నిమిత్తం కొత్త పూజారిని నియమించాలని ఏకగ్రీవంగా తీర్మానించడమైనది. ప్రస్తుత ఆలయాల అభివృద్ధి, పూజా కార్యక్రమాల గురించి తగు నిర్ణయాలు తీసుకోవడానికి, యాక్టివ్ గా ఉన్న సభ్యులతో కమిటీని పునర్నిర్మించేందుకు ప్రస్తుత కమిటీని రద్దు చేయాలని నిర్ణయించడం జరిగింది. ఈ నిర్ణయం ప్రకారం గ్రామంలోని ప్రముఖులను సంప్రదించి, ఆసక్తి, అర్హత కలిగి ఆలయాల అభివృద్ధికి సేవాభావంతో పనిచేసే సభ్యులతో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. నూతన కమిటీలో చైర్మన్ గా కుమారస్వామి/వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా బూరుగు రాజగోపాల్ గౌడ్, సంయుక్త కార్యదర్శిగా బొంకూరి పోశం, సహాయ కార్యదర్శులుగా ఈరు కుమార్, మెట్టు సతీష్, ఒర్రె మల్లయ్య, బర్ల కుమార్, దొడ్డిపేట కనకయ్య, కోశాధికారిగా చెల్పూరి ఓదెలు, సభ్యులుగా రేండ్ల వెంకటనారాయణ, కొత్త కమలాకర్, గంట తిరుపతిరెడ్డి, బండి చంద్రయ్య, కట్ట కొండయ్య, రేండ్ల రమేష్, సమ్మెట రమేష్, ఐదులాపురం అజయ్, ముప్పిడి రమేష్, కామిని శ్రీనివాస్, నిడదవోలు కృష్ణారావు, తోట ప్రసాద్, బొనగాని హరీష్ గౌడ్,సలహాదారులుగా యండి.మంజూర్, రేండ్ల అశోక్, బొల్లవరం వాసుదేవరావు, వీరబోయిన రాజమౌళిగౌడ్, వీరగోని శ్రీనివాస్ గౌడ్/రాజయ్యలను ఎన్నుకున్నారు.

## ఇల్లు లేని పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రజా ప్రభుత్వం



**నల్గొండ ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):ఆగస్టు 25:** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీ 7వ వార్డుకు చెందిన జూపల్లి ధనమ్మ--రామలింగయ్య దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ.. ఇల్లు లేని పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు పక్కా ఇళ్లను అందిస్తున్నట్లు తెలిపారు. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి నియోజకవర్గంలోని ఇల్లు లేని పేద కుటుంబాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా కృషి చేస్తున్నారని చైర్మన్ పేర్కొన్నారు. పేదల కష్టాలను గుర్తించి వారి సొంతింటి కలను నెరవేర్చేందుకు ఎమ్మెల్యే చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు కేవలం ఇల్లు మాత్రమే కాకుండా ఆత్మగౌరవంతో జీవించే భరోసా లభిస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా నూతన గృహ యజమానులు జూపల్లి ధనమ్మ--రామలింగయ్య కుటుంబ సభ్యులకు చైర్మన్ గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ సలహాదారు నకిరేకంటి సైదులు, 6వ వార్డు కౌన్సిలర్ సలహాదారు మజహార్ మోహిద్దీన్, 9వ వార్డు కౌన్సిలర్ చేరుపల్లి ముత్యాలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కూనారెడ్డి కృష్ణారెడ్డి, అన్వారుద్దీన్, గార్లపాటి మహేష్, పసుపులేటి సంతోష్, పోలె మధు, శివ, అనిల్, లక్ష్మణ్ తదితరులతో పాటు మున్సిపల్ సిబ్బంది వెంకటయ్య, సతీష్, మాస్రత్ తదితరులు పాల్గొన్నారు.

## కమాన్‌పూర్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం

### గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్



**రామగిరి, ఆగస్టు 25(ది క్రైమ్ న్యూస్):-** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని కమాన్‌పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో అర్హులైన కొంతమంది లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. గ్రామపంచాయతీ పరిధిలోని మిగతా అర్హులైన లబ్ధిదారులకు గురువారం నుంచి స్మార్ట్ రేషన్ కార్డులను పూర్తిస్థాయిలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాము, జీపీఓ రాజేందర్, ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీక్ సోహెల్, వార్డు సభ్యులు గుంజపడుగు నవీన్, పంజా సాయిరాం, పచ్చునూరి రాజ్‌కుమార్, మేరుగు కుమార్, రేషన్ డీలర్ శంకరమ్మ, గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి



**మధిర ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 25:** మధిర మండలం ఇల్లూరు గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఇల్లూరు గ్రామ సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి. ఈ సందర్భంగా గ్రామంలో విస్తృతంగా మొక్కలు నాటే విధంగా ఏర్పాట్లు చేశారు. ప్రతి ఇంటికి ఒక మొక్క నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెంచాలని సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు, వీఓ సీత, చైర్మన్ నిర్మల జ్యోతి, ఈజీఎస్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## కల్వల రామచంద్రన్న కుమార్తె రిసెప్షన్ వేడుకలో సందడి చేసిన దళిత సంఘాల నాయకులు



**కరీంనగర్ టౌన్, ఆగస్టు 25(ది క్రైమ్ న్యూస్):** దళిత సంఘాల ప్రతినిధులు, అందరూ ఒకే వేదికపై కలిసి తమ ఐక్యతను చాటారు. కరీంనగర్‌కు చెందిన ప్రముఖ నాయకులు కల్వల రామచంద్రన్న కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుక మంగళవారం రోజున స్థానిక అన్విత గార్డెన్‌లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి కరీంనగర్ జిల్లాలోని వివిధ దళిత సంఘాల ముఖ్య నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వేడుకలో అందరూ ఒకరినొకరు కలుసుకుని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారికి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ శుభం జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం దళిత సంఘాల నాయకుల కలయికతో ఎంతో ఉత్సాహంగా సాగింది.

## కృష్ణాపురం గ్రామంలో వనమహోత్సవం




**మధిర ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 25:** మధిర మండలం కృష్ణాపురం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రహదారుల వెంట మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, సర్పంచ్ భూక్యా నాగేశ్వర్ రావు,జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు,తన్నీరు రామకృష్ణ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

## పన్నూర్‌లో ఘనంగా వనమహోత్సవం



**రామగిరి, ఆగస్టు 25(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో పర్యావరణ పరిరక్షణ కోసం వనమహోత్సవం (మాస్ ప్లాంటేషన్) కార్యక్రమాన్ని నిర్వహించారు.సర్పంచ్ చిందం మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రామగిరి మండల ఎంపీడీఓ బి. శైలజ రాణి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన, స్ఫూర్తి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. మొక్కలు నాటడం ద్వారా పాఠశాల ఆవరణ మరింత పచ్చదనంతో, ఆహ్లాదకరమైన వాతావరణంగా మారనుంది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రేమలత, ఉప సర్పంచ్ కావేటి మల్లేశ్వరి, వార్డు సభ్యులు చేతి సుధాకర్, విజయ్ ప్రదీప్, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం ప్రిన్సిపాల్, విద్యార్థులు, పన్నూర్ గ్రామపంచాయతీ సిబ్బంది, ఏఎన్ఎమ్ లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సల్మాన్ ఖాన్ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**రామగిరి, ఆగస్టు 25(ది క్రైమ్ న్యూస్):-** మహదేవ్‌పూర్ మాజీ ఉప సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఎండీ సల్మాన్ ఖాన్ అనారోగ్యంతో అకస్మాత్తుగా మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సల్మాన్ ఖాన్ పార్థివ దేహానికి గులాబీ కండువా కప్పి, పూలమాల వేసి నివాళులు అర్పించిన పుట్ట మధూకర్ శైలజ దంపతులు, భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్ దంపతులు, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతిమ యాత్రలో పాల్గొని పాడెను మోసి తన ఆత్మీయతను చాటుకున్నారు. సల్మాన్ ఖాన్ మరణం బీఆర్ఎస్ పార్టీకి, మహదేవ్‌పూర్ ప్రాంతానికి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# చక్కెర ధరలకు కళ్లెం: పండుగల వేళ కొరత లేకుండా కేంద్రం చర్యలు.. 10 లక్షల టన్నుల దిగుమతికి అనుమతి

- వ్యాపారులపై 400 టన్నుల నిల్వ పరిమితి.. ఇథనాల్ వల్లే ధరలు పెరిగాయన్న వాదనను తోసిపుచ్చిన కేంద్రం



**మేడ్చల్, ఆగస్టు 25(ది క్రైమ్ న్యూస్):** దేశంలో చక్కెర ధరలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. రానున్న పండుగల సీజన్‌లో చక్కెరకు కొరత ఏర్పడకుండా, ధరలు మరింత పెరగకుండా పలు కీలక చర్యలు చేపట్టింది. జూలై 20న కిలో చక్కెర సగటు ధర రూ.48.18 ఉండగా.. ఆగస్టు 20 నాటికి రూ.55.70కు చేరింది. దీంతో మార్కెట్ పరిస్థితులను కేంద్రం నిరంతరం పర్యవేక్షిస్తోంది. అనవసరమైన ధరల పెరుగుదల, అక్రమ నిల్వలు, కృత్రిమ కొరతను అడ్డుకునేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రానున్న పండుగల సమయంలో దేశీయ మార్కెట్లో చక్కెర లభ్యతను పెంచేందుకు 10 లక్షల మెట్రిక్ టన్నుల చక్కెర దిగుమతికి కేంద్రం అనుమతించింది. చక్కెర వ్యాపారుల నిల్వలపైనా ఆంక్షలు విధించింది. ఒక్కో వ్యాపారి గరిష్ఠంగా 400 టన్నులకు మించి చక్కెర నిల్వ ఉంచకుండా పరిమితి విధించింది. నిల్వలు, మార్కెట్‌లో సరఫరా పరిస్థితిని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఇథనాల్ ఉత్పత్తి వల్లే ఇటీవల చక్కెర ధరలు పెరిగాయన్న వాదనను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చింది. ఇథనాల్ తయారీకి మళ్లిస్తున్న చక్కెర వాటా 2022--23లో సుమారు 12 శాతం ఉండగా.. 2025--26 నాటికి సుమారు 9 శాతానికి తగ్గిందని తెలిపింది. దేశంలో ఉత్పత్తి అవుతున్న ఇథనాల్‌లో దాదాపు మూడొంతులు ఇప్పుడు ధాన్యాల నుంచి, ప్రధానంగా మొక్కజొన్న నుంచి ఉత్పత్తి అవుతోందని వివరించింది. చక్కెర ధరల పెరుగుదలకు అనేక కారణాలు ఉన్నాయని కేంద్రం పేర్కొంది. ఊహించిన దానికంటే తక్కువ దేశీయ చక్కెర ఉత్పత్తి, పండుగల సీజన్‌కు ముందు పెరిగిన డిమాండ్, చెరకు పంటకు వాతావరణ పరిస్థితుల వల్ల జరిగిన నష్టం, ప్రపంచవ్యాప్తంగా చక్కెర సరఫరాలో కొరత, పరిశ్రమలోని కొన్ని వర్గాల ఊహాగానాలు, నిల్వలు తదితర కారణాలు ధరల పెరుగుదలకు దారితీశాయని తెలిపింది. చెరకు పండించే రాష్ట్రాలు తొలుత అంచనా వేసిన సుమారు 343 లక్షల మెట్రిక్ టన్నుల చక్కెర ఉత్పత్తితో పోలిస్తే.. ప్రస్తుత సీజన్‌లో ఉత్పత్తి సుమారు 306 లక్షల మెట్రిక్ టన్నులకు పరిమితమయ్యే అవకాశం ఉందని కేంద్రం వెల్లడించింది. చెరకు పంటకు రెడ్‌రాట్, టాప్‌బోరర్ తెగుళ్లతోపాటు అధిక వర్షపాతం కారణంగా పంట పొలాల్లో నీరు నిలవడం కూడా ఉత్పత్తిపై ప్రభావం చూపిందని పేర్కొంది. ఉత్పత్తి అంచనాల కంటే తక్కువగా ఉన్నప్పటికీ.. అక్టోబర్‌లో కొత్త చెరకు క్రషింగ్ సీజన్ ప్రారంభమయ్యే వరకు దేశీయ అవసరాలను తీర్చేందుకు సరిపడా చక్కెర నిల్వలు దేశంలో ఉన్నాయని కేంద్రం స్పష్టం చేసింది. ప్రపంచవ్యాప్తంగా కూడా చక్కెర ధరలు పెరుగుతున్నాయని తెలిపింది. చక్కెర సరఫరా కొరత భారత్‌కు మాత్రమే పరిమితమైన పరిణామం కాదని, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితుల ప్రభావం కూడా దేశీయ మార్కెట్‌పై పడుతోందని వివరించింది. 2026--27 సంవత్సరానికి ప్రపంచ చక్కెర కొరత సుమారు 33 లక్షల మెట్రిక్ టన్నులుగా అంచనా వేస్తున్నారు. వాతావరణ పరిస్థితులపై నెలకొన్న ఆందోళనలు ప్రపంచ చక్కెర సరఫరా పరిస్థితులను మరింత ప్రభావితం చేస్తున్నాయి. ఫలితంగా అంతర్జాతీయ చక్కెర ధరలు జూన్ 30న టన్నుకు 474 డాలర్లుగా ఉండగా.. ఆగస్టు 20 నాటికి టన్నుకు 552 డాలర్లకు పెరిగాయి. ఇథనాల్ కార్యక్రమం రైతులకు ప్రయోజనం చేకూర్చడంతోపాటు చక్కెర మిల్లులను ఆర్థికంగా బలోపేతం చేసిందని కేంద్రం తెలిపింది. భారత్ సాధారణంగా ఏడాదికి 320--340 లక్షల మెట్రిక్ టన్నుల చక్కెరను ఉత్పత్తి చేస్తుండగా.. దేశీయ వినియోగం సుమారు 280--290 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంటుంది. ఉత్పత్తి అధికంగా ఉన్న సంవత్సరాల్లో మిగులు చక్కెర నిల్వలు మిల్లుల నిధులను నిలిపివేయడంతోపాటు చెరకు రైతులకు చెల్లింపులు ఆలస్యం అయ్యే పరిస్థితి ఉండేది. అదనపు చక్కెరను ఇథనాల్ ఉత్పత్తికి మళ్లించడం ద్వారా ఈ సమస్యను అధిగమించేందుకు అవకాశం ఏర్పడిందని కేంద్రం పేర్కొంది. దీని ఫలితంగా చెరకు రైతులకు చెల్లింపులు మెరుగుపడ్డాయని తెలిపింది. ఆగస్టు 20 నాటికి 2025--26 చక్కెర సీజన్‌కు సంబంధించిన చెరకు బకాయిల్లో 97 శాతం ఇప్పటికే రైతులకు చెల్లించినట్లు వెల్లడించింది. చక్కెర మిల్లుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతో ప్రభుత్వ సబ్సిడీలపై వాటి ఆధారపడటం కూడా తగ్గిందని తెలిపింది. 2014 నుంచి 2021 మధ్య చక్కెర పరిశ్రమకు సుమారు రూ.14,600 కోట్ల సబ్సిడీ అందించగా.. 2021--22 నుంచి ఎలాంటి సబ్సిడీని ప్రకటించలేదని కేంద్రం పేర్కొంది. మరోవైపు వినియోగదారులకు చక్కెర ధరలు దీర్ఘకాలంలో పెద్దగా పెరగలేదని తెలిపింది. 2024 ఆగస్టు నుంచి 2026 జూలై మధ్య చక్కెర ధరలు సంవత్సరానికి సుమారు 3 శాతం మాత్రమే పెరిగాయని కేంద్రం వెల్లడించింది. రానున్న పండుగల సీజన్‌లో చక్కెరకు కొరత లేకుండా తగినంత నిల్వలు, సరఫరా ఉండేలా కేంద్రం అన్ని చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేసింది.

# హెచ్‌ఎంటీ నగర్ డివిజన్‌లో రెండు ఓపెన్ జిమ్‌లు ప్రారంభం



**మేడ్చల్, ఆగస్టు 25(ది క్రైమ్ న్యూస్):** హెచ్‌ఎంటీ నగర్ డివిజన్‌లో ప్రజల ఆరోగ్యం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే దిశగా రెండు ఓపెన్ జిమ్‌లు అందుబాటులోకి వచ్చాయి. అన్నపూర్ణ కాలనీ పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌తో పాటు సరస్వతి నగర్ కాలనీ పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక బీఆర్ఎస్ నాయకుడు సాయిజైన్ శేఖర్‌తో కలిసి ప్రారంభించారు. కాలనీల్లోని ప్రజలు ప్రతిరోజూ వ్యాయామం చేసుకునేందుకు వీలుగా పార్కుల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేశారు. యువత, మహిళలు, వృద్ధులు సహా అన్ని వర్గాల ప్రజలు వీటిని వినియోగించుకోవచ్చని తెలిపారు. రోజువారీ జీవితంలో వ్యాయామానికి ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ హెచ్‌ఎంటీ నగర్, నాచారం డివిజన్లలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కాలనీల అవసరాలకు అనుగుణంగా నిధులు మంజూరు చేయిస్తూ రహదారులు, డ్రైనేజీ, పార్కులు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా పార్కుల అభివృద్ధితో పాటు ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఓపెన్ జిమ్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకుని ప్రతిరోజూ వ్యాయామం చేసే అలవాటును పెంచుకోవాలని సూచించారు. కాలనీల్లో ప్రజలకు అవసరమైన మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాయిజైన్ శేఖర్, స్థానిక నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువత, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఓపెన్ జిమ్‌లు అందుబాటులోకి రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# మిస్డ్‌కాల్ వచ్చిందని తిరిగి చేస్తే డేంజర్

## - ఫోన్ ఎత్తొద్దు.. తిరిగి చేయొద్దు - సిమ్ పేరుతో నేరాలకు పాల్పడి ఇరికించే అవకాశం




**మేడ్చల్,ఆగస్టు 25( ది క్రైమ్ న్యూస్):** మిస్డ్‌కాల్ వచ్చిందని గుర్తుతెలియని నంబర్‌కు తిరిగి కాల్ చేస్తున్నారా..? అయితే ఇకపై అలా చేయొద్దని సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. గుర్తుతెలియని నంబర్ల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మిస్డ్‌కాల్స్‌పై అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా విదేశీ కోడ్‌లతో వచ్చే అనుమానాస్పద నంబర్లకు తిరిగి కాల్ చేయడం, అవతలి వ్యక్తి చెప్పిన కోడ్‌లు డయల్ చేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని చెబుతున్నారు. సైబర్ నేరగాళ్లు తొలుత గుర్తుతెలియని నంబర్ నుంచి మిస్డ్‌కాల్ ఇచ్చి, బాధితులు తిరిగి ఫోన్ చేసేలా చేసి అనంతరం వివిధ రకాల మోసాలకు పాల్పడే అవకాశం ఉందని పోలీసులు చెబుతున్నారు. ఫోన్‌లో వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఓటీపీ, పాస్‌వర్డ్‌లు వంటి కీలక సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించొద్దని సూచిస్తున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి 90 లేదా 09 వంటి కోడ్‌లు డయల్ చేయాలని సూచిస్తే చేయొద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి కోడ్‌లను డయల్ చేయడం వల్ల మొబైల్ సేవలకు సంబంధించిన మార్పులు జరిగే అవకాశం ఉందని, వాటిని సైబర్ నేరగాళ్లు దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందని చెబుతున్నారు. వినియోగదారుడి నంబర్‌ను ఉపయోగించి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే ప్రయత్నాలు జరగవచ్చని హెచ్చరిస్తున్నారు. ०375, ०381, ०563, ०370, ०255 వంటి విదేశీ కోడ్‌లతో వచ్చే గుర్తుతెలియని కాల్స్‌పై అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. తమకు సంబంధం లేని దేశాల నుంచి వచ్చే కాల్స్‌కు స్పందించకుండా ఉండాలని చెబుతున్నారు. ०94777455913, ०37127919091, ०3717856507, ०56322553796, ०3705222959, ०255901130460 తదితర అనుమానాస్పద నంబర్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. మిస్డ్‌కాల్ వచ్చిందని తిరిగి కాల్ చేయకుండా నంబర్‌ను బ్లాక్ చేయాలని చెబుతున్నారు. బ్యాంకు అధికారులు, పోలీసులు, ఇతర ప్రభుత్వ సంస్థల పేరుతో ఫోన్ చేసినా వ్యక్తిగత వివరాలు వెల్లడించకూడదని సూచిస్తున్నారు. అనుమానాస్పద కాల్ వచ్చినప్పుడు వెంటనే ఫోన్ కట్ చేసి నంబర్‌ను బ్లాక్ చేయాలని, ఆ విషయాన్ని కుటుంబసభ్యులు, స్నేహితులకు తెలియజేసి వారినీ అప్రమత్తం చేయాలని పోలీసులు కోరుతున్నారు. సైబర్ మోసానికి గురైనట్లు అనుమానం వచ్చినా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు. గుర్తుతెలియని కాల్ వస్తే ఎత్తొద్దు.. మిస్డ్‌కాల్ వస్తే తిరిగి చేయొద్దు.. అవతలి వ్యక్తి చెప్పిన కోడ్‌లు డయల్ చేయొద్దని పోలీసులు స్పష్టం చేస్తున్నారు.

# మధుమేహ వ్యాధిగ్రస్తులు కుంకుమ పువ్వు తీసుకుంటే.. కేవలం 8 వారాలలో ఈ మార్పు చూడోచ్చు!

ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మసాలా దినుసు ఏదంటే టక్కున గుర్తొచ్చేది కుంకుమపువ్వు. ఈ పువ్వు ఉత్పత్తికి సాగు చేసే విధానం కారణంగా, కుంకుమపువ్వు ధర అత్యధికంగా ఉంటుంది. నిజానికి.. ఇతర మసాలా దినుసుల కంటే కుంకుమపువ్వు వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు చాలా ఎక్కువ. అవేంటో తెలుసుకుందాం.. కొన్నిసార్లు కోపం రావడం, కొన్నిసార్లు ఏడవడం.. ఇలాంటి మానసిక కల్లోలం తరచుగా రావడం అస్సలు మంచిది కాదు. ఈ పరిస్థితిలో కుంకుమపువ్వు సహాయం తీసుకోవచ్చు. కుంకుమపువ్వు మనస్సును ఆరోగ్యంగా ఉంచుతుందని, డిప్రెషన్ లక్షణాలను తగ్గిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆందోళనను తగ్గించడంలోనూ కుంకుమ పువ్వు సహాయపడుతుంది. కుంకుమపువ్వులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. కుంకుమపువ్వు తినడం వల్ల గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి ఆహారంలో కుంకుమపువ్వును తప్పక తీసుకోవాలి. ముఖ్యంగా కుంకుమపువ్వు మహిళల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రీ-మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్ సమస్యకు కుంకుమపువ్వు మేలు చేస్తుంది. అంటే రుతుక్రమం రాకముందే కలిగే మానసిక, శారీరక అనారోగ్యాన్ని కుంకుమపువ్వు దూరం చేస్తుంది. కాలు నొప్పి, మూడ్ స్వింగ్స్ వంటి లక్షణాలను నియంత్రిస్తుంది. రోజూ కుంకుమపువ్వు కలిపిన టీ లేదా పాలు తాగడం వల్ల బరువు కూడా తగ్గవచ్చు. కుంకుమపువ్వు ఆకలిని అణిచివేసి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా ఈ మసాలాలో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఊబకాయాన్ని నివారిస్తాయి. జీవక్రియ రుగ్మతలను తొలగిస్తాయి. కుంకుమపువ్వు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. కుంకుమపువ్వులోని యాంటీఆక్సిడెంట్ కంటెంట్ కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. గుండె సమస్యలను నివారించడానికి ఆహారంలో కుంకుమపువ్వు తీసుకోవచ్చు. రోజువారీ ఆహారంలో కొద్దిగా కుంకుమపువ్వు తీసుకుంటే మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా మంచిది. కుంకుమపువ్వు కేవలం 8 వారాలలో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గిస్తుంది. కుంకుమపువ్వు టైప్-2 డయాబెటిస్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.



# ఘనంగా స్వామివారి కల్యాణోత్సవం





**రామగిరి,ఆగస్టు 25(ది క్రైమ్ న్యూస్):** కమాన్ పూర్ మండలంలోని సుప్రసిద్ధ స్వయంభూ శ్రీ ఆదివరాహ స్వామి జయంతి ఉత్సవాలు మంగళవారం వైభవంగా కొనసాగాయి. ఆలయ కమ్యూనిటీ హాల్లో స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి స్వామివారికి అభిషేకాలు, విశేష అలంకరణలు చేశారు. అనంతరం స్వామివారి సన్నిధిలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ ప్రధానార్చకులు వరప్రసాదాచార్యులు, వేణుగోపాలచార్యులు, ఆర్జీ-3 జీఎం మధుసూదన్, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు. స్వామి వారి వద్ద నిత్యాభిషేకం ఓ పూజ నిర్వహించారు. నిత్య పూర్ణాహుతి తోపాటు శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు. స్వామి వారి జయంతి మూడవరోజు భక్తులు భారీ ఎత్తున హాజరయ్యారు. అలాగే మాదాసు రవీందర్ సుజాత దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో డైరెక్టర్లు తీగల రాజయ్య, భూష శ్రీనివాస్ గౌడ్, పిల్లి రాజు, గాజుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మాదాసు"దంపతులకు ఘన సన్మానం



**రామగిరి ,ఆగస్టు 25(ది క్రైమ్ న్యూస్):-** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ ఆదివరాహస్వామి జయంతి ఉత్సవాల్లో పాల్గొనే వేలాది మంది భక్తులకు కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన మాదాసు సుజాత రవీందర్, వారి కుమారులు నిఖిల్ చెతన్య, సాయి సిద్దార్థ లు మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆదివరాహ స్వామి జయంతి ఉత్సవాలకు మాదాసు రవీందర్ సుజాత దంపతులు భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా మంగళవారం మాదాసు రవీందర్ సుజాత దంపతులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎస్. ఎస్ అన్వర్ ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చెర్మన్ ముస్త్యాల దామోదర్, సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఐటీఐలో వాక్‌ఇన్ ప్రవేశాలు




**మేడ్చల్, ఆగస్టు 25(ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ ఐటీఐ, శామీర్‌పేట్, ఆధునిక సాంకేతికత కేంద్రంలో 2026--27 విద్యా సంవత్సరానికి మిగిలిన సీట్ల భర్తీకి రెండో దశ వాక్‌ఇన్ ప్రవేశాలు నిర్వహించనున్నారు. ఈ నెల 29 నుంచి సెప్టెంబర్ 5 వరకు ప్రవేశాలు కల్పించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆగస్టు 1 నాటికి 14 ఏళ్లు నిండిన వారు అర్హులు. డ్రోన్ సాంకేతికత కోర్సుకు 16 ఏళ్లు నిండి ఉండాలి. కొత్తగా దరఖాస్తు చేసుకునే వారు ఐటిఐ తెలంగాణ గవర్నమెంట్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. ఇప్పటికే నమోదు చేసుకున్న వారు మళ్లీ నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదు. ఆన్‌లైన్ దరఖాస్తు అనంతరం అభ్యర్థులు ఉదయం 11 గంటలలోపు సంబంధిత ఐటీఐ లేదా ఆధునిక సాంకేతికత కేంద్రానికి హాజరై ప్రవేశాలు పొందవచ్చు. ఆధార్, ఎస్ఎస్‌సీ మెమో, స్టడీ సర్టిఫికెట్లు, కులం, స్థానికత తదితర ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు ఆన్‌లైన్ దరఖాస్తు కాపీని తీసుకురావాలి. మెరిట్, ప్రభుత్వ రిజర్వేషన్ నిబంధనల ప్రకారం సీట్లు కేటాయిస్తారు. ఖాళీగా ఉన్న సీట్లకు మాత్రమే ప్రవేశాలు కల్పిస్తారు. ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, సీఎన్‌సీ మెషీన్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, ఇంజినీరింగ్ డిజైన్ టెక్నీషియన్, వర్చువల్ అనాలిసిస్ అండ్ డిజైనర్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ టెక్నీషియన్ ట్రేడ్లలో సీట్లు అందుబాటులో ఉన్నాయి. వివరాలకు 9866843920, 9866513784, 9553515596 నంబర్లలో సంప్రదించాలి.

# చేయూత పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ గడువు పెంపు

## అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో చేయూత పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ గడువును పెంచినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని సమస్త మున్సిపల్ కమిషనర్లు, వార్డు ఆఫీసర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సమైక్య సంఘం అధ్యక్షులు, వివోఏలకు ఈ విషయమై స్పష్టతనిచ్చారు. చేయూత పెన్షన్ నమోదుకు చివరి తేదీ ఆగస్టు 31తో ముగుస్తుందని, అర్హులైన నితంతులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, ఫైలేరియా, డయాలసిస్ వ్యాధిగ్రస్తులు ఎవరైనా ఉంటే వెంటనే గుర్తించాలని పేర్కొన్నారు.పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారిని గుర్తించి , చేయనియెడల వారి దరఖాస్తును స్వీకరించి ఆన్‌లైన్ సైట్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియకు సంబంధించి మున్సిపాలిటీలలో వార్డు ఆఫీసర్లు, గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు పూర్తి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు.గడువు ముగిసిన తర్వాత జిల్లా కార్యాలయానికి సంబంధిత వార్డు, గ్రామం నుండి పెన్షన్ దరఖాస్తులు వస్తే, ఆయా అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఎవరైనా మీకు పెన్షన్ ఇప్పిస్తామని నమ్మబలికి మధ్యవర్తులు సంప్రదిస్తే, వారి ప్రలోభాలకు లోను కావద్దని, మీ దరఖాస్తుకు కావలసిన ధ్రువపత్రాలను జతపరిచి, నేరుగా మున్సిపాలిటీలో, వార్డు ఆఫీసర్‌కు, గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులకు అందజేయాలని, జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# వ్యాపారం

## నిమిషాల్లో రూ. 1లక్ష విత్ డ్రా..
# పీఎఫ్ ఖాతాదారులు చేయాల్సిందిదే..

ప్రావిడెంట్ ఫండ్(పీఎఫ్) ఖాతా ప్రతి ఉద్యోగికి ఉంటుంది. ఇది పదవీవిరమణ తర్వాత జీవితానికి ఉపయోగపడేలా రూపొందించిన స్కీమ్. దీనిని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్(ఈపీఎఫ్ఓ) నిర్వహిస్తుంది. ప్రతి నెలా ఉద్యోగి నుంచి అలాగే తను పనిచేసే కంపెనీ నుంచి కొంత భాగం దానిలో జమవుతుంది. సాధారణంగా దీనిలో మొత్తాన్ని పదవీవిరమణ తర్వాత తీసుకోవాల్సి ఉంటుంది. అయితే కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఎంప్లాయీ కంట్రిబ్యూషన్ నుంచి కొంత మొత్తాన్ని తీసుకునే వీలుంటుంది. వైద్య చికిత్స, వివాహాలు, విద్య, గృహ రుణాలు, గృహ నిర్మాణ ఖర్చులు వంటి నిర్దిష్ట ఆర్థిక అవసరాలకు దీని నుంచి నగదును ముందస్తుగా ఉపసంహరించుకునే వీలుంటుంది. అయితే ఎక్కువ శాతం మెడికల్ ఎమర్జెన్సీ వచ్చిన సమయంలోనే దీని నగదు విత్ డ్రా చేసేందుకు ఖాతాదారులు మొగ్గుచూపుతున్నారు. ఈ క్రమంలో అత్యవసర చికిత్సల వేళ పీఎఫ్ నుంచి నగదు ఎలా విత్ డ్రా చేసుకోవచ్చు? తెలియాలంటే ఈ కథనం .. మెడికల్ ఎమర్జెన్సీ వేళ పీఎఫ్ ఉపసంహరణ.. వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు లేదా ప్రాణాంతక పరిస్థితుల కారణంగా ఆస్పత్రిలో చేరిన సందర్భంలో,




ఈపీఎఫ్ఓ ??సభ్యులు రూ. 1 లక్ష వరకు విత్‌డ్రా చేసుకోవచ్చు. గతంలో ఈ అడ్వాన్స్ తీసుకోవాలంటే ఆస్పత్రి నుంచి ఎస్టిమేషన్ సమర్పించాల్సి వచ్చేది. అయితే ఇప్పుడు ఎటువంటి డాక్యుమెంటేషన్ అవసరం లేకుండానే రూ. లక్ష ఏక మొత్తంలో మెడికల్ అడ్వాన్స్ మంజూరు చేస్తున్నారు. ఎందుకంటే ప్రాణాంతకమైన అనారోగ్యాల విషయంలో, రోగిని అతని/ఆమె ప్రాణాలను కాపాడేందుకు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఆసుపత్రిలో చేర్చడం తప్పనిసరి అని, అటువంటి తీవ్రమైన పరిస్థితుల్లో ఆసుపత్రి నుంచి అంచనాను పొందడం సాధ్యం కాదని ఈపీఎఫ్ఓఈ నిర్ణయం తీసుకుంది. కొన్ని షరతులు ఉన్నాయి.. అయితే ఏక మొత్తంలో రూ. లక్ష విత్ డ్రా చేసే సమయంలో వ్యాధి చికిత్సకు సంబంధించి ఈఎస్ఐసీ లేదా సీజీహెచ్ఎస్ ఎంప్యానెల్డ్ హాస్పిటల్ వంటి ప్రభుత్వ లేదా ప్రభుత్వ రంగ విభాగంలో చేరిన వారు ఉపసంహరణలు చేయవచ్చు. ప్రైవేట్ ఆసుపత్రి విషయంలో మాత్రం ఈపీఎఫ్ఓ ప్రాథమికంగా కొన్ని అంశాలు తనిఖీ చేసి అడ్వాన్స్ ఇవ్వవచ్చా లేదా అనేది నిర్ణయిస్తారు. ఈపీఎఫ్ అడ్వాన్స్ క్లెయిమ్ ఇలా.. ఈపీఎఫ్ఓ పోర్టల్‌కి వెళ్లండి. మీ యూనివర్సల్ అకౌంట్ నంబర్ పాస్‌వర్డ్‌ని నమోదు చేయండి. లాగిన్ చేయడానికి క్యాప్చా కోడ్‌ను టైప్ చేయండి. మీకు ఓపెన్ అయిన పేజీలో మీ బ్యాంక్ ఖాతా సమాచారాన్ని నమోదు చేసి, కొనసాగించడానికి "వ్యాలిడేట్" ఎంచుకోండి. ఈ సమాచారం మీ పీఎఫ్ ఖాతాకు లింక్ అవుతుంది. ఇప్పుడు, నిబంధనలు, షరతులను అంగీకరించడానికి "ఎస్"పై క్లిక్ చేయండి. ఆ తర్వాత "ఆన్‌లైన్ సర్వీసెస్" లింక్‌ని క్లిక్ చేసి, అనారోగ్యం కోసం క్లెయిమ్ ఫారమ్-31ని ఎంచుకోండి దీని తర్వాత, 'ప్రొసీడ్ ఫర్ ఆన్‌లైన్ క్లెయిమ్'పై క్లిక్ చేయండి. రోగి ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ అయినట్లయితే, పీఎఫ్ ఉపసంహరణ సౌకర్యాన్ని పొందేందుకు ఒక ఉద్యోగి తప్పనిసరిగా 45 రోజులలోపు మెడికల్ బిల్లులను ఈపీఎఫ్ఓకి సమర్పించాలి. ప్రాసెస్ చేసిన తర్వాత, క్లెయిమ్ ఆమోదం కోసం యజమానికి ఇది వెళ్తుంది. సబ్‌స్క్రైబర్‌లు 'ఆన్‌లైన్ సర్వీస్' విభాగంలో 'క్లెయిమ్ స్టేటస్' ఎంపికను ఎంచుకోవడం ద్వారా మీ క్లెయిమ్ స్థితిని పర్యవేక్షించవచ్చు.

## ఏజెంట్లతో జాగ్రత్త సుమా? పెట్టుబడి పెట్టేముందు ఈ విషయాలు తెలుసుకోకపోతే నష్టపోతారు..

పెట్టుబడి పథకాలు మార్కెట్లో చాలానే ఉంటాయి. వాటిల్లో బెస్ట్ ఎంపిక చేసుకోవడం, దానిలో పెట్టుబడి పెట్టడం అనుకున్నంత సులభం కాదు. జాతీయ స్థాయిలో చాలా పథకాలు మనకు అందుబాటులో ఉంటాయి. వాటిని నేషనల్ సేవింగ్స్ స్కీమ్స్(ఎన్ఎస్ఎస్) అని పిలుస్తారు. వీటిల్లో పెట్టుబడి పెట్టేందుకు కొంత మంది ఏజెంట్ల ఆశ్రయిస్తారు. వారి ద్వారా తమ పెట్టుబడులను డైవర్సిఫై చేస్తుంటారు. అయితే మీ ఆర్థిక లక్ష్యాలను చేరుకోడానికి మీరు చేసే ఈ ప్రయత్నంలో మీరు విజయం సాధించాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి.. ముఖ్యంగా ఏజెంట్ ద్వారా పెట్టుబడులు పెట్టే వారు ఈ విషయాన్ని తప్పక తెలుసుకోవాలి. అందుకే నేషనల్ సేవింగ్స్ ఇన్‌స్టిట్యూట్ వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్న టాప్ సేవింగ్స్ స్కీమ్స్, ఏజెంట్ ద్వారా వాటిల్లో పెట్టుబడులు పెట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. నేషనల్ సేవింగ్స్ స్కీమ్స్ రకాలు ఇవి.. నేషనల్ సేవింగ్స్ ఇన్‌స్టిట్యూట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, నేషనల్ సేవింగ్స్ స్కీమ్‌లలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న పథకాలు ఇవి.. పోస్ట్ ఆఫీస్ సేవింగ్ అకౌంట్ నేషనల్ సేవింగ్ రికరింగ్ డిపాజిట్ అకౌంట్ నేషనల్ సేవింగ్ టైమ్ డిపాజిట్ అకౌంట్ జాతీయ పొదుపు నెలవారీ ఆదాయ ఖాతా సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ కిసాన్ వికాస్ పత్ర పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ సుకన్య సమృద్ధి ఖాతా మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ 2023 వీటిల్లో పెట్టుబడులు పెట్టేందుకు మీకు అధీకృత ఏజెంట్లు మీకు సహాయం చేస్తారు. అయితే వారిపై పూర్తిగా ఆధారపడటం మంచిది కాదు. ఏదైనా నిర్ణయాలు తీసుకునే ముందు మీ పరిశోధన చేయండి లేదా ఆర్థిక సలహాదారుని సంప్రదించండి నేషనల్ స్మాల్ సేవింగ్స్ స్కీమ్స్ లో ఏదైనా ఖాతా ను మీరు వ్యక్తిగతంగా పోస్టాఫీసు/బ్యాంక్ బ్రాంచ్‌ను సందర్శించడం ద్వారా డబ్బును స్వయంగా జమ చేయవచ్చు. కిసాన్ వికాస్ పత్ర, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, సుకన్య సమృద్ధి ఖాతా వంటి నిర్దిష్ట పథకాలకు ఆన్‌లైన్ డిపాజిట్లు చేసే సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. ఇప్పుడు ఏజెంట్ల ద్వారా పెట్టుబడి పెట్టే ముందు చేయాల్సిన, చేయకూడని అంశాలను పరిశీలిద్దాం. మొదటిగా ఏజెంట్ల సర్టిఫికెట్ ఆఫ్ అథారిటీ, ఏజెన్సీ చెల్లుబాటు తేదీని తనిఖీ చేయడం ద్వారా అధీకృత ఏజెంట్ల గుర్తింపును తెలుసుకోండి. దరఖాస్తు ఫారమ్‌ను మీరే పూరించండి. అయితే, ఏజెంట్ సహాయం/మార్గనిర్దేశం పొందవచ్చు. ఖాతా తెరవడం లేదా డిపాజిట్ చేయడం కోసం ఏజెంట్‌కు డబ్బు/పరికరాలు, పత్రాలను అందజేసేటప్పుడు ఏజెంట్ పూర్తి చేసిన అధీకృత రసీదులను అడగండి. ఈ రసీదు పుస్తకాలను ప్రభుత్వం ఏజెంట్లకు సరఫరా చేస్తుంది. ఖాతా మెచ్యూరిటీ అయ్యే వరకు కౌంటర్‌ఫాయిల్‌లను భద్రపరచండి. రసీదు



ఇవ్వడానికి ఏజెంట్ తిరస్కరిస్తే ఆ విషయాన్ని పోస్టల్/జిల్లా అధికారులకు నివేదించండి. పెట్టుబడి పెట్టిన తేదీ నుంచి 10 రోజులలోపు ఏజెంట్ నుంచి పాస్‌బుక్ అందినట్లు నిర్ధారించుకోండి. పెట్టుబడి పెట్టిన తేదీ నుంచి 10 రోజులలోపు ఏజెంట్ నుంచి పాస్‌బుక్ అందని పక్షంలో, అపాయింటింగ్ అథారిటీకి ఫిర్యాదు చేయండిబీ ప్రాంతీయ డైరెక్టర్, నేషనల్ సేవింగ్స్ ఇన్స్టిట్యూట్‌బీ పోస్ట్‌మాస్టర్ కు ఫిర్యాదు చేయొచ్చు. పాస్‌బుక్‌లో పేర్కొన్న మొత్తం, తేదీ, స్టాంపు, సంతకం మొదలైన వాటి కచ్చితత్వాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత పోస్టాఫీసు నుంచి ధ్రువీకరించుకోండి. అనధికార వ్యక్తికి నగదును అందజేయవద్దు లేదా ఏజెంట్‌కు అనుకూలంగా చెక్కును జారీ చేయవద్దు. రూ. 10,000, అంతకంటే ఎక్కువ పెట్టుబడులకుబీ సంబంధిత పోస్ట్‌మాస్టర్‌కు అనుకూలంగా మాత్రమే చెక్కును జారీ చేయండి. మెచ్యూరిటీకి ముందు ఉపసంహరణ ఫారమ్‌ను పూరించవద్దు/సంతకం చేయవద్దు.

## ఇకపై జొమాటోలో ఆ సేవలు కూడా.. పేటీఎంతో రూ. 2వేల కోట్ల ఢీల్..

ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ జొమాటో తన సేవలను విస్తరిస్తోంది. కేవలం ఫుడ్ డెలివరీకి మాత్రమే పరిమితం కాకుండా ఇతర సేవలను సైతం యూజర్లకు అందిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే జొమాటో యూపీఐ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. జొమాటో నుంచి ఫుడ్ ఆర్డర్ చేసుకొని పేమెంట్ కోసం ఇతర పేమెంట్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించుకునే పనిలేకుండా నేరుగా జొమాటోలోనే పేమెంట్ చేసేందుకు గాను ఈ సేవలను తీసుకొచ్చినట్లు కంపెనీ ప్రకటించింది. ఇదిలా ఉంటే తాజాగా మరో కొత్త సర్వీస్‌ను జొమాటో పరిచయం చేసింది. జొమాటోలో ఇకపై టికెట్లు, ఈవెంట్ టికెట్లు బుక్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా పేటీఎంతో జొమాటో ఢీల్ చేసుకుంది. పేటీఎంకు చెందిన మూవీ, ఈవెంట్స్ టికెటింగ్ వ్యాపారాలను కొనుగోలు చేయనున్నట్టు జొమాటో ఓ ప్రకటన విడుదల చేసింది. ఎంటర్‌టైన్‌మెంట్ సెగ్మెంట్‌లోనూ సత్తా చాటేందుకు జొమాటో ఈ నిర్ణయం తీసుకుంది. మూవీ, ఈవెంట్స్ టికెటింగ్ వ్యాపారాలను 244.2 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేయనున్నట్లు జొమాటో ప్రకటించింది. మన కరెన్సీలో చెప్పాలంటే సుమారు రూ. 2వేల కోట్లకు పైమాటే. కాగా ప్రస్తుతం ఈ రంగంలో బుక్‌మై షో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. అయితే లు, లైవ్ ఈవెంట్ల కోసం భారతదేశ ఆన్‌లైన్ టికెటింగ్ మార్కెట్‌లో పోటీనిచ్చేందుకే జొమాటో ఈ నిర్ణయం తీసుకుంది. టికెట్లను విక్రయించే 'టికెట్ న్యూ' ప్లాట్‌ఫామ్‌తో పాటు లైవ్ ఈవెంట్లకు టికెట్లను నిర్వహించే 'ఇన్‌సైడర్' ప్లాట్‌ఫామ్‌ని విక్రయించడం ద్వారా తన మార్కెట్ వాటాను పేటీఎం జొమాటోకు అప్పగించనుంది. ఈ కొనుగోలుతో వచ్చే రెండేళ్లలో నాన్ కోర్ వ్యాపారాల్లో ఆదాయం మూడు రెట్లు పెరుగుతుందని తమ షేర్ హోల్డర్స్‌కి లెటర్‌లో పేర్కొంది.




## ఉచితంగా నెట్‌ఫ్లిక్స్ సేవలు పొందే అవకాశం.. స్పెషల్ రీఛార్జ్ ప్లాన్స్

టెలికం కంపెనీల మధ్య నెలకొన్న పోటీ నేపథ్యంలో యూజర్లను ఆకర్షిస్తున్నాయి. ఇటీవల టెలికం కంపెనీలు రీఛార్జ్ ధరలను పెంచిన తర్వాత యూజర్లను అట్రాక్ట్ చేసే పనిలో పడ్డాయి. ఇందులో భాగంగానే రకరకాల ఆఫర్లను అందిస్తున్నాయి. ముఖ్యంగా ఓటీటీ ప్లాట్‌ఫామల వినియోగం పెరిగిన తర్వాత వారిని టార్గెట్ చేసుకొని రీఛార్జ్ ప్లాన్స్‌ను తీసుకొస్తున్నారు. ఇందులో భాగంగానే పలు టెలికం సంస్థలు నెట్‌ఫ్లిక్స్‌ను ఉచితంగా అందించే ప్లాన్స్‌ను అందిస్తున్నాయి. జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాల్లో నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా లభిస్తున్న కొన్ని బెస్ట్ రీఛార్జ్ ప్లాన్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా లభిస్తున్న రీఛార్జ్ ప్లాన్స్‌లో రూ. 1299 ఒకటి. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే నెట్‌ఫ్లిక్స్‌ను ఉచింగా యాక్సెక్ చేసుకోవచ్చు. 84 రోజుల వ్యాలిడిటీ లభించే ఈ ప్లాన్ ద్వారా అన్‌లిమిటెడ్ కాల్స్ పొందొచ్చు. రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. మొత్తం 168 జీబీ డేటా పొందొచ్చు. రోజుకు 2 జీబీ డేటా పొందొచ్చు. ఇక జియో అందిస్తోన్న మరో బెస్ట్ రీఛార్జ్ ప్లాన్స్‌లో రూ. 1799 ఒకటి. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజులు వ్యాలిడిటీ లభిస్తుంది. రోజూ 3 జీబీ డేటా పొందొచ్చు. అలాగే అన్‌లిమిటెడ్ కాల్స్, రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లతో పాటు నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా యాక్సెస్ చేసుకోవచ్చు. నెట్ ఫ్లిక్స్ ఉచితంగా పొందేలా వొడాఫోన్ ఐడియా రూ. 1198 రీఛార్జ్ ప్లాన్‌ను అందిస్తోంది. ఈ ప్లాన్ మొత్తం 70 రోజుల పాటు 2 జీబీ డేటా పొందొచ్చు. మొత్తం 140 జీబీ పొందొచ్చు. అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. వొడాఫోన్ ఐడియా అందిస్తోన్న మరో బెస్ట్ ప్లాన్ రూ. 1599. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజులపాటు వ్యాలిడిటీ లభిస్తోంది. ప్రతీ రోజూ 2.5 జీబీ డేటా పొందొచ్చు. మొత్తం 210 జీబీ డేటా లభిస్తుంది. ఇక ఉచిత నెట్‌ఫ్లిక్స్‌తో పాటు.. అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. ఇక ఎయిర్ కూడా ఇలాంటి ఒక ప్లాన్‌ను అందిస్తోంది.ఎయిర్‌టెల్ తీసుకొచ్చిన రూ.1798 ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. ప్రతీ రోజూ 3 బీబీ డేటా చొప్పున మొత్తం 252 జీబీ డేటా పొందొచ్చు. అన్‌లిమిటెడ్ కాల్స్‌తో పాటు, రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లుపొందొచ్చు. అన్‌లిమిటెడ్ 5జీ డేటా లభిస్తుంది.



## పర్యాటకులకు శుభవార్త..
### ఈ దేశం భారత్ సహా 35 దేశాలకు వీసా రహిత యాక్సెస్




ఒక దేశం నుంచి మరో దేశానికి వెళ్లాలంటే వీసా తప్పనిసరి కావాల్సిందే. అయితే ఇటీవల కాలం నుంచి కొన్ని దేశాలు ఎలాంటి వీసా లేకుండా అనుమతి ఇస్తున్నాయి. భారత్‌తో పాటు ఇతర దేశాలకు కొన్ని దేశాలు వీసా రహిత సదుపాయాన్ని కల్పిస్తున్నాయి. భారతీయ పాస్‌పోర్ట్ హోల్డర్‌లకు పొరుగు దేశం శ్రీలంక శుభవార్త అందించింది. పొరుగు దేశం భారతదేశంతో సహా అనేక దేశాల నివాసితులకు వీసా రహిత ప్రాప్యతను ప్రకటించింది. ప్రకటన ప్రకారం, భారతీయ ప్రయాణికులు త్వరలో శ్రీలంకకు వీసా రహిత సదుపాయం పొందవచ్చు. 35 దేశాలు 6 నెలల పాటు ప్రయోజనం వార్తా సంస్థ పీటీఐ నివేదిక ప్రకారం, శ్రీలంక 35 దేశాలకు వీసా-రహిత యాక్సెస్ సౌకర్యాన్ని ప్రకటించింది. వాటిలో భారతదేశం, అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు ఉన్నాయి. అక్టోబరు 1 నుంచి ఈ మార్పు అమల్లోకి రానుంది. 6 నెలల పాటు దీన్ని అమలు చేస్తున్నారు. ఈ మార్పును శ్రీలంక ప్రభుత్వ క్యాబినెట్ ఆమోదించింది. భారత్‌తో పాటు ఈ దేశాల నుంచి వచ్చే ప్రయాణికులు ప్రయోజనం శ్రీలంక పర్యాటక మంత్రి హరీన్ ఫెర్నాండోను ఉటంకిస్తూ నివేదిక పేర్కొంది. అక్టోబర్ 1 నుండి 35 దేశాల నుండి వచ్చే ప్రయాణికులకు శ్రీలంకకు వెళ్లడానికి వీసా అవసరం లేదు. ఈ పాలసీ ఆరు నెలలపాటు ఉంటుంది. చైనా, జర్మనీ, నెదర్లాండ్స్, బెల్జియం, స్పెయిన్, ఆస్ట్రేలియా, డెన్మార్క్, పోలాండ్, కజకిస్తాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, నేపాల్, ఇండోనేషియా, రష్యా, థాయిలాండ్‌తోపాటు భారతదేశం, అమెరికా, బ్రిటన్‌లు ఈ సదుపాయాన్ని పొందబోతున్నాయి. ఈ దేశాల పాస్‌పోర్ట్ హోల్డర్‌లకు కూడా సౌకర్యం.. మలేషియా, జపాన్, ఫ్రాన్స్, కెనడా, చెక్ రిపబ్లిక్, ఇటలీ, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, ఇజ్రాయెల్, బెలారస్, ఇరాన్, స్వీడన్, దక్షిణ కొరియా, ఖతార్, ఒమన్, బహ్రెయిన్, న్యూజిలాండ్ వంటి దేశాల పాస్‌పోర్ట్ హోల్డర్లు కూడా వీసా రహిత యాక్సెస్‌ను పొందబోతున్నారు. భారతీయులు వీసా ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు శ్రీలంక ఆర్థిక వ్యవస్థకు పర్యాటకం చాలా ముఖ్యమైనది. ప్రతి సంవత్సరం వివిధ దేశాల నుంచి లక్షలాది మంది పర్యాటకులు శ్రీలంకను సందర్శించేందుకు వస్తుంటారు. కొద్ది రోజుల క్రితమే శ్రీలంకలో వీసా ఆన్ అరైవల్ ఫీజును పెంచి వివాదం సృష్టించారు. శ్రీలంకలో వీసా ఆన్ అరైవల్ సౌకర్యాన్ని ఒక విదేశీ కంపెనీ నిర్వహిస్తోంది. భారతదేశం, చైనా, జపాన్, రష్యా, మలేషియా, థాయ్‌లాండ్, ఇండోనేషియా నుండి ప్రజలు ఎటువంటి రుసుము లేకుండా శ్రీలంకలో పర్యాటక వీసాలు పొందుతారు.

## దేశంలోని 540 నగరాల్లో టాటా ఛార్జింగ్ స్టేషన్లు.. ఈ కంపెనీలతో ఒప్పందం



టాటా మోటార్స్ తన ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ సదుపాయాలను మరింత మెరుగుపరచడానికి డెల్టా ఎలక్ట్రానిక్స్ ఇండియా, థండర్‌ప్లస్ సొల్యూషన్స్ అనే రెండు ప్రముఖ కంపెనీలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలను మరింత సౌకర్యవంతంగా, అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యం పెట్టుకుంది టాటా. భారతదేశంలోని ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలలో ఒకటైన టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో కూడా వేగంగా అభివృద్ధి చెందుతోంది. సంస్థ ఈ భాగస్వామ్యంలో 540 కొత్త ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్లు స్థానించింది. తద్వారా ఎలక్ట్రిక్ వాహనాల యజమానులు ఛార్జింగ్ కోసం ఆప్షన్లను పొందవచ్చు. అలాగే వారు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎక్కువ దూరం ప్రయాణించవచ్చు. 50కి పైగా నగరాల్లో ఛార్జింగ్ స్టేషన్లు: టాటా మోటార్స్ ఈ ఛార్జింగ్ పాయింట్ 50 కంటే ఎక్కువ నగరాల్లో ఇన్‌స్టాల్ కానున్నాయి. ఈ నగరాల్లో 540కి పైగా ఛార్జింగ్ స్టేషన్లు నిర్మించనున్నారు. టాటా మోటార్స్ ప్రకారం, ఈ ఛార్జింగ్ స్టేషన్ ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, పూణె, కొచ్చి వంటి నగరాల్లో ఏర్పాటు కానున్నాయి. అలాగే, ఎక్కువగా ఉపయోగించే రూట్లలో ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను విస్తరించనున్నట్లు టాటా మోటార్స్ తన ప్రకటనలో తెలిపింది. తద్వారా కస్టమర్లు మరింత సౌలభ్యాన్ని పొందుతారు. ఈవీ వాహనాలకు మరింత ప్రోత్సాహాన్ని పొందుతారు. మీరు ఈ విధంగా ప్రయోజనం పొందుతారు. ఛార్జింగ్ సౌకర్యాలు సులభంగా అందుబాటులో ఉంటే, ఎక్కువ మంది ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలను అవలంబిస్తారు. ఇది కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా దేశ ఇంధన భద్రతను కూడా పెంచుతుంది. అదనంగా, టాటా మోటార్స్ రాబోయే సంవత్సరాల్లో కొత్త ఈవీ మోడళ్లను విడుదల చేయడానికి తన ఈవీ పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరింపజేస్తుందని, ఇది భారతీయ కస్టమర్ల అవసరాలు, ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడుతుందని స్పష్టం చేసింది. ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను ప్రోత్సహించడానికి ప్రాధాన్యత ఈ భాగస్వామ్యం ద్వారా టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను ప్రోత్సహించడమే కాకుండా, స్థిరమైన, పర్యావరణ అనుకూల రవాణా వ్యవస్థను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దశ భారతదేశ ఈవీ పరిశ్రమ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, దేశం క్లీన్, గ్రీన్ ఎనర్జీ వైపు పయనించడంలో సహాయపడుతుందని కంపెనీ విశ్వసిస్తోంది.

# రోజూ ఈ జ్యూస్ తాగితే ఇన్ని లాభాలా..? ఇప్పటికైనా అలవాటు చేసుకోండి..!



జీర్ణ సమస్యలతో బాధపడేవారికి పైనాపిల్ జ్యూస్ చాలా మేలు చేస్తుంది. మీరు అతిసారం, కడుపు నొప్పి, మలబద్ధకం లేదా ఉబ్బరంతో బాధపడుతుంటే, పైనాపిల్ రసం మీకు సరైనది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పండులో లభించే కాల్షియం, మెగ్నీషియం, ఇతర పోషకాలు పైనాపిల్స్‌లో తగినంత పరిమాణంలో కనిపిస్తాయి. ఇది ఎముకలు, దంతాలను బలపరుస్తుంది. పైనాపిల్ రసంలో పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి.



ముఖ్యంగా మాంగనీస్, కాపర్, విటమిన్ బి6, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలన్నీ ఎముకల ఆరోగ్యం, రోగనిరోధక శక్తి, గాయం నయంకావటం, శక్తి ఉత్పత్తి చేయటానికి, కణజాల సంశ్లేషణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.ఇందులో ఐరన్, కాల్షియం, ఫాస్పరస్, జింక్, కోలిన్, విటమిన్లు కె, బి కూడా ఉంటాయి. పైనాపిల్ యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి అద్భుతమైన మూలం. ఇది గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. పైనాపిల్ జ్యూస్ తాగడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు రాకుండా ఉంటాయి. పైనాపిల్ రసంలో విటమిన్ ఎ లభిస్తుంది. ఇది కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పిల్లలకు పైనాపిల్ జ్యూస్ ఇవ్వడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది. అనేక రకాల క్యాన్సర్‌తో పోరాడవచ్చు.. బ్రోమెలైన్ జీర్ణక్రియ, గుండె ఆరోగ్యంతో పాటు అనేక రకాల క్యాన్సర్‌ల నుండి మిమ్మల్ని కాపాడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆస్తమా లక్షణాలను కూడా తగ్గించవచ్చు. పైనాపిల్ రసం ఉబ్బసంతో ఇబ్బంది పడేవారికి కూడా మేలు చేస్తుంది. పైనాపిల్ జ్యూస్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది మీ శరీరాన్ని డ్యామేజ్ నుండి, ఇతర వ్యాధుల నుండి కాపాడుతుంది. ఇందులో బ్రోమెలైన్ అనే ఎంజైమ్‌ల సమూహం కూడా ఉంటుంది. ఇది వాపును తగ్గిస్తుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

# 30 ఏళ్లు వచ్చేసరికి.. పురుషుల్లో వచ్చే అనారోగ్య సమస్యలు ఇవే!



సాధారణంగా వయసు పెరిగే కొద్దీ.. ఎన్నో రకాల అనారోగ్య సమస్యలు వస్తూ ఉంటాయి. ఇవి చాలా కామన్ విషయం. కానీ ఇప్పుడున్న రోజుల్లో చిన్న పెద్దా అనే వయసుతో సంబంధం లేకుండా అన్ని రకాల వ్యాధులు వస్తున్నాయి. వీటి పట్ల మొదట్లోనే జాగ్రత్తలు తీసుకోకపోతే.. చిన్న సమస్యలు కాస్తా పెద్ద సమస్యలుగా మారుతున్నాయి. అయితే ఆడవారి కంటే పురుషులు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఉంటారు. అస్సలు పట్టించుకోరు. అనారోగ్య సమస్యల లక్షణాలు కనిపించినా కేర్ చేయరు. ఆ తర్వాత ఆస్పత్రి పాలవ్వాల్సి వస్తుంది. ఇటీవల జరిగిన సర్వేల ప్రకారం.. 30 ఏళ్లు దాటిన పురుషుల్లో కొన్ని రకాల హెల్త్ ప్రాబ్లమ్స్ వచ్చే అవకాశాలు ఉన్నాయట. వీటిని ప్రారంభంలో గుర్తించకపోతే.. చివరికి ప్రాణాల మీదకే వస్తుంది. ఇంతకీ పురుషులకు 30 ఏళ్లు దాటాక వచ్చే సమస్యలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. ఎముకలు బలహీనం: 30 ఏళ్లు వచ్చిన తర్వాత పురుషుల్లో ఎముకలు బలహీనంగా మారతాయి. ఈ వయసులో ఆహారం విషయంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే.. శరీరంలో విటమిన్ డి, క్యాల్షియం లోపం ఏర్పడుతుంది. దీంతో కీళ్ల నొప్పులు, ఎముకలకు సంబంధించిన సమస్యలు రావచ్చు. కాబట్టి 30 ఏళ్ల వయసులో పురుషులు ఖచ్చితంగా క్యాల్షియం ఉండే ఆహారం తీసుకోవాలి. అలాగే వ్యాయామం కూడా చేయాలి. గుండె జబ్బులు: ప్రస్తుత కాలంలో ఉన్న ఆహారపు అలవాట్ల కారణంగా శరీరంలో చెడు కొలెస్ట్రాల్ అనేది విపరీతంగా పెరిగిపోతుంది. ఈ కొలెస్ట్రాల్ కారణంగా గుండె జబ్బులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. మీ లైఫ్ స్టైల్‌లో ఖచ్చితంగా మార్పులు చేసుకోవాలి. ఆరోగ్యకరమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. బరువు పెరగడం: పురుషులకు 30 ఏళ్లు దాటాక.. బరువు అనేది పెరుగుతూ ఉంటారు. ఒత్తిడి, సరైన వేళకు సరైన ఆహారం తీసుకోకపోవడం వంటి కారణాల వల్ల బరువు అనేది పెరిగిపోతారు. ఈ సమయంలో మీరు మీ శరీరంపై ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలి. వ్యాయామాలు, వాకింగ్ వంటివి చేయడం వల్ల ఒత్తిడి, బరువు తగ్గుతాయి. క్యాన్సర్: పురుషులకు 30 ఏళ్ల వయసులో ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. మూత్రంలో మంట, వృషణాల్లో నొప్పి, యూరిన్ సమస్యలు, ఇన్ ఫెక్షన్లు రావచ్చు. మీరు ఈ సమస్యలతో ఇబ్బంది పడితే టెస్టులు చేయించుకోవడం అవసరం.


# గుట్టలాంటి పొట్టకు ఛూమంత్రం..





గసగసాలులో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. మసాలా దినుసు గసగసాలు యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉన్నాయి. వీటిని రాగి, ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు, ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఫైబర్, మాంగనీస్ గొప్ప మూలంగా పరిగణిస్తారు. గసగసాలు అనేక వ్యాధుల నుండి రక్షించడంలో సాయపడతాయి. నాడీ వ్యాధులు, మధుమేహం, గుండె జబ్బులు వంటి వివిధ రకాల ఆరోగ్య సమస్యలను దూరం చేయడంలోగసగసాలుఉపయోగపడతాయి.ఇంకాఎసిడిటీ, మలబద్ధకం సమస్య నుంచి కూడా ఉపశమనం కలిగిస్తాయి. గసగసాలు.. బరువు తగ్గించడంలో కూడా ప్రభావవంతంగా ఉంటాయి. పొట్ట, నడుము చుట్టూ కొవ్వు పెరగడం వల్ల మీరు ఇబ్బంది పడుతుంటే గసగసాలు తీసుకోవడం చాలా మంచిది.. ఎందుకంటే ఇందులోని ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్‌లు బరువు తగ్గడానికి సహకరిస్తాయి. గసగసాలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది.. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. రోజువారీ ఆహారంలో గసగసాలు చేర్చుకుంటే.. కొన్ని రోజుల్లోనే మార్పు వస్తుంది. ఇంకా గసగసాల సిరప్‌ను మార్కెట్ నుంచి కొనుగోలు చేసి, దానిని షర్బత్‌గా చేసుకుని తాగవచ్చు.ఇదితీసుకోవడం వల్లఎక్కువసేపు ఆకలిగా అనిపించకుండా చేస్తుంది. దీంతో బరువు క్రమంగా తగ్గుతుంది.గసగసాలు, పాలు కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయి. దీని వినియోగం వల్ల కండరాలు, ఎముకలు బలపడతాయి. ఒక గ్లాసు పాలలో 1టేబుల్ స్పూన్ గసగసాలు వేసిమరిగించి గోరువెచ్చగా ఉన్నప్పుడు త్రాగాలి.

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో కొత్తిమీర నీళ్లు తాగితే ఏమవుతుందో తెలుసా..?




కొత్తిమీర నీరు ఎసిడిటీ, పిత్తాను తగ్గించడంలో చాలా మేలు చేస్తుంది. కొత్తిమీరలోని గుణాలు పొట్టకు మేలు చేస్తాయి. కొత్తిమీర నీరు తాగడం వల్ల కడుపులో యాసిడ్ స్థాయి తగ్గుతుంది. ఎసిడిటీ వల్ల వచ్చే మంట, నొప్పి తగ్గుతుంది. కొత్తిమీరలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది అసిడిటీ వల్ల వచ్చే సమస్యలను తగ్గిస్తుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో కొత్తిమీర నీరు తాగడం వల్ల కడుపు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. కొత్తిమీర నీరు మలబద్ధకం సమస్య నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. కొత్తిమీరలో అధిక పీచు ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కొత్తిమీర గింజలలో ఉండే థైమోల్ అనే పదార్థం మలబద్ధకం నుండి ఉపశమనం కలిగించే జీర్ణ రసాల స్రావాన్ని పెంచుతుంది. అలాగే, కొత్తిమీర నీటిని తీసుకోవడం వల్ల శరీరంలో నీటి శాతం పెరుగుతుంది. ఇది మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. బరువు నియంత్రణ, బరువు తగ్గడంలో కొత్తిమీర నీరు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కొత్తిమీరలో ఉండే ఫైబర్ కడుపు నిండుగా ఉంచుతుంది. ఆకలి దప్పులను తగ్గిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బరువు నియంత్రణలో సహాయపడుతుంది. కొత్తిమీరలో ఉన్న పాలీఫెనాల్ యాంటీ ఆక్సిడెంట్లు కొవ్వును కరిగించడంలో సహాయపడతాయి. థైరాయిడ్ సమస్యలకు సహజ నివారణగా పనిచేస్తుంది. కొత్తిమీర ఆకులు, కాండం యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి సరైన థైరాయిడ్ పనితీరుకు సహాయపడతాయి. మీరు దీన్ని ఉదయం ఖాళీ కడుపుతో తాగితే అద్భుత ఫలితం ఉంటుంది. కొత్తిమీరలో గ్లైసెమిక్ 33 మాత్రమే ఉంది. ఇది చాలా తక్కువ. అటువంటి పరిస్థితిలో, ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనకరంగా చెప్పవచ్చు. పచ్చి కొత్తిమీర శరీరంలో చక్కెర స్థాయిని తగ్గించి, ఇన్సులిన్ మొత్తాన్ని పెంచుతుంది. అలాగే, రక్తంలో చక్కెర తక్కువగా ఉంటే కొత్తిమీర నీటిని తాగకూడదు. అది రక్తంలో చక్కెరను తగ్గిస్తుంది.

# అవిసె గింజలతో ఆరోగ్యమే కాదు.. ఇలా వాడితే మెరిసే అందం మీ సొంతం!



మన శరీరానికి అవసరమైన ఎన్నో పోషకాలు అవిసె గింజల్లో ఉన్నాయి. కొలెస్ట్రాల్, డయాబెటిస్, ఆర్థరైటిస్ వంటి సమస్యలు ఉన్నవారు, ప్రతిరోజూ అవిసె గింజలతో చేసిన ఆహారాన్ని తినడం వల్ల వాటిని అదుపులో ఉంచుకోవచ్చు. మన శరీరానికి ఎంతో అత్యవసరమైన ఒమేగా త్రీ ఫ్యాటీ ఆమ్లాలు అవిసె గింజల్లో ఉంటాయి. ఇవి పిల్లలకు, పెద్దలకు, గర్భిణులకు చాలా అవసరం. అవిసె గింజలతో చేసుకుంటే రోజుకో లడ్డును తినవచ్చు. ఇది శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఫేస్ ప్యాక్: ఒక టీస్పూన్ అవిసె గింజలను కప్పు నీటిలో వేసి అరగంట పాటు నానబెట్టాలి. తర్వాత చిన్న మంటమీద నీరంతా జెల్‌గా మారేవరకు ఉడికించాలి. చల్లారిన తర్వాత జెల్‌ను ముఖానికి పట్టించాలి. కాసేపటి తర్వాత ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. రోజుకు ఒకసారి ఈ ప్యాక్ వేసుకుంటే చర్మంపై ఉన్న వాపు, మచ్చలు, మొటిమలు తగ్గుతాయి. రోజ్ వాటర్‌తో: అవిసెలను నీళ్లలో నానబెట్టి మిక్సీలో వేసి పేస్టులా చేసుకోవాలి. ఆ పేస్టులో రోజ్ వాటర్ కలిపి ముఖానికి పట్టించాలి. ఇలా చేయడం వల్ల అవిసె గింజల్లో ఉన్న పోషకాలు చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తాయి. స్క్రబ్ గా ఉపయోగపడుతుంది: చర్మంలో ఉండే మృత కణాలను తొలగించి చర్మాన్ని తాజాగా ఉంచడానికి అవిసె గింజల పొడి మంచి స్క్రబ్‌గా ఉపయోగపడుతుంది. ఇందుకోసం ఒక కప్పులో అవిసె గింజల పొడి, ఒక టేబుల్ స్పూన్ తేనె వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకుని పదిహేను నిమిషాల తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని శుభ్రపరుచుకోవాలి. ఇలా చేస్తే చర్మం తాజాగా మారుతుంది. జుట్టు ఆరోగ్యానికీ: ఒక టీస్పూన్ అవిసె గింజల పొడిని చిన్న గిన్నెలో వేసి, ఒక గుడ్డును కొట్టి ఆ పొడిలో వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి, జుట్టుకు రాసుకుని అరగంట తర్వాత స్నానం చేయాలి. ఇలా చేస్తే జుట్టు మెరుస్తుంది. చర్మం కాంతిమంతంగా మారుతుంది.

# షుగర్ లెవెల్స్ అదుపులో ఉంచే దివ్యాస్త్రాలు.. ఈ 5 జాగ్రత్తలు తప్పనిసరి!






డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు ఏడాది పొడవునా బ్లడ్ షుగర్ లెవెల్స్ అదుపులో ఉంచుకోవడం సవాలుతో కూడుకున్న విషయం. ముఖ్యంగా వేసవిలో షుగర్ లెవెల్స్‌ను తగ్గించుకోవడం అంత సులువు కాదు. అందుకే డయాబెటిక్ రోగులందరికీ వేసవి కష్టకాలంతో సమానం. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే వేసవిలో మీ ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవచ్చంటున్నారు నిపుణులు. వోక్‌హార్డ్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ ఫిజిషియన్, డయాబెటాలజిస్ట్ డాక్టర్ మీరా.. డయాబెటిక్ రోగులను వేసవి ఎలా ప్రభావితం చేస్తుందో వివరించారు. సాధారణంగా అధిక వేడి వల్ల అలసట, డీహైడ్రేషన్ వంటి కారణాల వల్ల రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుకోవడం కష్టతరం అవుతుంది. అందుకే మధుమేహం ఉన్నవారు వేసవిలో మరింత జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే మధుమేహం ఉన్నవారు తమ శరీరంలోని నీటిని త్వరగా కోల్పోతారు. దీంతో సులభంగా నిర్జలీకరణానికి గురవుతారు. పైగా తక్కువ నీరు తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి. దీంతో రక్తనాళాలు, నరాల దెబ్బతినడం వంటి కొన్ని మధుమేహం సమస్యలు స్వేద గ్రంథులపై ప్రభావం చూపుతాయి. పైగా శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. ఇది హీట్ ఎగ్జాషన్, హీట్ స్ట్రోక్‌కు కారణమవుతుంది. ఒక్కోసారి ప్రాణాలు కూడా పోతాయి. అందుకే వేసవిలో షుగర్ లెవల్స్ అదుపులో ఉంచుకోవాలి. వేసవిలో మధుమేహ వ్యాధిగ్రస్తులు ఈ కింది జాగ్రత్తలు తీసుకుంటే హాయిగా ఉండొచ్చు. ఔ వేసవిలో మధుమేహాన్ని నియంత్రించడానికి తీసుకోవల్సిన జాగ్రత్తలు వీలైనంత హైడ్రేటెడ్‌గా ఉండాలి వేసవి కాలంలో అధిక వేడికారణంగా చెమట ద్వారా ఎక్కువ నీటిని కోల్పోతారు. ఇది నిర్జలీకరణానికి దారితీస్తుంది. నిర్జలీకరణం రక్తంలో చక్కెర స్థాయిలను పెంచడానికి దారితీస్తుంది. అందుకే ఈ కాలంలో నీరు ఎక్కువగా తాగాలి. తద్వారా డీహైడ్రేషన్‌ను నివారించవచ్చు. కానీ చక్కెర కలిపిన తీపి పానీయాలకు దూరంగా ఉండాలి. ఆల్కహాల్ కెఫిన్ వద్దు ఆల్కహాల్, కెఫిన్ ఆధారిత పానీయాలు నిర్జలీకరణానికి దారితీస్తాయి. ఎందుకంటే ఇవి అధిక మూత్రవిసర్జనకు కారణం అవుతాయి. ఈ పానీయాలు శరీరంలో నీటిని కోల్పోవడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను పెంచడానికి దారితీస్తాయి. కాబట్టి అలాంటి డ్రింక్స్ తీసుకోవడం తగ్గించాలి. రక్తంలో చక్కెర స్థాయిలను ఎప్పటికప్పుడు చెక్ చేసుకుంటూ ఉండాలి వేసవిలో రక్తంలో చక్కెర స్థాయిని ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకుంటూ ఉండాలి. వేడి వాతావరణంలో హృదయ స్పందన రేటు పెరిగి, అధిక చెమటలు పట్టవచ్చు. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుంది. అందుకే ఈ కాలంలో ఇన్సులిన్ మోతాదును మార్చుకోవాలి. ఇన్సులిన్ మోతాదును మార్చాలనుకుంటే వైద్యుడిని సంప్రదించి నిర్ణయం తీసుకోవాలి. శారీరకంగా చురుకుగా ఉండాలి శారీరకంగా చురుకుగా ఉండటం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవచ్చు. ఈ కాలంలో యాక్టివ్‌గా ఉండటానికి ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్ చేయాలి. ఇలాంటి చిన్నపాటి వ్యాయామాలు చేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలో హెచ్చుతగ్గులు వస్తాయి. అందుకే వ్యాయామాలు చేసే ముందు, పూర్తి చేసిన తర్వాత దాన్ని పరీక్షించుకోవాలి. ఎండలో బయటకు వెళ్లకపోవడం బెటర్ రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుకోవడానికి వేసవి ఎండల నుంచి మిమ్మల్ని మీరు వీలైనంత ఎక్కువగా రక్షించుకోవాలి. వడదెబ్బ శరీరాన్ని ఒత్తిడికి గురి చేస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. ఒకవేళ తప్పనిసరైతే చర్మానికి సన్ స్క్రీన్ రాసుకోవడంతోపాటు వడదెబ్బను నివారించడానికి టోపీ, సన్ గ్లాసెస్, గొడుగుతో బయటకు వెళ్లాలి. అలాగే, శరీరంలోని బహిర్గత భాగాలను కవర్ చేసేలా చూసుకోవాలి.


Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 9014159785, Mail:thecrimenews123@gmail.com